సాక్షి 24|7

భద్రాద్రి కొత్తగూడెం

శనివారం 19-8-2017







LOT
5th ANNIVERSARY
MEGA OFFERS
₹5 Crores
(worth of Gifts)
LOT 125 STORES
MEGA BUMPER
Prizes
5 % on HDFC Credit & Debit Cards
Cash Back
₹5
Downpayment
upto 55%
Discount
LUCKY DRAW
04-08-2017 to 10-09-2017
5 VERTU Phones ₹7.5 Lacs worth
5 iMac ₹5.0 Lacs worth
Samsung SMART TV
SIGNATURE services
APPS built for TV
BROWSE & search
5 SAMSUNG Smart TVs (50 Inch) ₹4.5 Lacs worth
RADO
5 RADO Watches ₹3.5 Lacs worth
OVERNIGHTER
Kenwin
Cool Breeze Tower Fan
Kenwin
Primo Mixer Grinder
TOURIST TRAVEL BAG
TROLLEY BACKPACK
Milatry Bag
Rain Coat
Umberlla
Every Day
Assured Gifts
to every customer
worth upto
₹4000/-*
₹699/- లకే
డ్యూయల్ సిమ్, కెమెరా గల ఫోన్
Micromax Q300
Lowest Price
Smart 3G Mobile
55% Discount
LG K10 (2016)
LG K10
₹3850 Worth of
Cool BreezeTower Fan
FREE
Gionee A1 Lite
New Arrival
Samsung Galaxy J7
OVERNIGHTER OR COFFEE MAKER
FREE
* No offers Applicable
mi
STOCKS AVAILABLE
*Conditions Apply
www.lotmobiles.com
Helpline: 74393 23456
ఫైనాన్స్ సదుపాయం కలదు.
BAJAJ FINSERV
EMI

సాక్షి 24|7
భద్రాద్రి కొత్తగూడెం
శనివారం 19-8-2017


చెరువుల్లో వేసే చేప పిల్లలు ఇవే

మత్స్యసిరి..

- 1.92 కోట్ల చేపపిల్లల పంపిణీకి ఏర్పాట్లు
- 53 సొసైటీల ఆధ్వర్యంలో 163 చెరువుల్లో పెంపకం
- జిల్లాలో గతేడాది కంటే నాలుగు రెట్లు అధికం
- మత్స్యకారుల ప్రమాదబీమా పరిహారం రెట్టింపు

చేపల పెంపకానికి మత్స్యశాఖ భారీ లక్ష్యం నిర్దేశించుకుంది. గతేడాది కంటే నాలుగు రెట్లు చేప పిల్లలను పంపిణీ చేసేందుకు సిద్ధమయింది. చేపపిల్లల కొనుగోళ్లకు టెండర్లు పూర్తి చేసిన అధికారులు ప్రభుత్వానికి నివేదికలు అందించారు. చిన్న, పెద్ద చెరువుల్లోకి మూడో వంతుకు పైగా వర్షపునీరు చేరింది. చేపల పెంపకానికి అనువైన పరిస్థితి ఉందని అధికారులు పేర్కొంటున్నారు. మరో నాలుగైదు రోజుల్లో చెరువుల్లో చేప పిల్లలను వదలనున్నారు.

2016-17, 2017-18 సంవత్సరాల్లో చేపల పెంపకం ఇలా..

	గతేడాది	ప్రస్తుత సంవత్సరం
చెరువులు	50	163
సహకార సంఘాలు	53	53
సభ్యులు	2,809	3,011
చేప పిల్లలు	43 లక్షలు	1.92 కోట్లు
ప్రమాదబీమా	రూ.2 లక్షలు	రూ.6 లక్షలు

చుంచుపల్లి: జిల్లా వ్యాప్తంగా 163 చెరువుల్లో 1.92 కోట్ల చేప పిల్లలను పెంచనున్నారు. గతేడాది కేవలం 43 లక్షల చేప పిల్లలను మాత్రమే చెరువుల్లోకి వదిలారు. బొచ్చ, రవ్వ, బంగారుతీగ, కొర్రమీను తదితర రకాలను పెంచనున్నారు. చేప పిల్లల పెంపకంపై ప్రభుత్వం 75 శాతం

మిగతా 4వ పేజీలో ▶

- వర్షంతో రైతుల్లో హర్షం
- నిండిన కిన్నెరసాని, తాలిపేరు జలాశయాలు
- జిల్లా సగటు వర్షపాతం 11.5 మిల్లీమీటర్లు


ఉధృతంగా ప్రవహిస్తున్న తాలిపేరు వాగు

జలకళ

సాక్షి, కొత్తగూడెం:

జిల్లాలో పదిరోజుల అనంతరం కురుస్తున్న వర్షాలతో రైతుల్లో హర్షం వ్యక్తమవుతోంది. ముఖ్యంగా పత్తి, మొక్కజొన్న, వరి పంటలు వేసిన రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రధాన జలాశయాల్లోకి వరద నీరు వచ్చి చేరుతోంది. కిన్నెరసాని, తాలిపేరు ప్రాజెక్టులు నిండుకుండల్లా మారాయి. పాల్వంచ మండలంలోని కిన్నెరసాని ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 407 అడుగులు కాగా ప్రస్తుతం

మిగతా 4వ పేజీలో ▶


తాలిపేరు ప్రాజెక్టు గేట్లు ఎత్తి దిగువకు వరద నీటిని విడుదల చేస్తున్న దృశ్యం

‘రసాయన’ హత్యలు

పురుగుమందు పిచికారీ చేసిన కూలీ మృతి

-బూర్గంపాడు

-8లో

‘దృశ్య’కావ్యం



-9లో

వర్షంతో బొగ్గు ఉత్పత్తికి బ్రేక్

కొత్తగూడెం రీజియన్‌లో 12 వేల టన్నులకు అంతరాయం

-రుద్రంపూర్

-10లో

జలకళ


వరద నీటితో తొణికిసలాడుతున్న కిన్నెరసాని రిజర్వాయర్

మండలాల వారీగా వర్షపాతం ఇలా..	
మండలం	వర్షపాతం (మిల్లీ మీటర్లలో)
పినపాక	8.6
చర్ల	7.8
దుమ్ముగూడెం	30.4
అశ్వాపురం	13.0
మణుగూరు	10.4
గుండాల	4.4
ఇల్లందు	15.2
టేకులపల్లి	3.2
జూలూరుపాడు	8.8.
చంద్రుగొండ	3.8
కొత్తగూడెం	4.4
పాల్వంచ	16.6
బూర్గంపాడు	8.6
భద్రాచలం	11.8
ములకలపల్లి	14.4
దమ్మపేట	25.4
అశ్వారావుపేట	9.2
జిల్లా సగటు	11.5

▶మొదటి పేజీ తరువాయి

405.70 అడుగులకు చేరుకుంది. ఇన్‌ఫ్లో 600 క్యూసెక్కులు ఉండడంతో 2గేట్లు ఎత్తి దిగువకు నీటిని వదులుతున్నారు. చర్ల మండలంలోని తాలిపేరు ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 74 మీటర్లు కాగా ప్రస్తుత నీటి మట్టం 73.30 మీటర్లకు చేరుకుంది. 2,600 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా, అవుట్‌ఫ్లో 8,170 క్యూసెక్కులు ఉండేలా 6 గేట్లను 2 అడుగుల మేరకు ఎత్తి నీటిని వదులుతున్నారు.

- అశ్వారావుపేట నియోజకవర్గంలోని అశ్వారావుపేట, దమ్మపేట, ములకలపల్లి, చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి మండలాల్లో శుక్రవారం తెల్లవారుజాము నుంచి సాయంత్రం వరకు వర్షం కురిసింది. జోరుగా కురిసిన వర్షాలతో చెరువుల్లోకి వరదనీరు వచ్చి చేరుతోంది. ఉదయం నుంచి కురుస్తున్న వర్షంతో రైతులు సాగు చేస్తున్న వరి, మొక్కజొన్న, పత్తి, పామాయిల్, అరటి పంటలకు మేలు చేకూరనుంది.
- ఇల్లెందు నియోజకవర్గంలోని ఇల్లెందు, టేకులపల్లి మండలాల్లో ఎడతెరపి లేకుండా వర్షం కురిసింది. రోజంతా కరుస్తున్న వర్షానికి చెరువులు, కుంటల్లోకి నీరు చేరుతోంది. మొక్కజొన్న, పత్తి పంటలకు మేలు జరగనుంది. వర్షానికి పల్లెల్లో రోడ్లన్నీ బురదమయంగా మారాయి. ఇల్లెందులపాడు మంచినీటి చెరువులోకి, సుదిమళ్ల, పూబెల్లి, ధర్మాపురం, కొమురారం చెరువుల్లోకి వర్షపునీరు వచ్చి చేరింది. టేకులపల్లి బీసీ బాలికల గురుకులంలో వరదనీరు చేరి బాలికలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. పుణ్యపువాగు, మద్దిరాలవాగు ముత్యాలంవాగు, ముర్రేడువాగు, ఇనుపవాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. లచ్చగూడెం, మురుట్ల చెరువులు అలుగులు పడ్డాయి. రోడ్లన్నీ బురదమయంగా మారాయి. విద్యుత్ సౌకర్యం నిలిచిపోయింది. గురువారం ఇల్లెందులో 15.2 మి.మీ వర్షపాతం నమోదైంది.
- పినపాక నియోజకవర్గంలో గురువారం రాత్రి నుంచి కురుస్తున్న వర్షాలకు రోడ్లన్నీ జలమయమయ్యాయి. మణుగూరు మున్సిపాలిటీలో పలు కాలనీల్లోని వీధుల్లోకి వర్షపునీరు చేరడంతో కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారు. అశ్వాపురం, బూర్గంపాడు మండలాల్లో చెరువులు నిండాయి.
- భద్రాచలం నియోజకవర్గంలో శుక్రవారం ఉదయం నుంచి సాయంత్రం వరకూ చిరు జల్లులు పడుతూనే ఉన్నాయి. దీంతో జనజీవనానికి తీవ్ర అంతరాయం ఏర్పడింది. అటవీ ప్రాంతాల్లో కురిసిన వర్షంతో నియోజకవర్గంలోని దుమ్ముగూడెం, చర్ల మండలాల్లో గల వాగుల్లో ప్రవాహం పెరిగింది. వర్షపునీరు గోదావరిలోకి చేరుతుండటంతో భద్రాచలం వద్ద నీటిమట్టం క్రమేపీ పెరుగుతోంది.

పెరుగుతున్న కిన్నెరసాని

పాల్వంచరూరల్: ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ఎగువనుంచి వస్తున్న వరదలకు కిన్నెరసాని నీటిమట్టం పెరుగుతోంది. 407 అడుగుల నీటి నిల్వసామర్థ్యంగల కిన్నెరసాని రిజర్వాయర్ నీటి మట్టం శుక్రవారం 405.70 అడుగులకు పెరిగిందని, ఇన్‌ఫ్లో 600 క్యూసెక్కులు ఉందని ప్రాజెక్టు పర్యవేక్షక ఇంజనీర్ తెలిపారు. అర్ధరాత్రి వరకు ఇన్‌ఫ్లో పెరిగితే నీటిమట్టం 406 అడుగులకు చేరుకునే అవకాశం ఉందన్నారు. ఇన్‌ఫ్లో పెరిగితే వెంటనే డ్యామ్ క్రస్ట్‌గేట్లను ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తామన్నారు.

తాలిపేరు ప్రాజెక్ట్‌లోకి భారీగా వరదనీరు

6 గేట్లను ఎత్తి 8 వేల క్యూసెక్కుల వరద నీరు దిగువకు విడుదల

చర్ల: సరిహద్దు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని సుకుమా, బీజాపూర్ జిల్లాల్లోని అటవీ ప్రాంతాల్లో రెండు రోజులుగా కురుస్తున్న బారీ వర్షాలకు మండలంలోని పెదమిడిసిలేరు సమీపంలో ఉన్న తాలిపేరు ప్రాజెక్టులోకి భారీగా వరదనీరు వచ్చి చేరుతోంది. దీంతో శుక్రవారం ప్రాజెక్ట్‌కు చెందిన 25 క్రషర్ గేట్లలో 6 గేట్లను రెండు అడుగుల మేర ఎత్తి 8170 క్యూసెక్కుల చొప్పున వరదనీటిని దిగువన ఉన్న గోదావరి నదిలోకి విడుదల చేస్తున్నారు. తాలిపేరు ప్రాజెక్ట్ నుంచి వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తుండగా దిగువన తేగడ సమీపంలో ఉన్న లోలెవల్ చప్టా నీటమునిగింది. ఎగువ ప్రాంతంలో భారీగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రాజెక్ట్‌లోకి మరింతగా వరదనీర వచ్చి చేరే ప్రమాదం ఉండడంతో ప్రాజెక్ట్ వద్ద అధికారులు సిబ్బందిని ప్రమత్తం చేశారు. ప్రాజెక్ట్ జేఈఈ వెంకటేశ్వరావు ప్రాజెక్ట్ వద్ద ఉండి పరిస్థితిని సమీక్షిస్తున్నారు.

మత్స్యసిరి..


కొనుగోలు కేంద్రం వద్ద చేప పిల్లల నాణ్యతను పరిశీలిస్తున్న అధికారులు

▶మొదటి పేజీ తరువాయి

సబ్సిడీ ఇవ్వనుంది. జిల్లా వ్యాప్తంగా 53 సంఘాలకు చెందిన 3,011 మంది మత్స్యకారులు ఈ పథకంలో భాగస్వాములుకానున్నారు. సాధారణంగా 100 ఎకరాల విస్తీర్ణం కలిగిన చెరువులో మూడోవంతు నీరు చేరితేనే ఈ చేప పిల్లలను వదలాల్సి ఉంటుంది. దాదాపు ఎక్కువ చెరువుల్లో ఆ మేరకు నీరు చేరడంతో చేపల పెంపకానికి అనుకూల పరిస్థితులు ఏర్పడ్డాయని అధికారులు చెబుతున్నారు.

ఏపీ రాష్ట్రం కృష్ణా జిల్లాలోని నరేంద్ర హేచరీస్ నుంచి చేప పిల్లలు సరఫరా కానున్నాయి. వీటిలో 80 మి.మీ నుంచి 100 మి.మీ సైజు వరకు ఉన్న చేప పిల్లలు 50 లక్షలు, 35 మి.మీ నుంచి 40 మి.మీ సైజు వరకు ఉన్న చేప పిల్లలు 1.42 కోట్లు దిగుమతి చేసుకోవాలని నిర్ణయించారు. 163 చెరువుల్లో 87 మత్స్య శాఖ పరిధిలో ఉండగా, 132 గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్నాయి. 53 సొసైటీల్లో 31 గిరిజన సొసైటీలు, 15 గిరిజనేతర సొసైటీలు, 7 మహిళా సొసైటీలు ఉన్నాయి. గతేడాది కంటే ఈ సారి 202 మంది సభ్యులు పెరిగారు.

మత్స్యకారులకు ప్రభుత్వం చేయూత

మత్స్యకారులు చేపల వేటకు వెళ్లి ప్రమాదాల బారిన పడి మరణిస్తే వారి కుటుంబాలకు ఆసరాగా ఉండేందుకు బీమా మొత్తాన్ని ప్రభుత్వం పెంచింది. గతంలో ఈ పరిహారం రూ.2 లక్షలు ఉండేది. ముఖ్యమంత్రి దీనిని రూ.4 లక్షలకు పెంచడమే కాకుండా రూ.2 లక్షల ప్రమాదబీమా అందివ్వాలని నిర్ణయించారు. దీంతో ప్రమాదంలో మృతి చెందిన మత్సకారుడికి రూ.6 లక్షల పరిహారం అందనుంది.

నాలుగైదు రోజుల్లో చేప పిల్లల పంపిణీకి చర్యలు



మరో నాలుగైదు రోజుల్లో చేప పిల్లలను పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేశాం. చెరువులు నిండటంతో ఈ ధఫా చేపల పెంపకానికి ఢోకా లేదు. చేపల పెంపకానికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించాం. చెరువుల వద్ద కూడా జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నాం.

–బాజి బుజ్జిబాబు, జిల్లా మత్స్యశాఖ అధికారి

రాష్ట్ర అథ్లెటిక్స్ టోర్నీలో ఖమ్మం క్రీడాకారుల హవా


క్రీడాకారులతో గడిపల్లి కవిత

ఖమ్మంస్పోర్ట్స్: రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ టోర్నీలో ఖమ్మం అథ్లెటిక్స్ అకాడమీకి చెందిన క్రీడాకారులు హవా కొనసాగింది. వారు ఓవరాల్ చాంపియన్‌షిప్‌ను దక్కించుకున్నారు. రంగారెడ్డి జిల్లాలోని గచ్చిబౌలిలో ఈ నెల 12, 13వ తేదీల్లో జరిగిన రాష్ట్రస్థాయి జూనియర్ అథ్లెటిక్స్ పోటీల్లో ఖమ్మం అథ్లెటిక్స్ అకాడమీకి చెందిన జి.అయ్యప్పప్రసాద్ అండర్–20 విభాగంలో 200 మీటర్లలో ప్రథమ, 100 మీటర్లలో ద్వితీయ, కె.తిరుపతికి 800 మీటర్ల పరుగులో ప్రథమస్థానం, 200 మీటర్ల పరుగు, స్టీపుల్ చెస్‌లో తృతీయ స్థానం, వి.వంశీకృష్ణ అండర్–18 బాలుర విభాగంలో జి.సాయి 100, 200 మీటర్ల పరుగుల్లో ప్రథమ, బి.రాంప్రసాద్ లాంగ్‌జంప్‌లో తృతీయ, సీహెచ్.నవీన్ ద్వితీయస్థానాలు కైవసం చేసుకున్నారు. అండర్–16 విభాగంలో సీహెచ్.ప్రశాంత్ షాట్‌పుట్‌లో ప్రథమస్థానంలో నిలవగా, ఎ.రోషన్, ఎం.జనీద్‌బెగ్ రిలేలో తృతీయస్థానంలో నిలిచారు. సర్దార్ పటేల్ స్టేడియంలో శిక్షణ పొందుతున్న అథ్లెటిక్స్ క్రీడాకారుల్లో అండర్–14 బాలికల విభాగంలో ఎ.మైత్రి 600 మీటర్ల పరుగులో ప్రథమ, లాంగ్‌జంప్‌లో తృతీయ, అండర్–16 విభాగంలో పి.లిఖిత 400 మీటర్ల పరుగులో తృతీయ, అండర్–20 బాలికల విభాగంలో పి.తేజశ్రీ 200 మీటర్ల పరుగులో ప్రథమ, 400 మీటర్ల పరుగులో ద్వితీయస్థానంలో నిలిచింది. శుక్రవారం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గడిపల్లి కవిత రాష్ట్రస్థాయిలో రాణించిన క్రీడాకారులను ప్రత్యేకంగా అభినందించారు. క్రీడాకారులు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషిచేసిన అథ్లెటిక్స్ అకాడమీ కోచ్ ఎండీ గౌస్‌ను ఆమె ప్రశంసించారు. కార్యక్రమంలో డీవైఎస్ఓ ఎం.పరంధామరెడ్డి, వాలీబాల్ కోచ్ ఎండీ అక్బర్‌అలీ, జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి వెంకటేశ్వర్లు, పీఈటీ షఫి పాల్గొన్నారు.



లక్ష్మీదేవిపల్లి మండలం శ్రీనగర్ కాలనీ 3వ లైన్‌లో విద్యుత్ పక్షల్ కిందకు ఉండడం వల్ల తీగలు కిందకు వేలాడుతున్నాయి. దీని వల్ల ప్రమాదం జరిగే అవకాశముంది. ఈ సమస్య పరిష్కరించాలని కోరుతూ విద్యుత్ శాఖ ఏడీ, లైన్ ఇన్‌స్పెక్టర్, లైన్‌మెన్‌కు ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడం లేదు. ప్రమాదం జరగక ముందే అధికారులు మేల్కొనాలి. – లక్ష్మీదేవిపల్లి

– పంపినవారు: హుస్సేన్, శ్రీనగర్

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్: 9949702944

ఎడతెరపి లేని వర్షం

'గూడెం', పాల్వంచలో లోతట్టు ప్రాంతాలు జలమయం • నీటమునిగిన పత్తిపంట • ఇళ్లలోకి వరదనీరు



కొత్తగూడెంటౌన్: పోస్టాఫీసు సెంటర్‌లో వర్షం పడుతున్న దృశ్యం



పాల్వంచ: బంజరలో ఓ ఇంట్లోకి చేరిన వరదనీరు

కొత్తగూడెంఅర్బన్: పట్టణంలో తెల్లవారుజాము నుంచి ఎడతెరపి లేకుండా వర్షం పడింది. మధ్యాహ్నం కొద్దిసేపు ఆగిన వర్షం మళ్లీ మొదలై సాయంత్రం వరకు వర్షం పడింది. వారం రోజులుగా స్వల్ప ఉష్ణోగ్రతలకు కొంత వేడితో పట్టణ ప్రజలు ఇబ్బందులు పడుతున్న క్రమంలో ఎడతెరపి లేకుండా కురిసిన వర్షంతో పట్టణ ప్రజలు సేద తీరారు. స్థానిక రైల్వే అండర్ బ్రిడ్జి, పోస్టాఫీసు, బస్టాండ్ సెంటర్, లోతట్టు ప్రాంతాలైన ప్రగతినగర్, పాతకొత్తగూడెం, గొల్లగూడెం ఏరియాల్లో వర్షపు నీరు నిలిచిపోయింది. వాహనదారులు, పాదాచారులు ఇబ్బందులు పడ్డారు.

పాల్వంచలో...

పాల్వంచరూరల్: రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు చెరువులు, కుంటలు, వాగుల్లోకి వరదనీరు చేరుతుంది. లోతట్టు ప్రాంతాలు జలమయం కాగా పత్తి, వరి పంట చేలోకి వరదనీరు చేరడంతో పంట నీట మునిగింది. పలు గ్రామాల్లో వరదనీరు నివాస గృహాల్లోకి చేరింది. ఏజెన్సీ ప్రాంతమైన పాల్వంచ మండలంలో శుక్రవారం ఉదయం నుంచి కురిసిన వర్షానికి జగన్నాథపురం, తోగ్గూడెం, నాగారం, దంతలబోరు. సోములగూడెం, ఉల్వనూరు, పాయకారియానంబైల్, సూరారం తదితర గ్రామాల పరిధిలోని పత్తి, వరి పంట చేలల్లోకి వరద నీరు చేరింది. లోతపట్టు ప్రాంతమైన పునుకుల, లక్ష్మీదేవిపల్లి, బంజర కాలనీలో నివాస గృహాల్లోకి వరదనీరు చేరింది. వర్షం ఇలాగే కురిస్తే పూత దశలో ఉన్న పత్తి పంటకు తెగుళ్ల ఆశించి మొక్కలు కుళ్లిపోయే ప్రమాదం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

చెరువును తలపిస్తున్న జగన్నాథపురం హైస్కూల్ ప్రాంగణం వర్షానికి వరదనీరు జగన్నాథపురం హైస్కూల్ ప్రాంగణంలో నిలిచిపోయింది. దీంతో స్కూల్ ప్రాంగణం చెరువును తలపిస్తుంది. వరద నీరు కారణంగా కిచెన్ షెడ్, మరుగు దొడ్లకు వెళ్లాలంటే విద్యార్థులు ఇక్కట్లు పడ్డారు.



పాల్వంచ: పునుకుల వద్ద నీట మునిగిన పత్తిపంట

సుజాతనగర్‌లో వర్షం

సుజాతనగర్: మండలంలో శుక్రవారం తెల్లవారుజాము నుంచి ఎడతెరిపి లేని వర్షం కురిసింది. సింగభూపాలం, సుజాతనగర్, సీతంపేట, రాఘవాపురం, గరీబ్‌పేట తదితర గ్రామాల్లో చిరుజల్లులతో కూడిన వర్షం కురిసింది. వర్షం కారణంగా గ్రామాల్లోని వీధులన్నీ బురదమయంగా మారాయి. ఈ వర్షం రాకతో పంటలకు కొంత మేర ఊరట లభించడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు.

న్యూస్‌బాక్స్

'త్రివేణి'లో రుబెల్లా టీకా కార్యక్రమం

కొత్తగూడెంరూరల్: త్రివేణి పాఠశాలలో తట్టు రుబెల్లా టీకా కార్యక్రమాని ప్రిన్సిపాల్ సురేష్ శుక్రవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ తట్టు రుబెల్లా వ్యాధులు చిన్న పిల్లలపై ప్రభావం చూపుతాయని, తప్పనిసరిగా టీకాను వేయించుకొని, ప్రాణాంతక వ్యాధిని తరమికొట్టాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ వీరేంద్రచౌదరి, సీఆర్‌ఓ మురళి, ప్రిన్సిపాల్ స్వర్ణలత, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

నిత్యావసర వస్తువుల పంపిణీ

చుంచుపల్లి: బాబుక్యాంపులో గల రక్ష స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం పేదలు, వృద్ధులు, వికలాంగులకు నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు.

కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు పులిరాబర్ట్ రామస్వామి, ముక్కా మనోహర్, శ్యామలమ్మ, పరిమిళ, సుదర్శనమ్మ. కొయ్యాడ రాకేష్, డేవిడ్, మురళి, కంచర్ల సతీష్, హిరణ్, నగేష్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఎంఆర్ వ్యాక్సిన్

సుజాతనగర్: ఎంఆర్ వ్యాక్సిన్ కార్యక్రమం రెండవరోజు శుక్రవారం సుజాతనగర్ మండలంలో కొనసాగింది. సింగభూపాలం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలల్లో ఏర్పాటు చేసిన కేంద్రాల్లో ఎంఆర్ వ్యాక్సిన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆర్‌బీఎస్‌కే జిల్లా సమన్వయకర్త డాక్టర్ పి.వినోద్ కేంద్రాలను పరిశీలించారు. కార్యక్రమంలో హెల్త్‌సూపర్‌వైజర్ దుర్గాప్రసాద్, హెల్త్‌అసిస్టెంట్లు జానకి, శ్రీనివాస్, ఆశకార్యకర్తలు సరోజ, సునీత, పద్మ తదితరులు పాల్గొన్నారు.

మ్యాథ్స్ ఒలింపియాడ్‌లో శ్రీరాగా విద్యార్థుల ప్రతిభ

కొత్తగూడెంఅర్బన్: సొసైటీ ఫర్ అడ్వాన్సెమెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ వారు నిర్వహించిన సైన్స్ అండ్ మ్యాథ్స్ ఒలింపియాడ్ 2016–17 పోటీ పరీక్షల్లో శ్రీరాగా విద్యార్థులు ప్రతిభ కనబరిచి జిల్లా, రాష్ట్ర స్థాయి ర్యాంకులు కై వసం చేసుకున్నారని శ్రీరాగా పాఠశాల కరస్పాండెంట్ మల్లారపు వరప్రసాద్ తెలిపారు.

శుక్రవారం పాఠశాలలో జరిగిన అభినందన సభలో ఆయన మాట్లాడారు. పదవతరగతి విద్యార్థి పవన్ స్టేట్ 8వ ర్యాంకు, 4వ తరగతి విద్యార్థి ఎండి. అలియా, 7వ తరగతి విద్యార్థి ఎండి.జమీర్ జిల్లా మొదటి ర్యాంకు సాధించారన్నారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులను డైరెక్టర్ కవిత, ఏఓ రమేష్, ప్రతాప్‌రెడ్డి, స్పోర్ట్స్ ఇన్‌చార్జ్ శ్రావణ్, కౌసర్, రాంబాబులు అభినందించారు.

ఘనంగా సర్దార్ పాపన్న జయంతి

కొత్తగూడెంఅర్బన్: తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు బండి రాజుగౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 367వ జయంతి ఘనంగా నిర్వహించారు. బూడిదగడ్డలోని శ్రీ స్నేహలత సంధ్యలత అనాథ శరణాలయంలో పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేసి, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు బండి రాజుగౌడ్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గొప్ప దేశభక్తుడని, బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి పోరాడిన మహాయోధుడన్నారు. వ పాపన్న గౌడ్ విగ్రహాలను 31 జిల్లాలలో ఏర్పాటు చేయాలని, గౌడజాతికి ఆర్థిక సహకారాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మదా శ్రీరాములు, జిల్లా ఉపాధ్యక్షుడు బండి వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి నాగభూషణం, మండల నాయకులు బొమ్మగాని నాగరాజు, బండి నరేష్, పూదరి శ్రీనివాస్, వీరబాబు, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

కారుకొండ రామవరంలో...



సర్వాయి పాపన్నకు నివాళులర్పిస్తున్న దృశ్యం

స్థానిక కారుకొండ రామవరంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు నిర్వహించారు. గౌడ సంఘం నాయకులు పాపన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సంఘం నాయకులు మాట్లాడుతూ పాపన్న గొప్ప వ్యక్తి అని, ఆయన పోరాటాలను వివరించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు నర్సయ్య, కె.వీరయ్య, జి.మంగయ్య, నారాయణ, వెంకన్న, సునీల్, కె.వెంకన్న, జి.వెంకన్న, జి.రాంబాబు, జి.బాబు, ఆర్.శ్రీను,జి. వెంకటరమణ, శ్రీను,సాంబ తదితరులు పాల్గొన్నారు.

9 మందిపై కేసులు

కొత్తగూడెంక్రైం: ఎస్పీ ఆదేశాల మేరకు కొత్తగూడెం డీఎస్పీ బి.సురేందర్‌రావు నేతృత్వంలో ట్రాఫిక్ ఎస్సై ఆధ్వర్యంలో కొత్తగూడెంలోని సూపర్‌బజార్ సెంటర్‌లో గురువారం రాత్రి మద్యం సేవించి వాహనాలు నడిపిన 9 మందిపై కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మద్యం సేవించి వాహనం నడుపుతూ రెండుసార్లు పట్టుబడితే కోర్టుకు రిమాండ్ చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఎస్సై అనంతరాములు, హెడ్‌కానిస్టేబుళ్లు శ్రీనివాసరావు, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం

కొత్తగూడెంక్రైం: ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో ప్రముఖ సినీనటుడు చిరంజీవి సినీరంగంలో ప్రవేశించి 40 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా చిరంజీవి ప్రజా సేవా సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ విల్సన్‌బాబు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని శుక్రవారం అడ్మిన్ ఆర్‌ఐ ఎస్.వి.కృష్ణ, సూపరింటెండెంట్ జనార్దన్‌రావులు ప్రారంభించారు. కార్యక్రమంలో డాక్టర్లు అనూష, సేనాజ్, బ్లడ్‌బ్యాంక్ ఇన్‌చార్జి ఎ.రమేష్‌బాబు, కె.విష్ణుబాబు, చిరంజీవి ఫ్యాన్స్ జిల్లా నాయకులు ఎం.డి.గౌస్, శ్రీనివాస్, అయాజ్, మతీన్, వేణు, మోహన్ పాల్గొన్నారు.

వాతావరణం

రానున్న 24 గంటల్లో మహారాష్ట్ర, తెలంగాణ, పశ్చిమ తీరప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. కర్ణాటక, ఒడిశా ఛతీస్‌గఢ్, కేరళ, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో చిరుజల్లుల నుంచి ఓ మోస్తరు వర్షాలు కురవోచ్చు. గుజరాత్, రాజస్తాన్, పంజాబ్, హరియాణాల్లో పొడి వాతావరణం ఉంటుంది.

ఖమ్మం జిల్లా వాతావరణం

గరిష్టం కనిష్టం
28.0°/24.8°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	37.8	29.0
కోల్‌కతా	31.8	29.0
బెంగళూరు	28.9	20.4
ముంబై	31.5	26.0
చెన్నై	34.1	22.2

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
చిత్తూరు	34.2/24.5	తాడేపల్లిగూడెం	29.4/24.7
తిరుపతి	34.2/24.5	విశాఖపట్నం	28.6/25.8
కడప	33.3/24.5	ఖమ్మం	28.1/19.6
నెల్లూరు	33.2/26.6	కాకినాడ	28.0/26.0
అనంతపురం	32.3/25.1	గుంటూరు	28.0/24.8
నల్లగొండ	31.2/25.6	మెదక్	27.8/21.8
ఒంగోలు	31.1/25.8	విజయవాడ	27.7/25.4
కర్నూలు	30.9/25.9	వరంగల్	27.6/24.5
మహబూబ్‌నగర్	29.7/24.5	ఆదిలాబాద్	27.0/22.6
శ్రీకాకుళం	29.5/25.5	కరీంనగర్	26.6/24.4
విజయనగరం	29.5/25.5	నిజామాబాద్	26.3/24.4
ఏలూరు	29.4/24.7	హైదరాబాద్	26.1/23.9
రాజమండ్రి	29.4/24.7	రంగారెడ్డి	26.1/23.9


బుల్లితెర

SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 ఈట్ అవుట్
ఉ.11.30 పొలిటికల్ కారిడార్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 సరదాగా కాసేపు
రా.08.30 బతుకు చిత్రం
రా.09.00 న్యూస్ 360
రా.09.30 జ్యాక్ బాక్స్
రా.10.30 మూవీ మ్యాటర్స్


టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.09.30 రాముడు భీముడు
మ.12.00 హరే రామ్
మ.03.00 సుబ్బు
సా.06.00 మురారి
రా.09.00 నేరస్థుడు



మూవీస్ నౌ
ఉ.07.00 అండర్ సీజ్ 2
ఉ.10.55 అండర్‌డాగ్
మ.02.45 మోడరన్ టైమ్స్
సా.04.30 ఫస్ట్ బ్లడ్
రా.09.00 శాన్ ఆండ్రియాస్



హెచ్‌బీవో
ఉ.06.00 టార్క్
మ.01.28 10,000 బి.సి.
మ.03.27 ఆర్మర్ ఆఫ్ గాడ్
రా.07.12 ద టక్సెడో
రా.09.00 ద అకౌంటెంట్



స్టార్ మూవీస్
ఉ.07.37 మెన్ ఇన్ బ్లాక్ 2
మ.12.18 ద అవెంజర్స్
మ.03.09 ఐరన్ మ్యాన్ 3
సా.05.51 కెప్టెన్ అమెరికా
రా.09.00 అవతార్



మా మూవీస్
ఉ.07.00 జ్యోతిలక్ష్మి
ఉ.09.00 ఆవారా
మ.12.00 ఎదురులేని మనిషి
మ.03.00 తూనీగ తూనీగ
సా.05.00 రఘువరన్ బీటెక్



జీ సినిమా
ఉ.08.03 ఘాతక్: ద డెస్ట్రాయర్
ఉ.09.55 యోధ నం.1
ఉ.10.59 చోరీ చోరీ చుప్‌కే చుప్‌కే
మ.02.30 మర్ద్
రా.11.30 డేరింగ్‌బాజ్ 2

తిరుమల సమాచారం

తిరుమలలో శుక్రవారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 31 కంపార్టుమెంట్లూ నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:
ఉచిత గదులు, రూ.50 గదులు – ఖాళీ లేవు
రూ.100 గదులు – ఖాళీ లేవు
రూ.500 గదులు – ఖాళీ లేవు

సేవలు
సహస్రదీపాలంకరణ సేవ – ఖాళీ లేవు
వసంతోత్సవం – ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం – ఖాళీ లేవు



భద్రాద్రి సమాచారం

తెల్లవారుఝామున 4.30 దేవాలయం తెరచుట
5.30 నుంచి 7.00 వరకు దర్శనం ఉండదు
7.00 నుంచి స్వామి వారి దర్శనం ప్రారంభం
7.00 నుంచి 8.00 వరకు అభిషేకం(భద్రుని మండపంలో)
9.00 నుంచి 11.30 వరకు కళ్యాణ సహస్ర నామార్చన
మధ్యాహ్నం 1.00 నుంచి 3.00 వరకు ఆలయం మూసివేత
3.00 నుంచి 9.00 వరకు దైవదర్శనం
రాత్రి 7.00 నుంచి 8.00 వరకు దర్బారు సేవ
9.00 గం.లకు ఆలయం మూసివేత

మార్కెట్ ధరలు

క్వింటాల్‌కి రూ.లలో

ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌లో శుక్రవారం పంట ఉత్పత్తుల ధరలు

	గరిష్ఠ	కనిష్ఠ
మొక్కజొన్న	--	--
పెసలు	4,950	3,000
కందులు	4,250	3,600
మినుములు	4,500	4,500
బొబ్బర్లు	--	--
వేరుశనగ	--	--
ఎండుమిర్చి	5,500	2,000
మిర్చి తాలు	1,500	1,000
పత్తి	5,100	4,750

–ఖమ్మం, వ్యవసాయం

చికెన్ (సుగుణ)	స్కిన్	స్కిన్‌లెస్
	132	155

పాడి-పంట

మొక్కజొన్నలో చీడపీడలు



సాగవుతున్న మొక్కజొన్న పంట



సూచనలు చేస్తున్న ఏఓ శ్రీనివాసరావు

వేంసూరు(సత్తుపల్లి): వివిధ దశల్లో ఉన్న మొక్కజొన్న పంటలో చీడపీడలు ఆశించే అవకాశముంది. తోటల్లో సస్య రక్షణ చర్యలు చేపడితే దిగుబడి పెరుగుతుందని మండల వ్యవసాయాధికారి వై. శ్రీనివాసరావు సూచించారు. సోకే తెగుళ్లు, నివారణ చర్యలను ఇలా వివరించారు.

కాండం తొలుచు పురుగులు..

ఇవి రెండు రకాలు. ఒకటి మచ్చలు లేక చారల కాండం తొలిచేవి. గులాబీ రంగు కాండం తొలిచే పురుగులు. మొలకెత్తిన 10 నుంచి 20 రోజులకు ఆశించి..ఆకులపై పత్రహరితాన్ని తింటాయి. తర్వాత ముడుచుకుని ఉన్న ఆకు ద్వారా కాండం లోపలికి చేరతాయి. ఈ ఆకులు విచ్చుకున్న తర్వాత గుండుసూది మాదిరి రంధ్రాలు, పొడవాటి చిల్లులు వరస క్రమంలో కనిపిస్తాయి. లార్వాలు ఎదిగి అంకురాన్ని తినడం వల్ల మొవ్వ చనిపోయి, ఎండుతుంది.

నివారణ..

పురుగు ఆశించిన మొక్కలను పీకి నాశనం చేయాలి. పొలం చుట్టూ 3–4 వరుసల్లో జొన్న ఎర పంటగా వేసి 45 రోజుల తర్వాత తీసివేయాలి. మొనోక్రోటోపాస్ 36 ఎస్ఎల్ ఎకరాకు 320 ఎంఎల్ లేదా క్లోరాంట్రియల్‌ప్రోల్ ఎకరాకు 60 ఎంఎల్ 200 లీటర్ల నీటికి కలిపి పైరు మొలకెత్తిన 10 నుంచి 20 రోజులకు పిచికారీ చేయాలి. ఉధృతి ఎక్కువగా ఉంటే కార్బోఫ్యూరాన్ 3జీ గుళికలు ఎకరాకు 3 కిలోల చొప్పున ఆకుల సుడుల్లో వేసుకోవాలి.

రసం పీల్చే పురుగులు..

30 రోజులు పైబడిన పైరును పేనుబంక, చిగురునల్లి ఆశించొచ్చు. పొడి వాతావరణంలో వీటి ఉధృతి ఎక్కువ. తల్లి, పిల్ల పురుగులు ఆకులు, లేత కాండం నుంచి రసాన్ని పీల్చడం వల్ల ఆకులు పుసుపు రంగుకు మారి మొక్క గిడసబారుతుంది. ఇవి విసర్జించే తేనె లాంటి జిగురు పదార్థానికి చీమలు చేరి, శిలీంధ్రాలు ఏర్పడి మసి తెగులు ఆశిస్తాయి. కిరణజన్య సంయోగక్రియలకు అంతరాయం ఏర్పడి దిగుబడి తగ్గుతుంది.

నివారణ..

అక్షింతల పురుగు, సిర్ఫిడ్స్ వంటి పరాన్న బుక్కులు, పరాన్న జీవులు ఈ పురుగులను అదుపులో ఉంచుతాయి. మొనోక్రొటోపాస్ ఎకరాకు 320 ఎంఎల్ లేదా డైమిథోయేట్ 400 ఎంఎల్‌ను 200 లీటర్ల నీటికి కలిపి పిచికారీ చేయాలి.

ఎండు ఆకు తెగులు

ఆకులపై పొడవైన, కోలాకారపు బూడిద రంగుతో కూడిన ఆకుమచ్చ లేక గోధుమ వర్ణపు మచ్చలు కనిపిస్తాయి. అధిక తేమతో కూడిన వాతావరణంలో ఆకు అంతా ఎండి మొక్కలు చనిపోయినట్లు కినిపిస్తాయి. శిలీంధ్ర బీజాలు ఆకుల అడుగు భాగాన వలయాలుగా కనిపిస్తాయి.

తుప్పు తెగులు

ఆకులపై రెండు వైపులా గుండ్రని లేక పొడవాటి గోధుమ వర్ణపు పొక్కులు మాదిరిగా తెగులు లక్షణాలు కనిపిస్తాయి. పంట పెరిగిన కొద్దీ ఆకులపై పొక్కులు గోధుమ నుంచి నలుపు వర్ణానికి మారతాయి. పూత సమయంలో తెగులు లక్షణాలు స్పష్టంగా కనిపిస్తాయి. నివారణకు మాంకోజెబ్ ఎకరాకు 500 గ్రాములను 200 లీటర్ల నీటికి కలిపి పిచికారీ చేసి అరికట్టవచ్చు.

బొగ్గుకుళ్లు తెగులు

పూత దశ తర్వాత ఈ తెగులు ఎక్కువగా సోకుతుంది. కాండంపై గోధుమ రంగు చారలు ఏర్పడతాయి. కోత దశకు రాకముందే కాండం భాగం విరిగి మొక్కలు నేలపై పడిపోతాయి. లోపల బెండు భాగం కుళ్లి తెలుపు రంగు నుంచి నలుపు రంగుకు మారడం గమనించొచ్చు.

నివారణ

ట్రైకోడెర్మావిరిడీ శిలీంధ్రాన్ని పశువుల ఎరువులో వృద్ధి చేసి 3–4 సంవత్సరాలు వరుసగా నేలలో కలుపుతూ చల్లాలి. ఎకరాకు అదనంగా 30 కిలోల పొటాష్ ఎరువులను వేయాలి. ఎండాకాలంలో నేలను తోతుగా దున్నాలి. పంట పూత దశ నుంచి నేలలో తేమ తగ్గకుండా తడులు కట్టాలి.

పాముపొడ తెగులు

బూడిద, గోధుమ వర్ణపు మచ్చలు కాండంపై ఏర్పడి చూడటానికి పాముపొడ మాదిరిగా కనిపిస్తుంది. కణుపుల వద్ద మొక్కలు విరిగి నేలపై పడిపోతాయి. 200 గ్రాముల కార్బండైజిమ్, లేక 200 మీ.లీ ప్రోపికొనజోల్ మందు 200 లీటర్ల నీటికి కలిపి పిచికారీ చేయాలి.

భవిష్యం

మేషం: కొత్త విషయాలు తెలుసుకుంటారు. ప్రతిభ వెలుగులోకి వస్తుంది. ఉద్యోగలాభం. కార్యసిద్ధి. ఇంటాబయటా అనుకూలం. వ్యాపారాలలో లాభాలు. ఉద్యోగులకు నూతనోత్సాహం.

వృషభం: కొన్ని కార్యక్రమాలను వాయిదా వేస్తారు. ఆకస్మిక ప్రయాణాలు. కుటుంబ సమస్యలు. అనారోగ్యం. దైవదర్శనాలు. వృత్తి, వ్యాపారాలలో కొద్దిపాటి గందరగోళం.



మిథునం: చిన్ననాటి మిత్రుల కలయిక. విందువినోదాలు. కార్యసిద్ధి. పలుకుబడి కలిగిన వారితో పరిచయాలు. వ్యాపారాలు మరింత పుంజుకుంటాయి. ఉద్యోగులకు హోదాలు.

కర్కాటకం: పనుల్లో జాప్యం. ఆర్థిక లావాదేవీలలో నిరుత్సాహం. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. బంధువులతో మాటపట్టింపులు. వ్యాపార, ఉద్యోగాలలో ఒడిదుడుకులు.

సింహం: కొత్త వ్యక్తుల పరిచయం. శుభవార్తలు. ఆర్థికాభివృద్ధి. కుటుంబంలో శుభకార్యాలు. ఆకస్మిక ధనలాభం. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. ఉద్యోగులకు పదోన్నతి సూచనలు.

కన్య: ఉద్యోగ ప్రయత్నాలు అనుకూలిస్తాయి. ఆలయాలు సందర్శిస్తారు. సంఘంలో ఆదరణ. వ్యవహారాలలో పురోగతి. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూల పరిస్థితి.

తుల: ఆదాయానికి మించిన ఖర్చులు. బంధువులతో విభేదాలు. శ్రమాధిక్యం. పనుల్లో అవాంతరాలు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలు సామాన్యంగా ఉంటాయి.

వృశ్చికం: ప్రయాణాలు రద్దు. ఆర్థిక ఇబ్బందులు. అనారోగ్యం. కుటుంబసమస్యలు. ఇంటాబయటా ఒత్తిడులు. వ్యాపారాలు, ఉద్యోగాలలో నిరుత్సాహం.

ధనుస్సు: నూతన పరిచయాలు. సభలు, సమావేశాలలో పాల్గొంటారు. బాకీలు వసూలవుతాయి. దైవదర్శనాలు. విందు వినోదాలు. వ్యాపార, ఉద్యోగాలలో గందరగోళం తొలగుతుంది.

మకరం: సోదరులు,సోదరీలతో సఖ్యత. విందువినోదాలు. యత్నకార్యసిద్ధి. చిన్ననాటి మిత్రుల కలయిక. కార్యసిద్ధి. వ్యాపారాలు లాభిస్తాయి. ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు.

కుంభం: పనుల్లో ఆటంకాలు. రాబడికి మించి ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. ఆలయాలు సందర్శిస్తారు. బంధువుల నుంచి ఒత్తిడులు. వ్యాపార, ఉద్యోగాలు మందగిస్తాయి.

మీనం: ఎంతగా కష్టపడ్డా ఆశించిన ఫలితం కనిపించదు. ఆస్తి వివాదాలు. ఆర్థిక లావాదేవీల్లో ఒడిదుడుకులు. సోదరులతో విభేదాలు. వ్యాపార, ఉద్యోగాలలో సమస్యలు.

– సింహంభట్ల సుబ్బారావు

విష జ్వరాలతో విలవిల

రోగులతో కిటకిటలాడుతున్న ప్రభుత్వ ఆస్పత్రులు



ఏరియా ఆస్పత్రిలో బారులు తీరిన జ్వరపీడితులు



చికిత్స పొందుతున్న విద్యార్థినులు

పాల్వంచరూరల్(కొత్తగూడెం):

కురుస్తున్న వర్షాలకు వాతవరణంలో మార్పులు రావడంతో విష జ్వరాలు ప్రభలుతున్నాయి. రోగులతో ఆస్పత్రులు కిటకిటలాడుతున్నాయి. స్థానిక ఏరియా ఆస్పత్రిలో శుక్రవారం 300 ఓపి ఉండగా ఇందులో 75 మంది జ్వరపీడితులు ఉన్నారు. 13 మంది మలేరియా జ్వరాలతో బాధపడుతూ చికిత్స పొందుతున్నారు. అదేవిధంగా జగన్నాధపురం ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో 60 మంది ఓపి ఉండగా ఇందులో ఐదుగురు జ్వరపీడితులు ఉన్నట్లు డాక్టర్ శ్రీదేవి తెలిపారు. ప్రభుత్వ ఆస్పత్రులో జ్వరల బారిన పడిన రోగులు ఇలాఉంటే ఇంకా అనేక మంది ప్రైయివేట్ ఆస్పత్రులకు వెళ్లి చికిత్స చేసుకుంటున్న వారి సంఖ్య కూడ అధికంగా ఉంది. పట్టణంలో ఏ ఆస్పత్రిలో చూసిన జ్వరపీడితులు కన్పిస్తున్నారు.

జ్వరాల బారిన గురుకుల విద్యార్థులు

స్థానిక ఇందిరనగర్ కాలనీ సమీపంలో ఈఏడాది నూతనంగా ఏర్పాటు చేసిన సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థినులు జ్వర్వాలతో బాధపడుతున్నారు. కళాశాల అధ్యాపకులు జ్వరాలతో బాధపడుతున్న 15మంది విద్యార్థినులను ఆస్పత్రిలో చేర్పించారు.

వర్మ, శేషసాయి సేవలు అభినందనీయం



ఏఎస్.వర్మను సన్మానిస్తున్న జీఎం జితేంద్ర శ్రీవాత్సవ



శేషసాయి దంపతులను సన్మానిస్తున్న జీఎం

అశ్వాపురం: భారజల బోర్డు చైర్మన్ అండ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఏఎస్.వర్మ, అడిషినల్ చైర్మన్ అండ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ సి.శేషసాయిలు బోర్డు, కర్మాగారం మణుగూరుకు చేసిన సేవలు అభినందనీయం జీఎం జితేంద్ర శ్రీవాత్సవ, అధికారులు, ఉద్యోగ సంఘాల నాయకులు కొనియాడారు. ఈ నెల 31న వర్మ, శేషసాయిలు ఉద్యోగ విరమణ పొందనున్న సందర్భంగా శుక్రవారం భారజల కర్మాగారం అగ్ని మాపక కేంద్రం ఆవరణలో వీరికి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. అధికారులు, ఎంప్లాయిస్ అసోసియేషన్, సూపర్‌వైజరీ స్టాప్ అసోసియేషన్, ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో వీరిని శాలువాలు, పూలమాలలతో సన్మానించారు. వేద పండితులు వారికి ఆశిర్వాదం అందించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ వర్మ, శేషసాయి భారజల బోర్డుకు విశేష సేవలందించారన్నారు. వారు ఇచ్చిన స్ఫూర్తితో భవిష్యత్తులో భారజలం ఉత్పత్తి ప్రక్రియలో మంచి ఫలితాలు సాధిస్తామన్నారు. అనంతరం ఉద్యోగ విరమణ పొందనున్న ఏఎస్.వర్మ, శేషసాయిలు మాట్లాడుతూ ఉద్యోగులు కష్టపడి పనిచేసి జీవితంలో గొప్ప ఫలితాలు సాధించాలన్నారు. ఆరోగ్య అలవాట్లలో తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు.

ఈ కార్యక్రమంలో కర్మాగారం జీఎం జితేంద్ర శ్రీవాత్సవ, డీజీఎంలు అరుణ్‌బోస్, సంజీవ్ గౌర్, ఏడీఎంఓలు నవీన్‌కుమార్, టీకే.బోస్, సతీష్, సీఏఓ అంజనీకుమార్, ఇతర అధికారులు, ఉద్యోగ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు పాద్య కేశవరావు, పోతురాజు శ్రీనివాసరావు, ఎస్ఏఎస్ఎస్ఏ నాయకుడు గడ్డం రమేష్, నాయకులు కుటుంబరావు, కూరపాటి శ్రీనివాసరావు, వెంకటరెడ్డి, రాంచందర్‌రావు, ఉద్యోగ సంఘాల నాయకులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

రేపు ఉచిత వినికిడి మెగా వైద్య శిబిరం

కొత్తగూడెం: ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజలకు ఆదివారం ఉచిత వినికిడి మెగా వైద్య శిబిరంను నిర్వహించనున్నట్లు నిర్వహకులు, కొత్తగూడెం సురక్ష హాస్పటల్ వైద్యుడు డాక్టర్ రవిబాబు తెలిపారు. శుక్రవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. ఆదివారం ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు కొత్తగూడెంలోని సురక్ష హాస్పటల్ నందు ఉచితంగా వినికిడి పరీక్షలను నిర్వహించబోతున్నట్లు పేర్కొన్నారు. అనంతరం అవసరమైన వారికి ఢిల్లీ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి తేజావత్ రామచంద్రు నాయక్ సహకారంతో అక్టోబరు 2న గాంధీ జయంతిను పురష్కరించుకుని వినికిడి యంత్రాలను ఉచితంగా అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

వివరాలకు 08744-244022 నంబరుకు ఫోన్ చేసి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని కోరారు. అదేవిధంగా పరీక్షలకు హాజరయ్యే వారు తమ వెంట ఆధార్ కార్డు లేదా ఓటర్ కార్డు జిరాక్స్, ఒరిజినల్ కార్డులను తీసుకొని రావాలని కోరారు. ఈ సదుపాయాన్ని రెండు జిల్లాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. సమావేశంలో నిర్వహకులు, సిబ్బంది పాల్గొన్నారు.



వివరాలు తెలుపుతున్న రవిబాబు

సెప్టెంబర్ 17ను విమోచన దినంగా ప్రకటించాలి



బీజేపీలో చేరిన నాయకులు

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్

కొత్తగూడెం: సెప్టెంబర్ 17ను రాష్ట్ర విమోచన దినంగా అధికారికంగా ప్రకటించాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ లక్ష్మణ్ అన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన పలువురు జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో కేంద్ర ఉప హోంశాఖా మంత్రి హన్స్‌రాజ్ గంగారాం, రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ లక్ష్మణ్ సమక్షంలో బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజాసంక్షేమ పథకాలు సత్ఫలితాలిస్తున్నాయని, ఇందుకు నిదర్శనమే బీజేపీలో చేరికలన్నారు. సెప్టెంబర్ 17న పార్టీ శ్రేణులందరూ రాష్ట్ర విమోచనదినంగా పాటిస్తూ జిల్లా, మండల, గ్రామ స్థాయిల్లో వేడుకలు జరపాలన్నారు. బీజేపీలో చేరిన నాయకులు, కార్యకర్తలకు అండగా ఉంటామన్నారు. రానున్న అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అన్ని స్థానాల్లో గెలుపు కోసం కృషి చేయాలన్నారు. పార్టీలో చేరిన వారిలో ఇల్లెందుకు చెందిన బింది కుటుంబరావు, గుగులోతు రాచంద్రనాయక్, సంజీవరెడ్డి, కె.వెంకన్న, మణుగూరుకు చెందిన వరప్రసాద్, భూక్య తారాప్రసాద్, మనోజ్‌కుమార్‌తో పాటు ఇతర పార్టీలకు చెందిన పలువురు నాయకులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లెందు నియోజకవర్గ సమన్వయకర్త ముక్తి పుల్లయ్య, జిల్లా సమన్వయ కర్త జి.నరసింహాచౌదరి, చెబ్రోలు విల్సన్, జిల్లా ఇన్‌చార్జ్ సరంగుల అమరనాద్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటా మరుగుదొడ్డి నిర్మించుకోవాలి

జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత



మరుగుదొడ్ల జాబితాను పరిశీలిస్తున్న ఆశాలత

జూలూరుపాడు: ప్రతి ఒక్కరు వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మించుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పంచాయతీ అధికారి (డీపీఓ) ఆర్.ఆశాలత అన్నారు. జూలూరుపాడు, కాకర్ల గ్రామాలలో ఆమె శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా మండల కేంద్రం ప్రధాన రహదారికి ఇరువైపుల కొబ్బరి బొండాలు, చెత్తా చెదారం, కోళ్లకు సంబంధించి వ్యర్థాలు ఉండటాన్ని గమనించిన పంచాయతీ సిబ్బంది పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పారిశుధ్య పనులు చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు. అనంతరం కాకర్ల గ్రామంలో ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మాణ దశలో ఉన్న నూతన భవనం పనులు అసంపూర్తిగా ఉండటంతో త్వరితగతిన పూర్తి చేయాలని సర్పంచ్ బానోతు దశరద్‌కు ఆమె సూచించారు. గ్రామంలోని అంతర్గత రోడ్లను ఆమె పరిశీలించి, వీధుల్లో నీళ్ల నిల్వ ఉండకుండా డ్రైయిన్‌లు నిర్మించాలని, పారిశుధ్య పనులు చేపట్టాలని సర్పంచ్‌కు సూచించారు. స్థానిక ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలను ఆమె సందర్శించారు. అనంతరం జూలూరుపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. పదవ తరగతి విద్యార్థులతో ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా మరుగుదొడ్ల వివరాలను ఇన్‌చార్జ్ ఎంపీడీఓ బి.భారతిని అడిగి తెలుసుకున్నారు. పంచాయతీ కార్యదర్శి ఎల్.శంకర్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం బి.బాలాజీ, పీఎస్ హెచ్ఎం విజయకుమర్, అంగన్‌వాడీ టీచర్ నాగమణి, టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు చావా వెంకటరామారావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

2,500 మంది పిల్లలకు ఎంఆర్ వ్యాక్సిన్



ఎంఆర్ వ్యాక్సిన్ పరిశీలిస్తున్న డాక్టర్ వినోద్, మెడికల్ ఆఫీసర్ గీత

జూలూరుపాడు: మీజిల్స్-రుబెల్లా వ్యాధి నిరోధక టీకా మందును మండలంలో గురువారం, శుక్రవారం రెండు రోజుల్లో సుమారు 2500 మంది పిల్లలకు వేసినట్లు స్థానిక పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ ఎస్.గీత తెలిపారు. మండలంలో 9 నెలల నుంచి 15 సంవత్సరాలు పిల్లలు 8368 మంది ఉన్నారన్నారు. స్థానిక పీహెచ్‌సీతోపాటు, వెంగన్నపాలెం సాధన స్కూల్, బిట్టు తండా, పాపకొల్లు, గొల్లగూడెం, కరివారిగూడెం, మాచినేనిపేట, లైన్‌తండా, జూలూరుపాడు కోయకాలనీ, జూలూరుపాడు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, అనంతారం ప్రాథమికోన్నత పాఠశాలల్లోను ఏర్పాటు చేసిన కేంద్రాల్లో పిల్లలకు ఎంఆర్ వ్యాక్సిన్ వేశారు. ఎంఆర్ వ్యాక్సిన్ కార్యక్రమాన్ని ఆర్‌బీఎస్‌కే జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ పోటు వినోద పర్యవేక్షించారు. కార్యక్రమంలో ఆర్‌బీఎస్‌కే రాధాకృష్ణ, సీహెచ్ఓ పాపయ్య, హెల్త్ సూపర్‌వైజర్లు అనంతరాములు, సుభద్రమ్మ, ఏఎన్ఎంలు మంగమ్మ, ఝాన్సీరాణి, సుజాత, రాజమ్మ, ఆదిలక్ష్మి, అనూష, రాణీ, రీనా, పార్వతి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

రసాయన హత్యలు..!

బూర్గంపాడు:

పంటలను పట్టిపీడిస్తున్న పురుగులను, తెగుళ్లను నివారించేందుకు మందులు చల్లుతున్నామని రైతులు అనుకుంటున్నారు. ఆ పురుగులు.. తెగుళ్లను సంహరించడం సంగతేమోగానీ.. తమ ప్రాణాలు కూడా పోతున్నాయని గ్రహించడం లేదు.

- కొన్ని రకాల పురుగు మందులు.. రైతులపాలిట ప్రాణాంతకంగా మారుతున్నాయి. వీటి ప్రభావంతో రైతులు అనేక రుగ్మతలకు లోనవుతున్నారు. కొన్నిసార్లు నెలలతరబడి ఆస్పత్రుల్లో ఉంటున్నారు. ఇవి స్లోపాయిజన్‌లా వారి ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నాయి.
- పంటకు పురుగు, తెగుళ్ల సోకగానే పెస్టిసైడ్స్ డీలర్ల వద్దకు రైతులు పరుగెత్తుతారు. ఆ డీలర్ చెప్పిన మందులు తీసుకొచ్చి పిచికారీ చేస్తారు. ఫలితం కనిపించకపోతే మళ్లీ వెళతారు. మరో రకానివి తీసుకొస్తారు. ఆ మందును ఎలా వాడాలో ఈ రైతులకు/కూలీలకు తెలియదు. పిచికారీ చేసేటప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలియదు. ఇవన్నీ ఆ వ్యవసాయ శాఖాధికారులు కూడా చెప్పరు. పంటను కాపాడాలన్న తపనలో రైతులు/కూలీలు తమ ఆరోగ్యాన్ని విస్మరిస్తున్నారు. మందుల వాడకంపై సంబంధిత కంపెనీలు కూడా డెమో (నమూనా ప్రదర్శన) ఇవ్వడం లేదు. తమ మందుల పనితీరును తెలుసుకునేందుకు క్షేత్రస్థాయిలో పరిశీలన అసలే ఉండదు.

'రసాయన హత్యలు' ఏమిటని ఆశ్చర్యపోతున్నారా..? రసాయన పురుగు మందులు.. రైతుల ప్రాణాలు తీస్తున్నాయి. వీటిలో కొన్ని, వెంటనే చంపేస్తున్నాయి. మరికొన్ని, నెమ్మది నెమ్మదిగా ఆరోగ్యాన్ని హరిస్తూ.. చివరికి ప్రాణాలు తీస్తున్నాయి. ఈ రైతులందరివీ సహజ మరణాలు కాదు..! రసాయన మందులు చేస్తున్న హత్యలు..!!

- ప్రస్తుతం జిల్లాలో పత్తికి కొమ్మ తెగుళ్లు, కొమ్మ తొలుచు పురుగు ఎక్కువగా ఆశించింది. వీటి నివారణకుగాను పలు రకాల మందులను పిచికారీ చేసినప్పటికీ ప్రయోజనం ఉండటం లేదు. పెస్టిసైడ్స్ డీలర్ల సూచనలతో 'ప్రొఫెనోఫాస్ 50 ఈసీ' మందును రైతులు/కూలీలు పిచికారీ చేస్తున్నారు. ఈ మందుల్లోని ఘాటు/గాఢత.. ఆరోగ్యానికి ముప్పుగా పరిణమిస్తోంది.
- బూర్గంపాడు మండలంలో కేవలం నాలుగు రోజుల వ్యవధిలో సుమారు 20 మందికి పైగా రైతులు అనారోగ్యంతో ఆస్పత్రులపాలయ్యారు. దాదాపుగా వీరంతా ఈ (ప్రొఫెనోఫాస్ 50 ఈసీ) మందును పిచికారీ చేసినవారే.

పిచికారీలో జాగ్రత్తలు పాటించాలి

పురుగు మందు పిచికారిలో జాగ్రత్తలు పాటించాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పి.ప్రతాప్ సూచిస్తున్నారు. ఆయన 'సాక్షి'తో ఇలా చెప్పారు. ''రసాయనిక పురుగు మందుల వాడకాన్ని రైతులు తగ్గించాలి. వీటిని తగు మోతాదులో, తగిన జాగ్రత్తలతో పిచికారీ చేయాలి. తెగుళ్ల, పురుగుల నివారణ విషయంలో వ్యవసాయ శాఖ సలహాలు, సూచనలు తీసుకోవాలి. పురుగు మందుల పిచికారీ సమయంలో వాతావరణ పరిస్థితులను కూడా గమనించాలి. ఎక్కువ గాలి వీచేప్పుడు, ఎక్కువ ఎండగా ఉన్నప్పుడు, బాగా చలిగా ఉన్నప్పుడు పిచికారీ చేయకూడదు. ఒకే రోజు ఎక్కువ విస్తీర్ణంలో మందుల పిచికారీ పూర్తిచేయాలని కొందరు రైతులు అనుకుంటారు. వారు ఉదయం నుంచి సాయంత్రం వరకు అదే పనిగా మందులు పిచికారీ చేస్తుంటా. ఇలా చేస్తే ఆరోగ్యం దెబ్బతింటుంది''.

కూలీని చంపేసింది


తిరుపతయ్య మృతదేహం

బూర్గంపాడు: ఓ వ్యవసాయ కూలీని.. రసాయన పురుగు మందు చంపేసింది. మండలంలోని లక్ష్మీపురం పంచాయతీ ఉడ్‌యార్డ్‌లో శుక్రవారం ఈ దుర్ఘటన జరిగింది. ఉడ్‌యార్డుకు చెందిన వ్యవసాయ కూలీ కొరెం తిరుపతయ్య(30), బుధవారం లక్ష్మీపురం గ్రామానికి చెందిన ఓ రైతు చేనులో పురుగు మందు పిచికారీ చేసేందుకు వెళ్లాడు. పిచికారీ తర్వాత ఇంటికి వెళ్లిన కొద్దిసేపటికే అతడు స్వలంగా అస్వస్థుడయ్యాడు. ముల్కలపల్లి మండలంలోని గుండాలపాడులో ఉన్న తన భార్య వద్దకు గురువారం ఉదయం వెళ్లాడు. వాంతులు, ఒళ్లు మంటలతో అక్కడే తీవ్రంగా అస్వస్థుడయ్యాడు. కుటుంబీకులు వెంటనే భద్రాచలం ఏరియా ఆస్పత్రికి తరలించారు. గురువారం రాత్రి పరిస్థితి విషమించింది. మెరుగైన వైద్యం కోసం శుక్రవారం తెల్లవారుజామున అంబులెన్స్‌లో కొత్తగూడెం ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో ప్రాణాలు కోల్పోయాడు. ఇతడికి భార్య నాగమణి, ఏడేళ్ల కుమార్తె అనిత ఉన్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రొఫెనోఫాస్ ప్రభావమే కారణం

''బుధవారం రోజున తిరుపతయ్య పిచికారీ చేసిన మందు ప్రొఫెపోఫాస్ 50 ఈసీ. అడ్వాన్స్ పెస్టిసైడ్స్ కంపెనీకి చెందిన ఈ మందు ప్రభావంతోనే అతడు చనిపోయాడు'' అని, ఏఓ తాజుద్దీన్ చెప్పారు. దీనిపై జిల్లా వ్యవసాయాధికారులకు పూర్తిస్థాయి నివేదిక ఇవ్వనున్నట్టు చెప్పారు.


30 కేజీల గంజాయి స్వాధీనం


స్వాధీనపర్చుకున్న గంజాయి

మధిర: భువనేశ్వర్ నుంచి ముంబై వైపు వెళుతున్న కోణార్క్ ఎక్స్‌ప్రెస్ రైల్లో తరలిస్తున్న 30 కేజీల గంజాయిని శుక్రవారం మధిర ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారులు స్వాధీనపర్చుకున్నారు. స్థానిక ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో సీఐ నాగేశ్వరరావు తెలిపిన వివరాలు...

కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌లో గంజాయి తరలిస్తున్నార న్న సమాచారంతో మధిర రైల్వే స్టేషన్‌కు ఎక్సైజ్ పోలీసులు శుక్రవారం చేరుకున్నారు. సాధారణ బోగీల్లో తనిఖీలుచేపట్టారు. ఒరిస్సాలోని బాలు గామ్ ప్రాంతానికి చెందిన ఇద్దరు యువకులు దానుబెహరా, తుఫాన్ బెహరా వద్దనున్న లగేజీ బ్యాగుల్లో ఎండు గంజాయి దొరికింది. మొత్తం ఆరు ప్యాకెట్లలో దీనిని ఉంచారు. దీని విలువ సుమారు మూడులక్షల రూపాయలు ఉంటుం ది. వీరిద్దరిని అరెస్ట్ చేసి మధిర కోర్టుకు అప్పగించారు. ఈ తనిఖీల్లో ఎక్సైజ్ పోలీసులకు మధిర రైల్వే పోలీసులు సహకరించారు. సమావేశంలో ఎక్సైజ్ ఎస్సైలు కిషన్‌రావు, ఎం. సౌమ్య, సిబ్బంది కె.నాగరాజు, బి.నర్సింహా రావు, ఎస్‌కె.నజీమా తదితరులు ఉన్నారు.

మంత్రి తుమ్మలకు రేణుకాచౌదరి పరామర్శ


మంత్రి తుమ్మలని పరామర్శిస్తున్న ఎంపీ రేణుకాచౌదరి

సాక్షి,ఖమ్మం: రాష్ట్ర రోడ్లు భవనాలు, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావును శుక్రవారం రాజ్యసభ సభ్యురాలు రేణుకాచౌదరి హైదరాబాద్‌లోని ఆయన స్వగృహంలో పరామర్శించారు. తుమ్మల ఇటీవల అస్వస్థతకు గురై వైద్యశాలలో చికిత్స పొందిన విషయం తెలిసిందే.

మరికొన్ని మద్యం డిపోలకు ఏర్పాట్లు

రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ చైర్మన్ దేవీప్రసాద్


వైరా మద్యం డిపోను పరిశీలిస్తున్న దేవీప్రసాద్

వైరా: రాష్ట్రంలో మరికొన్ని మద్యం డిపోలు ఏర్పాటు చేయనున్నట్టు రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ చైర్మన్ దేవీప్రసాద్ చెప్పారు. స్థానిక మద్యం డిపోను ఆయన శుక్రవారం సందర్శించారు. అక్కడ మొక్కలు నాటారు. అనంతరం, విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. మొద టి విడతగా, ప్రస్తుతమున్న డిపోల్లో గోడౌన్స్‌కు మరమ్మతులు చేయాలనుకుంటున్నట్టు చెప్పారు. వైరాలోని మద్యం డిపో అభివృద్ధికి రూ.2.50కోట్లు మంజూరైనట్టు, అభివృద్ధి పనులు కొనసాగుతున్నట్టు చెప్పారు. భద్రాద్రి కొత్తగూడెం, సూర్యాపేట, సిద్ధిపేట, నాగర్‌కర్నూల్, మొయినాబాద్ జిల్లాల్లో మద్యం డిపోలు ఏర్పాటు చేయనున్నట్టు చెప్పారు.

తాత్కాలిక ఉద్యోగులకు న్యాయం చేస్తాం

రాష్ట్రంలోని బేవరేజెస్ కార్పొరేషన్‌లోనినిని తాత్కాలిక ఉద్యోగులకు న్యాయం చేస్తామని, ఖాళీగా ఉన్న 80 పోస్టులను భర్తీ చేసేందుకు టీఎస్‌పీఎస్సీ ద్వారా నోటిఫికేషన్ వస్తుందని దేవీప్రసాద్ అన్నారు. అర్హులకు ఉద్యోగోన్నతి కల్పించేందుకు, సమస్యలను పరిష్కరించేందుకు ఏపీ, తెలంగాణ రాష్ట్రాల ఎండీల సమావేశం నిర్వహించనున్నట్టు. తెలంగాణలోని ఉద్యోగులను ఇక్కడే ఉంచేందుకు నిర్ణయం తీసుకుంటామన్నారు.

రెండు లారీలు ఢీ



క్యాబిన్‌లో ఇరుక్కుపోయిన డ్రైవర్ దిల్షా


రోడ్డుపై ట్రాఫిక్‌ను పునరుద్ధరిస్తున్న ఎమ్మెల్యే మదన్‌లాల్

కొణిజర్ల: రెండు లారీలు ఎదురెదురుగా ఢీకొన్న ప్రమాదంలో ఒక లారీ డ్రైవర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. ఈ ప్రమాదంతో నిలిచిపోయిన ట్రాఫిక్‌ను వైరా ఎమ్మెల్యే మదన్‌లాల్ పునరుద్ధరించారు. కొణిజర్ల పోలీసులు తెలిపిన వివరాలు.. ఖమ్మం వైపు నుంచి కొణిజర్ల వైపు పైపుల లోడుతో వెళ్తున్న లారీ, ముందున్న వాహనాన్ని ఓవర్‌టేక్ చేస్తూ, ఎదురుగా రాజ మండ్రి నుంచి వస్తున్న మట్టి లోడు లారీని ఢీకొంది. పైపుల లారీ క్యాబిన్ పూర్తిగా దెబ్బ తిన్నది. దీని డ్రైవర్ మహ్మద్ దిల్షా (ఉత్తరప్రదేశ్) క్యాబిన్‌లో ఇరుక్కుపోయాడు. అతడికి తీవ్రగాయాలయ్యాయి. అదేసమయంలో ఖమ్మం నుంచి వైరా వెళుతున్న ఎమ్మెల్యే మదన్‌లాల్, తన వాహనం దిగి, గాయపడిన డ్రైవర్‌ను బయటకు తీయించారు. ఖమ్మం ఆస్పత్రికి పంపించారు. ఆ తరువాత ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు. కొణిజర్ల ఏఎస్‌ఐ ఖాజా కేసు దర్యాప్తు చేస్తున్నారు.

హైఓల్టేజీతో కాలిపోయిన విద్యుత్ మీటర్లు


కాలిపోయిన విద్యుత్ మీటర్

అశ్వారావుపేటరూరల్: శుక్రవారం తెల్లవారుజామున ఒక్కసారిగా వచ్చిన హైఓల్టేజీ విద్యుత్ సరఫరాతో విద్యుత్ మీటర్లు, టీవీ లు, ఫ్యాన్లు, బల్బులు కాలిపోయాయి. మొత్తం నష్టం విలువ మూడులక్షల రూపాయలు ఉంటుందని అంచనా. మండలంలోని గుమ్మడవల్లి గ్రామ పంచాయతీ లోగల కోయ రంగాపురం గ్రామంలో శుక్రవారం తెల్లవారుజామున ఒక్కసారిగా హైవోల్టేజీ విద్యుత్ సరఫరా కావడంతో గ్రామంలోని కారం మల్లయ్య, చిచ్చొడి పెద్దబాబు, చిచ్చొడి రాము, మడకం రాము, చిచ్చొడి ఎర్ర య్య, చిచ్చొడి గోపయ్య, పూసం ధర్మయ్య, పాయం దుర్గారావు, కుంజా కృష్ణారావు, కారం మల్లయ్య, పూసం సాయిలక్ష్మి తదితరుల ఇళ్లలోని విద్యుత్ మీటర్లు, టీవీలు, ఫ్యాన్లు, బల్బులు, స్విచ్ బోర్డులు, వైర్లు పూర్తిగా కాలిపోయాయి. గ్రామంలో మొత్తం 40వరకు విద్యుత్ మీటర్లు, 15 టీవీలు, 30సీలింగ్ ఫ్యాన్లు, 150 వరకు బల్బులు కాలిపోయినట్టు గ్రామస్తులు చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలోని విద్యుత్ మీటరు, స్విచ్ బోర్డులు, మోటార్‌బోర్డులు కాలిపోయాయి. మొత్తం నష్టం విలువ సుమా రు మూడులక్షల రూపాయలు ఉంటుందని అంచనా. ''దీనిపై వినాయకపురం లైన్‌మన్‌కు సమాచారమిచ్చేందుకు ఫోన్‌లో ప్రయత్నిం చాం. ఆయన అందుబాటులో లేరు'' అని, గ్రామస్తులు చెప్పారు. తమకు నష్టపరిహారం ఇవ్వాలని విద్యుత్ శాఖాధికారులను బాధిత వినియోగదారులు కోరుతున్నారు.

నేడు ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం

దృశ్యకావ్యం


ఛాయాచిత్రం..మదిలో పదిలం

ఎన్నెన్నో భావాలు. మదిని దోచే మధుర జ్ఞాపకాలు. ప్రకృతిని కళ్లముందుంచుతుంది. కాలాన్ని నిక్షిప్తం చేసినట్లు..భవిష్యత్‌కు తీపి గురుతు మిగిలిస్తుంది. కళ్లముందు జరిగే ఎన్నో మజిలీలను సాక్షాత్కరిస్తుంది. రెప్పపాటులో అదృశ్య మయ్యే.. అద్భుతాలు, సంఘటనలు కెమెరా కంటికి చిక్కి పదిలమవుతాయి. వెయ్యి మాటలక్కర్లేదు..ఒక్క చిత్రం చాలు అన్న నానుడిని చాటుతూ..ఫొటోగ్రఫీ ఆదరణ పొందుతోంది. నేడు..అధునాతన మొబైల్ ఫోన్లు వచ్చాక..మరింత చేరువైంది. ఈరోజు ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా..కొన్ని దృశ్యాలు మీకోసం.

ప్రకృతి..మధుర స్మృతి

భద్రాచలం: ఏజెన్సీలోని గ్రామాలు, గిరిజనుల జీవన విధానం ఆలోచింపజేస్తుంది. సంస్కృతి, ప్రత్యేక సంప్రదాయానికి చిహ్నంగా ఉంటారు. భద్రాచలానికి చెందిన ఫొటో గ్రాఫర్ షరీఫ్ తీసిన చిత్రాలు ఆ విషయాలను కళ్లకు కట్టినట్లు చూపుతాయి. అందుకే రాష్ట్ర, జాతీయ స్థాయిలో పలు బహు మతులు ఆయనకు వరించాయి.





అడవి 'బిడ్డల' జోల..

ఎటు చూసినా..అడవే. మన్యంలో పుట్టి, అక్కడే బతికే ఆదివాసీలు..తమ పిల్లలను చేల వద్ద ఇలా జోల పడుతున్నారు. అల సిన చిన్నారులను పడుకోబెడు తూ..కెమెరా కంటికి చిక్కారు. ఓ వైపు పొలంపనుల్లో శ్రమిస్తూ, మరోవైపు బిడ్డను పడుకోబెడు తూ..మాతృత్వాన్ని చాటారు.





– దశరథ్ రజువా,
సాక్షి ఫొటోజర్నలిస్ట్, భద్రాద్రి కొత్తగూడెం

ఫొటోగ్రఫీలో..ఆమె

జూలూరుపాడు: కాకర్ల గ్రామానికి చెందిన గుండా నాగమణి, భర్త గుండా సత్యనారాయణ ప్రోత్సా హంతో ఫొటోగ్రఫీలో రాణి స్తోంది. కెమెరాతో ఫొటోలు తీయడం, జూలూరుపాడులో మారుతి డిజిటల్ స్టూడియోలో కంప్యూటర్‌లో మిక్సింగ్ చేస్తూ..ఉపాధి పొందుతున్నారు. ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్నారు.





మనసు పులకించే..





చుట్టూ కొండలు..కనుచూపుమేర పరుచుకున్న పచ్చదనం..మధ్యలో పారుతున్న సెలయేరు..ఆహా చూస్తే మధురానుభూతి పొందాల్సిందే. ఇక పండగలప్పుడు సంప్రదాయంగా ఆడిపాడి ఆనందించే..ఘడియలు మళ్లీ రావు. అలాంటి మధుర దృశ్యాలు ఇలా కెమెరాలో నిక్షిప్తమయ్యాయి.

– రాధారపు రాజు, సాక్షి ఫొటోజర్నలిస్ట్, ఖమ్మం

భౌ..మ్యావ్‌మంది..

తల్లాడ: కుక్క పిల్లిని చూస్తే..భౌభౌ మంటూ కరిచేందుకు వెంట పడు తుంది. ఇది జాతి వైరుధ్యం. కానీ..అరుదుగా కొన్నిచోట్ల ఇవి..స్నేహంగా కలిసి ఉంటాయి. చూస్తే అంతా ఆశ్చర్యపోతాం. అన్నారుగూడేనికి చెందిన గుమ్మా నరేష్ ఇదిగో ఆ దృశ్యాన్ని ఇలా బంధించేశారు.





బాగుబడి

జాతీయ స్వచ్ఛ పురస్కార్‌కు ఎంపికై సత్తా చాటిన పాఠశాలలు

పరిశుభ్రత పాటిస్తూ, మొక్కల పెంపకం చేపట్టి..స్వచ్ఛతపై శ్రద్ధ పెట్టడంతో పాఠశాలలు బాగు పడడమే కాదు..ఏకంగా జాతీయ స్థాయిలో ప్రశంసలు కూడా అందాయి. కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ జాతీయ స్వచ్ఛ పురస్కార్ అవార్డులు వరించాయి. రాష్ట్రంలో 14 పాఠశాలలు ఎంపిక కాగా..జిల్లా నుంచి నాలుగు చోటు దక్కించుకొని.. శభాష్ అనిపించుకుంటున్నాయి ఆ సర్కారు బడులు.

మల్లవరం..ఎంతో శుభ్రం

తల్లాడ: మల్లవరం ప్రాథమిక పాఠశాలకు కేంద్ర మానవ వన రుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ జాతీయ స్వచ్ఛ పుర స్కార్ దక్కింది. గ్రామస్తులు, దాతల సహకారం, ఉపాధ్యా యుల ఏకాగ్రతతో ఈ బడిలో వసతులు సమకూరాయి. బాలబాలికలకు వేర్వేరుగా మూత్రశాలలు ఉన్నాయి. తాగేందుకు స్వచ్ఛమైన తాగునీటి కోసం వాటర్ ఫిల్టర్ సౌకర్యముంది. సరిపడా తరగతి గదులు, పాఠశాల చుట్టూ ప్రహరీ, విద్యార్థులకు క్రీడా మైదానం, మధ్యాహ్న భోజనం కోసం వంటషెడ్డు ఉన్నాయి. ఆవరణలో మొక్కలు నాటి, సంరక్షిస్తుండడంతో..పచ్చదనం పరుచుకుంది. దత్తత స్వీకర్త రఘునందన్, గ్రామంలోని దాసరి వీరభద్రరావు, ఐడియా యూత్‌క్లబ్ సభ్యులు, గ్రామస్తుల సహకారంతో మౌలిక సదుపాయాలను కల్పించుకు న్నారు. స్వచ్ఛ పురస్కార్ అవార్డు కింద రూ.50వేలు నిధులు రానుండడంతో అంతా హర్షం వ్యక్తం చేస్తున్నారు.



మల్లవరం ప్రాథమిక పాఠశాల

గ్రామస్తుల సహకారంతోనే..

గ్రామస్తులు, దాతల సహకారంతో పాఠశాల అభివృద్ధి చెందింది. మోడల్ పాఠశాలగా రూపుదిద్దుకుంది. ఉపాధ్యాయుల సహకారం మరువలేనిది. అవార్డు రావడం గర్వకారణంగా ఉంది.

– కె.రాధ, ప్రధానోపాధ్యాయురాలు



గండగలపాడు..భేష్

వైరా/వైరా రూరల్: గండగల పాడు ప్రాథమికోన్నత పాఠ శాల స్వచ్ఛ విద్యాలయ జాతీయ అవార్డుకు ఎంపికై ంది. 56 మంది విద్యార్థులు చదువుతున్నారు. పరిసరాల పరిశుభ్రత, మరుగుదొడ్ల నిర్వ హణ, తాగునీటి వసతి, విద్యార్థులకు మధ్యాహ్న భోజనం నిర్వహణ బాగుండడంతో ఈ అవార్డును కేంద్రం ప్రకటించింది. సెప్టెంబర్ 1న న్యూఢి ల్లీలో రూ.50వేల గ్రాంట్‌ను అందు కోనున్నారు. ఇక్కడి స్కూల్‌లో బాల, బాలికలకు వేర్వేరుగా మరుగుదొడ్లు ఉన్నాయి. వికలాంగ విద్యార్థుల కోసం ర్యాంప్ ఉంది. ఇంకుడు గుంత నిర్మించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతున్నారు. శానిటేషన్ కమిటీ, మధ్యాహ్న భోజనం నిర్వహణ కమిటీ, హ్యాండ్‌వాష్ విత్ సోప్ కమిటీ, హరితహారంలో నాటిన మొక్కల పరిరక్షణకు కమిటీలున్నాయి.



ఆహ్లాదకరంగా ఆవరణం



అవార్డు ఊహించలే..

మా గండగలపాడు స్కూల్‌కు స్వచ్ఛ విద్యాలయం జాతీయ పురస్కారం రావడం సంతోషంగా ఉంది. విద్యార్థులకు క్రమశిక్షణగా బోధిస్తున్నాం. అవార్డు రావడంతో చాలా సంతోషంగా ఉంది.

– వీరకుమారి, హెచ్‌ఎం, గండగలపాడు





నేలకొండపల్లి బాలికల గురుకుల పాఠశాల

గురుకులం.. ఆహ్లాదభరితం



నేలకొండపల్లి: సింగారెడ్డిపాలెం గురుకుల పాఠశాలకు కేంద్రప్రభుత్వం అవార్డు ప్రకటించడంతో ఇక్కడి విద్యార్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత కోటాలో ఈ పురస్కారం లభించింది. 473 మంది హైస్కూల్ విద్యార్థినులు, 160 మంది ఇంటర్మీడియట్ బాలికలు చదువుకుంటున్నారు. ప్రతి తరగతికి లీడర్‌ను నియమించి స్వచ్ఛభారత్, మొక్కల పెంపకంపై శ్రద్ధ పెట్టి మంచి ఫలితాలను రాబట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా క్రీడా పోటీల్లో ప్రతిభ చాటి ఇక్కడి విద్యార్థులు పేరు తీసుకురాగా..ఈసారి జాతీయ స్థాయిలో గురుకులానికి ఖ్యాతి రావడంతో..అంతా ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

సమష్టి కృషితోనే..

అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల సమష్టి కృషితోనే విజయాలు సాధిస్తున్నాం. సమన్వయంతో మరిన్ని విజయాలు దక్కించుకోవాలన్నది మా లక్ష్యం. సిబ్బంది, విద్యార్థులకు కృతజ్ఞతలు

– జి.విశ్వరాణి, ప్రిన్సిపాల్



క్వార్టర్లు ఆర్జీ–2లో..
కేటాయింపు ఆర్జీ–3లో..

ఇబ్బందులు పడుతున్న కార్మికులు • ఖాళీగా ఉంటున్న సింగరేణి క్వార్టర్లు
పట్టించుకోని సంబంధిత అధికారులు




ఏళ్ల తరబడి ఖాళీగా ఉంటున్న సింగరేణి క్వార్టర్లు (ఇన్‌సెట్) క్వార్టర్ల సమీపంలో పెరుగుతున్న పాముల పుట్ట

యైటింక్లయికాలనీ(పెద్దపల్లిజిల్లా): రామగుండం–2 ఏరియాలో క్వార్టర్లు ఏళ్లతరబడి ఖాళీగా ఉంటున్నాయి. కేటాయింపు, నిర్వహణ కూడా సక్రమంగా ఉండడం లేదు. ఆర్జీ–2 పరిధిలోని క్వార్టర్లు యైటింక్లయిన్‌కాలనీ ఉండగా... వాటి కేటాయింపు మాత్రం ఆరు కిలోమీటర్ల దూరంలోని ఆర్జీ–3 ఏరియా అధికారులు చూస్తున్నారు. దీంతో సమన్వయం కొరవడి క్వార్టర్లను వినియోగించుకోలేకపోతున్నారు. స్థానిక పోలీస్‌స్టేషన్ సమీపంలోని సీ–2 వంద క్వార్టర్లు కేటాయింపు ఆర్జీ–3 యాజమాన్యం చూస్తోంది. ఈ క్వార్టర్లలో సుమారు 60పైగా ఏళ్ల తరబడి ఖాళీగానే ఉంటున్నాయి. దీంతో కార్మికేతరులు ఆక్రమించుకుంటున్నారు. ఎస్‌టీ–2 క్వార్టర్లు 1008, సీ–2 వంద, జయశంకర్‌నగర్ ఎండీ 28, టీ–1 వంద, టీ–2 వంద, పదవీ విరమణ పొందిన ఆర్జీ–3 ఏరియా కార్మికుల క్వార్టర్ల కేటాయింపును ఆర్జీ–3 అధికారులే చేపడుతున్నారు. దీంతో అసలు ఎన్ని క్వార్టర్లు ఖాళీగా ఉన్నాయి? ఎన్ని కేటాయించారు? ఎందుకు ఖాళీగా ఉంటున్నాయి? అని చూసే వారు లేకుండా పోయారు.

ఖాళీగా ఉంటున్న సీ–2 క్వార్టర్లు

యైటింక్లయిన్‌కాలనీకి చెందిన పోలీస్‌స్టేషన్ సమీపంలో ఉన్న సీ–2 టైప్ క్వార్టర్లు కొన్నేళ్లుగా ఖాళీగా ఉంటున్నాయి. మొత్తం 100 క్వార్టర్లు ఉండగా, అందులో సగానికిపైగా ఖాళీగా ఉన్నాయి. వీటిని సూపర్‌వైజర్ స్థాయి అధికారులకు కేటాయించాల్సి ఉంది. కానీ ఆ స్థాయి అధికారులు ఆ క్వార్టర్లపట్ల విముఖత చూపుతున్నారు. కాలనీలో ఉన్న షిర్కే, టీ–1, టీ–2 టైపు క్వార్టర్లు కూడా చాలా వరకు ఖాళీగానే ఉంటున్నాయి.

నిబంధనల పేరుతో..

సీ–2 టైపు క్వార్టర్లు సూపర్‌వైజర్ స్థాయి అధికారులకు కేటాయించాలని నిర్ణయించుకున్నారు. కానీ ఆ కేడర్ అధికారులు సుముఖంగా లేరు. క్వార్టర్లు ఖాళీగానే ఉంచుతున్నారు తప్ప మరో డిజిగ్నేషన్‌కు ఇచ్చేందుకు చొరవ చూపడం లేదు. క్వార్టర్లలో ఎవరూ ఉండకపోవడంతో కిటికీలు, ఇతర సామగ్రి చోరీకి గురవుతున్నాయి. ఈవిషయంలో అధికారులు నిర్ణయం తీసుకొని తర్వాత డిజిగ్నేషన్‌కు కేటాయించి క్వార్టర్లు ఖాళీగా లేకుండా చూడాల్సిన అవసరం ఉందని ఉద్యోగులు పేర్కొంటున్నారు. కొన్ని క్వార్టర్లు ఖాళీగా ఉండటంతో పక్క క్వార్టర్లలో ఉన్న వారు కూడా ఒకింత ఇబ్బందులకు గురవుతున్నారు.

తరచూ కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నాం



క్వార్టర్లు ఖాళీగా లేకుండా తరచూ క్వార్టర్ల కేటాయింపు కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నాం. ఎందుకో సీ–2 క్వార్టర్లలో ఉండేందుకు ఆసక్తి కనబర్చడం లేదు. దీనిపై త్వరలో నిర్ణయం తీసుకుని అన్ని డిజిగ్నేషన్లకు ఈ క్వార్టర్లు కేటాయించేలా చూస్తాం. ఫోర్‌మెన్ ట్రైనీ, ఓవర్‌మెన్ ట్రైనీలకు సీ–2 క్వార్టర్లు కేటాయిస్తున్నాం. కాలనీలోని మిగితా ఖాళీ క్వార్టర్లు గుర్తించి వాటిని కూడా కేటాయించేలా కౌన్సెలింగ్ ఏర్పాటు చేస్తాం.

–సాల్మన్‌రాజ్, ఆర్జీ–3 అధికార ప్రతినిధి

పెరిగిన ఔట్‌సోర్సింగ్ కార్మికుల వేతనాలు

- ఉత్తర్వులు జారీచేసిన సింగరేణి యాజమాన్యం
- 14,921 మందికి లబ్ధి

రుద్రంపూర్(భద్రాద్రికొత్తగూడెం): సింగరేణిలో వివిధ విభాగాలకు అనుబంధంగా పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ (కాంట్రాక్ట్ కార్మికులకు) కేంద్ర ప్రభుత్వం సవరించిన కనీస వేతనాలు పెరిగాయి. పెరిగిన వేతనాలు జనవరి 19 నుంచి అమలు జరపాలని సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ శ్రీధర్ శుక్రవారం ప్రకటించారు. ఈ నిర్ణయం వల్ల సింగరేణిలోని సివిల్, హౌస్‌కీపింగ్, గెస్ట్ హౌస్‌లు, ఫారెస్ట్రీ, సెక్యూరిటీ, మైనింగ్ వివిధ విభాగాలలో పనిచేస్తున్న 14,921 మందికి లబ్ధి చేకూరుతుంది. దీంతో సింగరేణి సంస్థకు నెలకు రూ.207 కోట్ల భారం పడనుందని తెలిపారు. ఇప్పటి వరకు అన్‌స్కిల్డ్ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వ కనీస వేతనం కింద రోజుకు రూ.313.25 చెల్లిస్తుండగా, కొత్త వేతనాల ప్రకారం రూ.350కి పెరగనుంది. అదేవిధంగా ప్రైవేటు సెక్యూరిటీ గార్డులకు పాత వేతనం రూ.330.64కు కొత్తవేతం రూ.494 చెల్లించనున్నట్లు తెలిపారు. దీనిపై విధివిధానాలు త్వరలో విడుదల చేయనున్నామని తెలిపారు. కాంట్రాక్ట్ కార్మికులు కనీస వేతనం కోసం కొన్ని రోజులుగా ఆందోళన చేశారని, వారి పోరాటానికి ఫలితం లభించిందని ఈ సందర్భంగా సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌కు కాంట్రాక్ట్ కార్మికులు కృతజ్ఞతలు తెలిపారు.




సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీధర్

బీఎంఎస్ పోరాట ఫలితమే సర్క్యులర్

రుద్రంపూర్(భద్రాద్రికొత్తగూడెం): సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘం పోరాట ఫలితంగానే సింగరేణి యాజమాన్యం కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలతో పాటు మహిళా కార్మికులకు ప్రసూతి సెలవులను పెంచుతూ సర్క్యులర్ జారీ చేసిందని ఆ సంఘం అధ్యక్షుడు చింతల సూర్యనారాయణ అన్నారు. శుక్రవారం స్థానిక సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ హైపవర్ కమిటీ వేతనాలు సైతం సింగరేణిలో అమలయ్యేలా బీఎంఎస్ పోరాడుతుందన్నారు. మహిళలకు గతంలో మూడు నెలలు ఉన్న ప్రసూతి సెలవులను 6 నెలలకు పెంచాలని గత ఏడాది అక్టోబర్ నుంచి యాజమాన్యాన్ని కోరుతున్నట్లు తెలిపారు. సమస్యలను పరిష్కరించినందుకుగాను యాజమాన్యానికి, కేంద్ర మంత్రి బండారు దత్తాత్రేయ, బీజేపీ శాసనసభాపక్ష నాయకులు కిషన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి పి.మాధవ్‌నాయక్, కార్పొరేట్ కమిటీ సభ్యులు ఎం.శ్రీనివాస్, డి.బాబూరావు, కె.ఓదయ్య, ఇ.చంద్రశేఖర్, కమల్‌సింగ్, బండా కుమారస్వామి, మోహన్ రావు, వీరయ్య, సాంబయ్య, బండా కోటి, ఏరియా కమిటీ సభ్యులు ఎస్.డి.యాకుబుద్దీన్, రాంచందర్ పాల్గొన్నారు.

కేఓసీ పిట్–1లో టవర్ లైట్లు

టేకులపల్లి(భద్రాద్రికొత్తగూడెం): ఇల్లెందు ఏరియా సింగరేణి కాలరీస్ పరిధిలోని కోయగూడెం ఓపెన్‌కాస్టు ప్రాజెక్టు పిట్–1లో యాజమాన్యం రెండు అధునాతన టవర్ లైట్లు ఏర్పాటు చేసింది. ఒక్కో టవర్ వ్యవస్థ ధర. 15లక్షలు. పిట్–1 క్వారీలో ఒకటి, డంపింగ్ యార్డు మరొకటి ఏర్పాటు చేశారు. 16 మీటర్ల ఎత్తు వరకు పెంచుకోవచ్చు. వెలుగు 400 మీటర్ల దూరం వరకు విరజిమ్ముతుంది. ఒక్కో టవర్‌కు 12 నుంచి 15 లైట్ల వరకు అమర్చుకోవచ్చు. జనరేటర్ సాయంతో పనిచేసే ఈ లైట్లను ఒక చోట నుంచి మరొచోటకు సులభంగా తరలించేందుకు చక్రాలు అమర్చారు. రక్షణ కోసం ఈ టవర్లు ఏర్పాటు చేసినట్లు పీఓ తెలిపారు.



రాత్రి వేళలో వెలుగులు విరజిమ్ముతున్న లైటింగ్ టవర్ (ఇన్‌సెట్) కేఓసీ పిట్–1 డంపింగ్ యార్డులో ఏర్పాటు చేసిన లైటింగ్ టవర్

వర్షంతో నిలిచిన బొగ్గు ఉత్పత్తి

- రీజియన్‌లో 12 వేల టన్నుల ఉత్పత్తికి అంతరాయం
- నిలిచిపోయిన 60 వేల క్యూబిక్ మీటర్ల ఓబీ పనులు

రుద్రంపూర్(భద్రాద్రికొత్తగూడెం): శుక్రవారం తెల్లవారు జాము నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం కారణంగా కొత్తగూడెం రీజియన్‌లో 12 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి విఘాతం ఏర్పడింది. సత్తుపల్లిలోని జేవీఆర్ ఓసీలో 13 వేల టన్నుల ఉత్పత్తికి 10 వేల టన్నుల ఉత్పత్తి జరిగింది. కొత్తగూడెంలోని 7.500 టన్నులకు 4,500, అదేవిధంగా మణుగూరు ఏరియాలో 16 వేల టన్నులకు కేవలం 11 వేలు ఉత్పత్తి అయింది. జేవీఆర్‌ఓసీలో రోజువారి జరగాల్సిన 60 వేల క్యూబిక్ మీటర్ల ఓబీకి 40 వేల క్యూబిక్ మీటర్ల పనులు జరిగాయి. జీకేఓసీలో 10 వేల క్యూబిక్ మీటర్ల ఓబీకి, మణుగూరులో 10 వేల క్యూబిక్ మీటర్ల ఓబీ పనులు నిలిచిపోయాయి. రీజియన్‌లో సుమారు 18 సెంటీమీటర్ల వర్షం పాతం నమోదయింది. శుక్రవారం ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షం కారణంగా క్వారీలోని హాల్‌రోడ్లు బురదమయంగా మారాయి. అధికారులు సిబ్బందితో రోడ్లను చదును చేయిస్తున్నారు. క్వారీలలో చేరిన వర్షం నీటిని ప్లాన్‌టూన్ పంపుల ద్వారా తొలగిస్తున్నారు.



జీకేఓసీలో నీరు చేరిన దృశ్యం

భూపాలపల్లిలో...

కోల్‌బెల్ట్(భూపాలపల్లిజిల్లా): రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా భూపాలపల్లి ఏరియాలోని ఉపరితల గని (కేటీకే ఓసీపీ–1)లోకి నీరు భారీగా చేరింది. దీంతో పని స్థలాల్లోకి నీరు చేరినందున శుక్రవారం ఉత్పత్తి నిలిచింది. పని స్థలాలకు వెళ్లే బెంచ్‌లు బురదగా మారగా వాహనాలు ఎక్కడికక్కడే నిలిచాయి. నీటిని తోడేందుకు అధికారులు మోటార్లను ఏర్పాటు చేశారు. పని స్థలాల్లో నీరు చేరటం వల్ల 5 వేల ఉత్పత్తికి విఘాతం కలిగింది. బంకర్ల వద్ద నీరు చేరింది. వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

రామయ్యకు కనుల పండువగా కల్యాణోత్సవం

భద్రాచలం: భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారికి నిత్య కల్యాణోత్సవం శుక్రవారం ఘనంగా జరిగింది. వేడుకలో భాగంగా ఆలయ ప్రాంగణంలోని భద్రుని మండపంలో స్వామి వారికి అర్చకులు స్నపన తిరుమంజనం నిర్వహించారు. గర్భగుడిలో స్వామి వారికి సుప్రభాత సేవ, సేవాకాలం, ఆరాధన తదితర పూజలు చేశారు. గోదావరి పుణ్యజలాలతో భద్రుని గుడిలో స్వామి వారి పాదుకుల వద్ద అభిషేకం నిర్వహించారు. స్వామి వారి మూర్తులకు అంతరాలయంలో పూజలు నిర్వహించిన అనంతరం ప్రత్యేక పల్లకిపై మేళతాళాలతో గర్భగుడి నుంచి ఊరేగింపుగా తీసుకొచ్చారు. ఆలయ ప్రాకార మండపంలో స్వామి వారిని ఆశీనులు చేసి విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం నిర్వహించారు. శ్రీ సీతారాముల వారికి ప్రత్యేకపూజలు జరిపించారు. స్వామి వారికి కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, అమ్మవారికి కంకణధారణ, యోత్రధారణగావించారు. భక్తుల గోత్ర నామాలను స్వామి వారికి విన్నవించారు. వేద మంత్రోచ్చారణల మధ్య అర్చకులు అత్యంత వైభవోపేతంగా రామయ్యకు నిత్య కల్యాణం జరిపించారు. భక్తులకు స్వామి ప్రసాదాలను అందించారు. ఆలయ ప్రధానార్చకులు పొడిచేటి జగన్నాథాచార్యులు, ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




వేడుకను తిలకిస్తున్న భక్తులు (ఇన్‌సెట్) కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

పెద్దమ్మ తల్లికి పంచామృతాభిషేక పూజలు




పెద్దమ్మ తల్లిని దర్శించుకుంటున్న భక్తులు (ఇన్‌సెట్) పెద్దమ్మ తల్లికి పంచామృతాభిషేక పూజలు చేస్తున్న అర్చకులు

పాల్వంచరూరల్(కొత్తగూడెం): శ్రావణ మాసం నాలుగవ శుక్రవారం సందర్భంగా పెద్దమ్మ తల్లికి పంచామృతాలతో అభిషేక పూజలు నిర్వహించారు. మండలంలోని కేశవాపురం, జగన్నాథపురం గ్రామాల మధ్య కొలువైన శ్రీ కనకదుర్గ (పెద్దమ్మ తల్లి) ఆలయంలో అమ్మవారికి పంచామృతాలతో అర్చకులు పురాణం పురుషోత్తమ్మ శర్మ, శేషాద్రి శర్మ, రవికుమార్ అభిషేక పూజలు జరిపారు. ముందుగా అమ్మవారి జన్మస్థలం వద్ద అమ్మవారికి పంచామృతాలు, పుసుపు, కుంకుమ, గాజులు హారతి సమర్పించారు. మూల విరాట్‌కు నివేదన, మంత్ర పుష్పార్చన పూజలు చేశారు.

లక్ష్మీతాయారమ్మ వారికి పూలాభిషేకం



అమ్మవారికి పుష్పాభిషేకం చేస్తున్న అర్చకులు



స్వామి వారికి సమర్పించేందుకు సిద్ధంగా ఉన్న పుష్పాలు

భద్రాచలం: భద్రాచలం రామాలయ ప్రాంగణం లోగల శ్రీ లక్ష్మీతాయారమ్మ వారికి శ్రావణ శుక్రవారం సందర్భంగా అర్చకులు అభిషేకం, పూలాభిషేకం అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఉదయం పవిత్ర గోదావరి నది జలాలు, నారికేళ జలాలు, హరిద్రాచూర్ణాలు, సుగంధ ద్రవ్యాలు, పండ్ల రసాలతో అభిషేకం చేశారు. సాయంత్రం అమ్మవారికి వివిధ రకాల పుష్పాలతో పుష్పాభిషేకం నిర్వహించారు. మహిళా భక్తులు సామూహిక కుంకుమార్చనలు చేశారు. దేవస్థానం ఈఓ ప్రభాకర శ్రీనివాస్, ప్రధానార్చకులు పొడిచేటి జగన్నాథాచార్యులు, ఆలయ సూపరింటెండెంట్ నర్సింహరాజు, సిబ్బంది పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణంలోని చిత్రకూట మండపంలో సాగుతున్న శ్రీమద్భాగవత సప్తాహంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నారు. శుక్రవారం ఉదయం 6.00 నుంచి 7.30 గంటల వరకు ఆరాధన, సేవాకాలం, శాత్తుమొరై నిర్వహించారు. 7.30 నుంచి మధ్యాహ్నం 1.30 వరకు గోపూజ, చతుఃస్థానార్చన, దశమస్కంధ హోమం, 8,9 స్కంధాల పూర్తి పారాయణం, నిత్య పూర్ణాహుతి, తీర్థ ప్రసాద వినియోగం చేశారు. సాయంత్రం 4.00 నుంచి 5.00 గంటల వరకు ఆలయంలో శ్రీ లక్ష్మీ అమ్మవారికి పుష్పాంజలి సేవ చేశారు. సాయంత్రం 5.00 నుంచి రాత్రి 7.00 గంటల వరకు శ్రీ మద్భాగవత ప్రవచనం చేశారు. వేడుకలో భాగంగా భక్తులకు తీర్థ–ప్రసాద వినియోగం తదితర కార్యక్రమాలు నిర్వహించారు.



పుష్పాలు తీసుకొస్తున్న ఆలయ ఈఓ ప్రభాకర శ్రీనివాస్



వెండితెర



తెలుగు:
నిన్నుకోరి : మహేశ్వరి, ఎ/సి, డీటీ ఎస్ (కొత్తగూడెం), శమం తకమణి: విశ్వరూపా, డీటీఎస్ (కొత్తగూడెం). ఫిదా: దుర్గా, ఎ/సి, డిటిఎస్ (కొత్తగూడెం), జయ జానకి నాయక: శ్రీవెంకటేశ్వర, (పాల్వంచ), డీజే: శ్రీపూర్ణ (కొత్తగూడెం), నేనే రాజు నేనే మంత్రి: వేణుగోపాల్ (పాల్వంచ), లై: శాంతి, (పాల్వంచ), దండుపాల్యం-2: పరమేశ్వరి (కొత్తగూడెం)



ఉన్నోడికి.. లేనోడికి మధ్య గల వ్యత్యాసాన్ని తెలుపుతుంది ఈ చిత్రం. ఒకవైపు పెళ్లి మండపం విద్యుద్దీప కాంతులతో కళకళలాడుతుండగా... మరోవైపు పేదోడి గుడిసెలో చిన్న గుడ్డి దీపం వెలుగు నింపుతుంది. పాల్వంచలోని లారీ అసోసియేషన్ హాలు వద్ద శుక్రవారం రాత్రి కనిపించిన ఈ దృశ్యాన్ని 'సాక్షి' కెమెరా క్లిక్ మనిపించింది. – ఫొటోజర్నలిస్ట్, భద్రాద్రి కొత్తగూడెం

భక్తి శ్రద్ధలతో వరలక్ష్మీ పూజలు

- సామూహిక కుంకుమ పూజలు చేసిన మహిళలు
- భక్తులతో కిటకిటలాడిన దేవాలయాలు



జూలూరుపాడు: సామూహిక వరలక్ష్మీ వ్రతాలు చేస్తున్న మహిళలు

జూలూరుపాడు: శ్రావణమాసం ఆఖరి శుక్రవారం శ్రీవరలక్ష్మీదేవీ వ్రతాన్ని మండలంలోని మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ వ్రతాన్ని శాస్త్రయుక్తంగా పూజారుల ఆధ్వర్యంలో మహిళలు, యువతులు పూజలు నిర్వహించారు. మహిళలు, యువతులు ఇళ్లు, ఆలయాల్లో ఈ వ్రతాన్ని వైభవంగా జరుపుకున్నారు. వెంగన్నపాలెం సాయిబాబా మందిరంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు మహిళలు నిర్వహించారు. పూజారులు జంధ్యాల శ్రీశైలపతి శర్మ, వెంకట హనుమత్ ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాన్ని నిర్వహించారు. కుంకుమ పూజ, కలశపూజ, ప్రత్యేక పూజలను పూజారులు మహిళలతో చేయించారు.

శ్రీ పోచమ్మ అమ్మవారి ఆలయంలో అన్నదానం

కొత్తగూడెంటౌన్: పట్టణ పరిధిలోని మెయిన్ ఆస్పత్రి ఏరియా నర్సింగ్ క్వార్టర్స్ సమీపంలోని శ్రీ పోచమ్మ అమ్మవారి ఆలయంలో శుక్రవారం అన్నదాన జరిగింది. ఉదయం అమ్మవారికి సామూహిక కుంకుమార్చన పూజలు, హోమం నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయ వ్యవస్థాపక నిర్వాహకురాలు ఎల్లబాయ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో హాజరుకావడంతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. లక్ష్మీదేవిపల్లి మండలంలోని శ్రీనగర్ 3వ లైన్లో ఉన్న శ్రీ చండీసర్వాజ్ఞ పీఠం ఆలయంలో మహిళలు సామూహికంగా కుంకుమార్చన పూజలు చేశారు.



కొత్తగూడెంటౌన్: సామూహిక కుంకుమ పూజల్లో మహిళలు

ఆర్చకులు దిండి బొట్ల రామానుజనకుమారశర్మ ప్రత్యేక పూజలను నిర్వహించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం జరిగింది.

రామాలయంలో..

పాల్వంచ: శ్రావణమాస ఆఖరి శుక్రవారాన్ని పురస్కరించుకుని పట్టణంలోని శ్రీ రామాలయ భజన మందిరంలో సామూహిక లక్ష్మీ వత్రాలు నిర్వహించారు. పూజల్లో మహిళలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. గాంధీనగర్‌లోని ముత్యాలమ్మ తల్లి ఆలయంలో జరిగిన పూజల్లో తహసీల్దార్ గనియా పాల్గొని పూజలు నిర్వహించారు. అమ్మవారికి పాలాభిషేకం, లక్ష కుంకుమార్చన, పుష్పాభిషేకం కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో పూజారి భాస్కర్ దాస్, గంగపురి నాగేశ్వరరా పాల్గొన్నారు.



పాల్వంచ: పూజల్లో పాల్గొన్న తహసీల్దార్ గనియా

Zone Guide

27న అయిలూరి జయంతి



ఎంపీకి వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

కొత్తగూడెంటౌన్: ఈ నెల 27న నిర్వహించనున్న ప్రముఖ ఆర్కిటెక్చర్ అయిలూరి సత్యనారాయణరెడ్డి జయంతికి హాజరుకావాలని టీవీపీఎస్ ఆధ్వర్యంలో ఖమ్మం ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డికి శుక్రవారం అహ్వానపత్రం అందజేశారు. టీవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు జి. సతీష్ ఖమ్మంలోని పొంగులేటి నివాసంలో కలిసి కొత్తగూడెం క్లబ్‌లో జరిగే సత్యనారాయణరెడ్డి జయంతి వేడుకలకు హాజరుకావాలని కోరగా సానుకులంగా స్పందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో పాలవ్వంచ కార్యదర్శి వెంకయ్య, సభ్యులు చాంద్‌పాష, శ్రీను, దుర్గాపవన్, తదితరులు ఉన్నారు.

20న అవగాహన సదస్సు

కొత్తగూడెంఅర్బన్: ఈనెల 20న న్యూలైక్ కోచింగ్ సెంటర్‌లో పోటీ పరీక్షలపై ఉచిత అవగాహన సదస్సు, మోడల్ పరీక్ష నిర్వహించనున్నట్లు కోచింగ్ సెంటర్ డైరెక్టర్ సతీష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫారెస్టు బీట్ ఆఫీసర్స్, వీఆర్ఓ, కానిస్టేబుల్, డీఎస్సీ మోడల్ పరీక్షపై అవగహన సదస్సును ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పూర్తి వివరాలకు 99494 09453ను సంప్రదించాలన్నారు.

మెరుగైన వైద్యం కోసం 'అపోలో'కు తరలింపు

కొత్తగూడెంక్రైం: ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డి హైదరాబాద్‌లోని కామినేని ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కొత్తగూడెంకు చెందిన ప్రముఖ వైద్యురాలు ఝాన్సీ లక్ష్మీని మెరుగైన వైద్యం నిమిత్తం అపోలో ఆస్పత్రికి తరలించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. పట్టణంలోని బర్లిఫిట్ ఏరియాకు చెందిన ఝాన్సీలక్ష్మి కుటుంబ సభ్యులతో కలిసి హైదరాబాద్‌లోని ఒక శుభకార్యానికి హాజరయ్యేందుకు 14వ తేదిన వెళ్తుండగా నల్లగొండ జిల్లా కట్టాంగూర్ వద్ద రోడ్డు ప్రమాదానికి గురైన విషయం తెలిసిందే. మెదడులో రక్తం గడ్డకట్టడంతో వైద్యులు ఆపరేషన్ చేసి పర్యవేక్షణలో ఉంచినట్లు తెలిసింది.

మున్సిపల్ సమాచారం

కొత్తగూడెం అర్బన్ : మున్సిపల్ కమిషనర్ సైపుల్లా అహ్మద్ కార్యాలయంలో అందుబాటులో ఉంటారు.

కొత్తగూడెం రైతుబజార్

కూరగాయలు		కిలో ధర(రూ.)
టమాట	–	45
పచ్చిమిర్చి	–	50
వంకాయ	–	30
బెండకాయ	–	40
చిక్కుడు	–	40
ఆలుగడ్డ	–	30
దొండకాయ	–	35
గోరుచిక్కుడు	–	40
బీరకాయ	–	50
కాకరకాయ	–	40
ఉల్లిగడ్డ	–	20
సొరకాయ	–	15
చామగడ్డ	–	40
దోసకాయ	–	35

–కొత్తగూడెం అర్బన్

వ్యవసాయ సమాచారం

ఏఓ(టెక్నికల్) కొత్తగూడెం
బి.రాజేశ్వరి 72888 94248
ఎంఏఓ(కొత్తగూడెం) ఎస్.తిరుపతిరెడ్డి 72888 94249
ఎంఏఓ (పాల్వంచ) బి.సాయినారాయణ 72888 94250

ఇంటర్వ్యూ



సోమరాజ్‌దొర
అంశం : జ్వరాలు
సివిల్ సర్జన్

సాక్షి: వర్షకాలంలోనే జ్వరాలు ఎందుకు ఎక్కువగా వస్తున్నాయి?
డాక్టర్: అపరిశుభ్రమైన వాతావరణం, కొత్తనీరు. కలుషితమైన తాగునీటిని సేవించడం వల్ల జ్వరాలు వచ్చే అవకాశం ఉంది.
సాక్షి విషజ్వరాలు ప్రబలినవారు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?
డాక్టర్: మలేరియా, చికన్ గున్యా, మేదడువాపు వ్యాధుల లక్షణాలు ఉన్న వారు భయపడకుండా ముందుగా రక్తపరీక్షలు జరిపించుకోవాలి, వైద్యులను సంప్రదించి డాక్టర్ సూచనల మేరకు మందులను వాడాలి.
సాక్షి మలేరియా జ్వరం లక్షణాలు ఎలా ఉంటాయి?
డాక్టర్: మలేరియా జ్వరం వస్తే ఉదయం నుంచి సాయంత్రం వరకు చలివణుకు ఉంటుంది. ఈలక్షణాలను బట్టి చికిత్స జరిపించుకోవాలి. రోగకారణాలు మేదడుమీద ప్రభావం చూపితే అది సెలబ్రల్ మలేరియాకు దారితీస్తుంది. దోమలు కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.
సాక్షి చికెన్ గున్యా లక్షణాలు ఎలా ఉంటాయి?
డాక్టర్: పగటిపూట కుట్టే దోమ ద్వారా చికెన్ గున్యా జ్వరం వస్తుంది. తీవ్రమైన జ్వరం, వీపరీతమైన కీళ్ల నొప్పులు, వాపులు ఉంటాయి. దగ్గ, జలుబు ఉన్న వారు ఉపయోగించే టవల్స్, కర్చీఫ్‌లను మరొకరు వినియోగించకూడదు.

– పాల్వంచరూరల్:

వాహనదారులు తప్పక హెల్మెట్ ధరించాలి



హెల్మెట్‌లు పంపిణీ చేస్తున్న ట్రాఫిక్ ఎస్‌ఐ రాజు

పాల్వంచ: వాహన దారులు తప్పక హెల్మెట్లు ధరించాలని ట్రాఫిక్ ఎస్ఐ ఎం.రాజు అన్నారు. మెగాస్టార్ చిరంజీవి 62 జన్మదినం పురస్కరించుకుని శుక్రవారం పట్టణంలో మెగా ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు షేక్.ఖాసీం ఆధ్వర్యంలో హెల్మెట్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎస్ఐ రాజు 15 మందికి హెల్మెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ కార్యనిర్వాహక అధ్యక్షుడు విల్సన్‌బాబు, ఖాసులు, మమబుబ్, సలీమ్, సైదుమౌలా, రహీం, మీరావలి, ఉమా శంకర్, మౌలా తదితరులు పాల్గొన్నారు.

సాక్షి
శనివారం | ఆగస్టు | 19 | 2017
Portal Updates:
www.sakshieducation.com
➔ TSPSC Forest Officers Material, Previous Papers & Practice Tests
➔ Admission Details: Diploma in Radiological Physics at BARC
➔ Download TSPSC: Deputy Surveyor in Survey 2017 Exam Hall Ticket
విద్య
శ్రద్ధావాన్ లభతే జ్ఞానం

Sakshi Vidya Online Edition www.sakshieducation.com/Vidya.aspx
Send your Feedback to..sakshieducation@gmail.com

సీబీఎఫ్‌సీ నూతన చైర్మన్‌గా నియమితులైందెవరు?



ఎన్. విజయేందర్‌రెడ్డి
సబ్జెక్టు నిపుణులు,
హైదరాబాద్.

మాదిరి ప్రశ్నలు

1. ఐక్యరాజ్య సమితి సాధారణ సభ నూతన అధ్యక్షుడిగా ఎవరు ఎన్నికయ్యారు? (ఆయన 2017 సెప్టెంబర్‌లో బాధ్యతలు చేపట్టనున్నారు)
   1) మిరోస్లావ్ లాజ్ కాక్ (స్లొవేకియా)
   2) జాన్ కానన్ (చెక్ రిపబ్లిక్)
   3) హారీ హోల్కేరీ (ఫిన్లాండ్)
   4) రజాలీ ఇస్మాయిల్ (మలేసియా)
2. 2017 ఆగస్టు 11న సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (సీబీఎఫ్‌సీ) నూతన చైర్మన్‌గా ఎవరు నియమితులయ్యారు?
   1) నరేంద్ర కోహ్లీ 2) ప్రసూన్ జోషి
   3) శ్యాం బెనగల్ 4) వివేక్ అగ్నిహోత్రి
3. 2017 జూన్‌లో ప్రసార భారతి చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సీఈవో)గా ఎవరు నియమితులయ్యారు?
   1) రాజీవ్ సింగ్ 2) సునీల్ అలఘ్
   3) శశిశేఖర్ వెంపటి
   4) అశోక్ కుమార్ టాండన్
4. 2017 జూన్ 2న నిర్వహించిన సెయింట్ పీటర్స్‌బర్గ్ ఇంటర్నేషనల్ ఎకనమిక్ ఫోరమ్‌కు అతిథి దేశంగా కింది వాటిలో దేన్ని ఆహ్వానించారు?
   1) అమెరికా 2) జపాన్
   3) భారత్ 4) సింగపూర్
5. 2017 జూలై 1న టెడ్రోస్ అధనోమ్ గెబ్రేసస్ ప్రపంచ ఆరోగ్య సంస్థ డైరెక్టర్ జనరల్‌గా బాధ్యతలు చేపట్టారు. ఆయన ఏ దేశానికి చెందినవారు?
   1) నైజీరియా 2) ఇథియోపియా
   3) ఈజిప్ట్ 4) అల్జీరియా
6. 2017 మేలో ఫోర్బ్స్ మేగజైన్ విడుదల చేసిన టాప్ టెన్ గ్లోబల్ కన్సూమర్ ఫైనాన్షియల్ సర్వీసెస్ కంపెనీల జాబితాలో స్థానం దక్కించుకున్న ఏకైక భారతీయ కంపెనీ ఏది?
   1) రిలయన్స్ కేపిటల్
   2) ఇండియా బుల్స్ 3) హెచ్‌డీఎఫ్‌సీ
   4) బజాజ్ కేపిటల్
7. ఫోర్బ్స్ టాప్‌టెన్ గ్లోబల్ కన్సూమర్ ఫైనాన్షియల్ సర్వీసెస్ కంపెనీల జాబితాలో అగ్రస్థానం దక్కించుకున్న కంపెనీ?
   1) అమెరికన్ ఎక్స్‌ప్రెస్
   2) వీసా 3) మాస్టర్ కార్డ్
   4) కేపిటల్ వన్ ఫైనాన్షియల్
8. భారత్‌లో అత్యంత పొడవైన ధోలా-సాదియా వంతెనను (9.15 కి.మీ.) ఏ నదిపై నిర్మించారు?
   1) గంగ 2) గోదావరి
   3) నర్మద 4) బ్రహ్మపుత్ర
9. ఏటా ఏప్రిల్ 24వ తేదీని ఏ దినంగా నిర్వహిస్తారు?
   1) జాతీయ బాలికా శిశు దినోత్సవం
   2) సివిల్ సర్వీసెస్ దినోత్సవం
   3) జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం
   4) జాతీయ సాంకేతిక దినోత్సవం
10. 2017 మేలో 'డేన్ డేవిడ్ పురస్కారం' ఏ భారతీయ శాస్త్రవేత్తకు లభించింది?
    1) శ్రీనివాస్ కులకర్ణి
    2) సందీప్ చక్రబర్తి
    3) సోమ్‌నాథ్ భరద్వాజ్
    4) తను పద్మనాభన్
11. 2017 మేలో ఇరాన్ అధ్యక్షుడిగా రెండోసారి ఎవరు ఎన్నికయ్యారు?
    1) ఇబ్రహీం రైసీ 2) అహ్మదీ నెజాద్
    3) హసన్ రౌహానీ 4) అబ్దుల్ హమీద్
12. ఐక్యరాజ్యసమితి 2011-2020 దశాబ్దాన్ని ఏ విధంగా గుర్తించింది?
    1) అక్షరాస్యత దశాబ్ది
    2) జీవ వైవిధ్య దశాబ్ది
    3) పేదరిక నిర్మూలన దశాబ్ది
    4) నిరాయుధీకరణ దశాబ్ది
13. కేవలం ఐదు రోజుల వ్యవధిలో ప్రపంచంలోనే ఎత్తైన ఎవరెస్ట్ శిఖరాన్ని రెండుసార్లు అధిరోహించిన తొలి మహిళగా చరిత్ర సృష్టించిన పర్వతారోహకురాలు ఎవరు?
    1) అరుణిమా సిన్హా 2) బచేంద్రి పాల్
    3) సంతోష్ యాదవ్ 4) అన్షు జంసేన్‌పా
14. 2017 మేలో కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) వెల్లడించిన గణాంకాల ప్రకారం ఆదాయ వృద్ధిరేటులో అగ్రస్థానంలో నిలిచిన రాష్ట్రం?
    1) గుజరాత్ 2) పశ్చిమబెంగాల్
    3) ఆంధ్రప్రదేశ్ 4) తెలంగాణ
15. 44వ జీ 7 సదస్సును 2018లో ఏ దేశంలో నిర్వహిస్తారు?
    1) ఫ్రాన్స్ 2) జర్మనీ
    3) కెనడా 4) జపాన్





16. సూపర్ కాప్‌గా పేరొందిన కేపీఎస్ గిల్ ఇటీవల మరణించారు. ఆయన ఏ రాష్ట్ర మాజీ డీజీపీ?
    1) రాజస్థాన్ 2) జమ్ము-కశ్మీర్
    3) హరియాణా 4) పంజాబ్
17. అమెరికాలో అప్పీళ్ల కోర్టు న్యాయమూర్తిగా ఇటీవల నియమితుడైన భారతీయ అమెరికన్ ఎవరు?
    1) రో ఖన్నా 2) రాజా కృష్ణమూర్తి
    3) అమూల్ థాపర్
    4) వివేక్ మూర్తి
18. హిందూ మహాసముద్రంలో చాగోస్ దీవులపై ఏ రెండు దేశాల మధ్య దీర్ఘకాలికంగా ఆధిపత్య పోరు కొనసాగుతోంది?
    1) చైనా, జపాన్
    2) మాల్దీవులు, ఫ్రాన్స్
    3) శ్రీలంక, ఫ్రాన్స్ 4) మారిషస్, యూకే
19. 2017 మార్చి 31తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో భారత్‌లో అత్యంత లాభదాయక ప్రభుత్వ రంగ సంస్థ ఏది?
    1) ఐఓసీ 2) ఓఎన్‌జీసీ
    3) హెచ్‌పీసీఎల్ 4) బీపీసీఎల్
20. 2016-17లో ప్రైవేట్ రంగ కంపెనీల్లో అత్యధిక లాభదాయక కంపెనీ ఏది?
    1) టీసీఎస్ 2) రిలయన్స్ ఇండస్ట్రీస్
    3) విప్రో 4) ఇన్ఫోసిస్
21. జామియా మిలియా ఇస్లామియా విశ్వవిద్యాలయం తొలి మహిళా చాన్స్‌లర్‌గా ఇటీవల ఎవరు నియమితులయ్యారు?
    1) సునయన సింగ్ 2) మీరా కుమార్
    3) నజ్మా హెప్తుల్లా 4) మీనాక్షి లేఖి
22. జాతీయ షెడ్యూల్డ్ కులాల కమిషన్ చైర్మన్‌గా ఇటీవల ఎవరు నియమితులయ్యారు?
    1) రాంశంకర్ కథేరియా
    2) ఎల్. మురుగన్ 3) కె. రాములు
    4) యోగేంద్ర పాశ్వాన్
23. మరియానో రజోయ్ ఏ దేశ ప్రధాని?
    1) ఫ్రాన్స్ 2) ఇటలీ
    3) స్పెయిన్ 4) ఇజ్రాయెల్
24. గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలని ఏ హైకోర్టు సూచించింది?
    1) కేరళ హైకోర్టు
    2) అలహాబాద్ హైకోర్టు
    3) గుజరాత్ హైకోర్టు
    4) రాజస్థాన్ హైకోర్టు
25. 70వ కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రతిష్టాత్మక 'పామ్ డీ ఓర్' పురస్కారాన్ని 'ది స్క్వేర్' చిత్రం గెలుచుకుంది. ఈ సినిమా ఏ దేశానికి చెందింది?
    1) ఇరాన్ 2) దక్షిణ కొరియా
    3) స్వీడన్ 4) పోలాండ్
26. 2016-17లో స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) ఎంత శాతంగా నమోదైంది?
    1) 7.1 2) 7.5
    3) 8.1 4) 8.2
27. 2017 జూన్ 1న పారిస్ వాతావరణ ఒప్పందం నుంచి వైదొలగుతున్నట్లు ప్రకటించిన దేశం ఏది?
    1) చైనా 2) అమెరికా
    3) జర్మనీ 4) మెక్సికో
28. తమిళనాడులో కుడంకుళం అణు విద్యుత్ ఉత్పత్తి కేంద్రంలోని 5, 6 యూనిట్ల నిర్మాణానికి ఇటీవల ఏ దేశం అంగీకరించింది?
    1) ఫ్రాన్స్ 2) యూకే
    3) జపాన్ 4) రష్యా
29. ఏ దేశ ప్రధాని అధికార నివాస భవనాన్ని 'మంకోలా ప్యాలెస్' అని పిలుస్తారు?
    1) కెనడా 2) అర్జెంటీనా
    3) ఐస్‌లాండ్ 4) స్పెయిన్
30. 2017 జూన్ 1న 18వ భారత్ - రష్యా వార్షిక సదస్సును రష్యాలోని ఏ నగరంలో నిర్వహించారు?
    1) మాస్కో 2) వ్లాదివోస్తాక్
    3) సెయింట్ పీటర్స్‌బర్గ్
    4) ఎకాతెరిన్‌బర్గ్
31. 2018 డిసెంబర్‌లో ఐక్యరాజ్య సమితి వాతావరణ మార్పు సదస్సును ఏ దేశంలో నిర్వహిస్తారు?
    1) పోలాండ్ 2) దక్షిణాఫ్రికా
    3) కొలంబియా 4) పెరూ
32. అమెరికాలో నిర్వహించిన 2017 స్క్రిప్స్ నేషనల్ స్పెల్లింగ్‌బీ పోటీల్లో విజేతగా నిలిచిన భారత సంతతికి చెందిన బాలిక?
    1) శ్రీనిధి గోపాల్ 2) అనన్య వినయ్
    3) కావ్య శివశంకర్
    4) మీరా దెథియా
33. 2017 మేలో మాస్కో గ్రాండ్ ప్రి చెస్ టోర్నమెంట్‌ను గెలుచుకున్న క్రీడాకారుడెవరు?
    1) పెంటేల హరికృష్ణ (భారత్)
    2) పీటర్ స్విడ్లర్ (రష్యా)
    3) అనీష్ గిరి (నెదర్లాండ్స్)
    4) డింగ్ లీరెన్ (చైనా)
34. 2017 ఫెడరేషన్ కప్ ఫుట్‌బాల్ టైటిల్‌ను ఏ జట్టు గెలుచుకుంది?
    1) బెంగళూరు ఎఫ్‌సీ
    2) మోహన్ బాగాన్
    3) చర్చిల్ బ్రదర్స్ 4) చెన్నై సిటీ
35. 2017 మేలో నాలుగు దేశాల వన్డే టోర్నీలో ఏ దేశ మహిళా క్రికెట్ జట్టు విజేతగా నిలిచింది?
    1) దక్షిణాఫ్రికా 2) ఇంగ్లండ్
    3) భారత్ 4) ఆస్ట్రేలియా
36. 2017 సంవత్సరానికి 'సియట్ ఇంటర్నేషనల్ క్రికెట్ ఆఫ్ ది ఇయర్' అవార్డు గెలుచుకున్న భారత క్రీడాకారుడెవరు?
    1) విరాట్ కోహ్లీ
    2) రవిచంద్రన్ అశ్విన్
    3) రవీంద్ర జడేజా 4) చెతేశ్వర్ పుజార
37. 2017 మేలో మాల్దీవుల్లో నిర్వహించిన దక్షిణాసియా బాస్కెట్‌బాల్ చాంపియన్‌షిప్‌లో విజేతగా నిలిచిన జట్టు?
    1) నేపాల్ 2) భారత్
    3) బంగ్లాదేశ్ 4) శ్రీలంక
38. 2017 మేలో మొనాకో గ్రాండ్ ప్రి ఫార్ములా వన్ టైటిల్‌ను ఎవరు గెలుచుకున్నారు?
    1) సెబాస్టియన్ వెటెల్
    2) కిమీ రైకోనెన్
    3) లూయిస్ హామిల్టన్
    4) నికో రోస్‌బర్గ్
39. 2017 సుదిర్మన్ కప్ బ్యాడ్మింటన్ మిక్స్‌డ్ టీమ్ చాంపియన్‌షిప్ విజేత?
    1) చైనా 2) ఇండోనేసియా
    3) దక్షిణ కొరియా 4) భారత్
40. స్వదేశీ పరిజ్ఞానంతో తయారు చేసిన పృథ్వీ-2 క్షిపణిని ఇటీవల భారత సైన్యం విజయవంతంగా పరీక్షించింది. ఈ క్షిపణి ఎన్ని కిలోమీటర్ల పరిధిలోని లక్ష్యాలను ఛేదించగలదు?
    1) 350 కి.మీ. 2) 500 కి.మీ.
    3) 700 కి.మీ. 4) 290 కి.మీ.

సమాధానాలు

1) 1	2) 2	3) 3	4) 3	5) 2
6) 3	7) 1	8) 4	9) 3	10) 1
11) 3	12) 2	13) 4	14) 4	15) 3
16) 4	17) 3	18) 4	19) 1	20) 2
21) 3	22) 1	23) 3	24) 4	25) 3
26) 1	27) 2	28) 4	29) 4	30) 3
31) 1	32) 2	33) 4	34) 1	35) 3
36) 2	37) 2	38) 1	39) 3	40) 1

స్వతంత్ర భారత తొలి మంత్రి వర్గం

ఇటీవల భారత్ 71వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకొంది. ఈ సందర్భంగా స్వతంత్ర భారత్‌లో తొలి కేబినెట్ మంత్రులు, వారు నిర్వహించిన శాఖలను పరిశీలిద్దాం.

1947 ఆగస్టు 15న జవహర్‌లాల్ నెహ్రూ ప్రధానిగా 14 మందితో కూడిన కేబినెట్ ఏర్పడింది.

జవహర్ లాల్ నెహ్రూ: ప్రధానమంత్రి, విదేశీ వ్యవహారాలు, కామన్వెల్త్ వ్యవహారాలు, శాస్త్రీయ పరిశోధన
సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్: ఉపప్రధాని, హోం, సమాచార ప్రసార శాఖ, రాష్ట్రాలు
రాజేంద్రప్రసాద్: ఆహారం, వ్యవసాయ శాఖ
మౌలానా అబుల్ కలాం ఆజాద్: విద్యాశాఖ
జాన్ మతాయ్: రైల్వే, రవాణా శాఖ
సర్దార్ బల్దేవ్ సింగ్: రక్షణ శాఖ
జగ్జీవన్ రామ్: కార్మిక శాఖ
సి.హెచ్. బాబా – వాణిజ్యం
రఫి అహ్మద్ కిద్వాయ్: కమ్యూనికేషన్స్
రాజ్‌కుమారి అమృత్ కౌర్: ఆరోగ్యం
బి.ఆర్. అంబేడ్కర్: న్యాయశాఖ
ఆర్.కె. షణ్ముఖం చెట్టి: ఆర్థిక శాఖ
శ్యామప్రసాద్ ముఖర్జీ: పరిశ్రమలు
ఎన్.వి. గాడ్గిల్: గనులు, ఇంధనం

The synonym of Evidence is:



K. Lalitha Bai
Subject Expert

MODEL QUESTIONS

Directions (Q.No. 1 - 5): Read each sentence to find out whether there is any grammatical mistake /error in it. The error, if any, will be in one part of the sentence, mark the number of that part with error as your answer. If there is 'No error', mark (5) as your answer.

1. The arbitrary manner in which the Radcliffe Award drew up (1)/ the border lead to confusion and chaos (2)/ in determining what would be India (3)/ and what would be Pakistan. (4)/ No error (5)

2. The Central government has asked all firms to sell (1)/ Smartphone handsets in the country to share details of the processes they follow (2)/ to ensure there is no possibility (3)/ of data thefts or leakages from their devices. (4)/ No error (5)

3. The students of Tamil Nadu feel that the recent ordinance of the State government (1)/ to exempt Tamil Nadu from NEET this year (2)/ was merely political bargaining chip (3)/ which would affect the lives and careers. (4)/ No error (5)

4. The most frightening aspect of malnutrition (1)/ is that it was likely (2)/ to cause permanent damage (3)/ to the brain. (4)/ No error (5)

5. This summary highlight (1)/ some information (2)/ already included (3)/ in the prospectus. (4)/ No error (5)

Directions (Q.No. 6-10): Rearrange the following six sentences (A), (B), (C), (D), (E) and (F) in a proper sequence to form a meaningful paragraph and then answer the questions given below.

A) Five minutes from the Golden Temple, the Town Hall now houses the memories and history of the life and times that scarred two nations as they were born.

B) In the massively disruptive event that was the splitting of India and Pakistan in 1947.

C) August 17, 2017, is when the Museum begins its formal existence, for it is 70 years to the date that the process of partition was announced in 1947, rendering millions homeless and nationless overnight.

D) A strange amnesia and loss and lack of memory appear to be partly addressed by the Partition Museum, now formally open in Amritsar.

E) The trauma has diminished in memory for newer generations of Indians and Pakistanis even as it continues to be a life changing, nightmare inducing thought for those who lived through it.

F) Eighteen million lives were disrupted, people died, women were raped, plundered, displaced, and in many cases, dehumanized.

6. What is the FIRST sentence after rearrangement?
1) A 2) B 3) C 4) D 5) F

7. What is the THIRD sentence after rearrangement?
1) A 2) B 3) C 4) E 5) F

8. What is the FOURTH sentence after rearrangement?
1) A 2) B 3) D 4) E 5) F

9. What is the FIFTH sentence after rearrangement?
1) A 2) B 3) C 4) D 5) F

10. What is the LAST sentence after rearrangement?
1) A 2) B 3) C 4) D 5) F

Directions (Q.No 11-15): Each question below has a blank/ two blanks, each blank indicating that something has been omitted. Choose the word/ set of words from the five options for each blank that best fits the meaning of the sentence as a whole.

11. The ____ of the museum have now received ____documents.
1) curators, ample
2) caretakers, deficit
3) warden, surplus
4) steward, additional
5) guardian, extra

12. A parade of prominent Republicans and US ally Britain also ____ Trump, leaving him increasingly ____after his comments on Tuesday.
1) censure; remote
2) chided; lonely
3) scolded; inaccessible
4) reproach; secluded
5) rebuked; isolated

13. He would face ____ action for ____ in anti-party activities if he goes ahead with his protest.
1) stern, inviting
2) disciplinary; indulging
3) rigorous; propagating
4) violent; performing
5) necessary; getting

14. The Indian Medical Association has sent a three-member team to ____the BRD hospital ____and submit a report.
1) probe; irregularity
2) examine; victims
3) investigate; fatalities
4) inspect; loss
5) study; wounds

15. The speaker ____ his presentation by narrating jokes.
1) invigorated 2) vitalized
3) fatigued 4) exhausted
5) delivered





Directions (Q.No. 16 - 20) Read the following passage carefully and answer the questions given below it. Certain words have been printed in bold to help you locate them while answering some of the questions.

Given the widespread acceptance of the image of the ocean depths as **serene** and undisturbed, it is surprising that researchers initially greeted the **evidence** for powerful deep-sea storms and dynamic currents with disbelief. The earliest arguments in support of the **existence** of such powerful deep-sea currents were based on models of ocean circulation derived from hydrodynamic theory. Because the density of cold water is greater than that of warm water, cold water tends to sink. Thus, near the poles, the chilly water sinks, in theory, this sinking should create powerful, regular deep-sea currents flowing from the poles toward the warm equatorial regions.

16. The topic narrated in the passage is about ____
1) Ocean circulation
2) Corroboration
3) Deep sea currents
4) Theory of dynamics
5) Oceanography

17. Which statement is true according to the passage?
a) Deep-sea storms and dynamic currents came as a rude shock to the researchers.
b) Earlier arguments in support were ruled out.
1) Only a 2) Only b
3) Both a & b 4) Neither a nor b
5) Either a or b

18. The synonym of Evidence is:
1) Induction 2) Seduction
3) Procrastination
4) Stimulation 5) Confirmation

19. The antonym of Serene is:
1) Bustling 2) Tranquil
3) Pristine 4) Immaculate
5) Content

20. The antonym of Existence is:
1) Reality 2) Survival
3) Continuation
4) Extinction 5) Fossil

Directions: (Q.No. 21- 25) Which of the phrases (1), (2), (3), and (4) given below each sentence should replace the phrase underlined in the sentence to make it grammatically correct? If there is no error mark (5) No correction required as your answer.

21. Devotees of Salman <u>Rushdie's maintained that his writing has</u> all the qualities found in the highest order of Indian writers.
1) Rushdie's maintained that his writing have
2) Rushdie's maintained that his writing had
3) Rushdie maintained that his writing has
4) Rushdie maintained that his writing had
5) No correction required

22. Drinking milk enriched with vitamin D may significantly <u>reduce the risk of rickets and also aid for</u> sufferers of heart disease.
1) reduce risk of rickets and aid for
2) reduces the risk of rickets and also aid for
3) reduce the risk of rickets and aid
4) reduce the risk of rickets and aid for
5) No correction required

23. Many of these environmentalists proclaim <u>to save nothing less than</u> the planet itself.
1) to save nothing lesser than
2) that they are saving nothing lesser than
3) to save nothing less
4) that they save nothing less than
5) No correction required

24. Generally, in the fine print of insurance documents <u>lies the clauses that make a fool</u> out of the gullible consumer.
1) lies the clause that make a fool
2) lie the clauses that makes a fool
3) lie the clauses that make a fool
4) lies the clauses that makes fools
5) No correction required

25. The expedition did not enter the Himalayas because it believed that <u>to do it endangers</u> the team and might cause fatal injuries.
1) doing so would endanger
2) to do it is endangering
3) doing is endanger
4) doing it endangers
5) No correction required

Directions (Q.No. 26-35): In the following passage there are blanks, each of which has been numbered. These numbers are printed below the passage and against each, five words/ phrases are suggested, one of which fits the blank appropriately. Find out the appropriate word/ phrase in each case and mark your answer.

The Union Cabinet has ___ (26) a new policy for expanding and___ (27) metro rail services in cities across India. This is the first such policy document ____(28) by the Centre ___ (29) metro rail operations began in Delhi in 2002. The 14-page document approved on Wednesday has seven key points, of which the ___ (30) significant is the one on funding pattern. The policy gives a ___(31) boost to private players by making private participation __(32) for all the three funding options - be it a public-private partnership (PPP) model with central ___(33) under the Viability Gap Funding scheme of the Finance Ministry, a grant ___(34) the Centre under which 10% of the project cost would be given as a lump sum, or a 50:50 ___(35) sharing model between the Central and State governments.

26. 1) approved 2) accepted
3) standard 4) agreed
5) official

27. 1) adapting 2) regulating
3) flexible 4) variable
5) changing

28. 1) prepared 2) arranged
3) equipped 4) organized
5) ready

29. 1) while 2) for 3) as
4) since 5) from

30. 1) many 2) most 3) much
4) very 5) all

29. 1) robust 2) tough 3) big
4) strong 5) healthy

32. 1) binding 2) enforced
3) forced 4) compelling
5) mandatory

33. 1) assurance 2) supervision
3) prejudice 4) assistance
5) forceful


34. 1) of 2) for 3) with
4) from 5) since

35. 1) partner 2) equity
3) associate 4) pair
5) just

KEY

1) 2	2) 1	3) 3	4) 2	5) 1
6) 4	7) 2	8) 4	9) 1	10) 3
11) 1	12) 5	13) 2	14) 3	15) 1
16) 3	17) 1	18) 5	19) 1	20) 4
21) 4	22) 3	23) 4	24) 3	25) 1
26) 1	27) 2	28) 1	29) 4	30) 2
31) 3	32) 5	33) 4	34) 4	35) 2

ఈ రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి



నాన్నా చెప్పవా?

శనిగ్రహపు వలయాలు ఎంత మందంగా ఉంటాయి?




మన సౌరమండలంలో భూమి తరువాత చాలా అందంగా కనిపించే గ్రహం శనిగ్రహమని కొందరు అంటుంటారు. ఈ గ్రహపు అందమంతా దీని వలయాల్లోనే ఉంది అనడంలో సందేహం లేదు. సౌరమండలంలో రెండవ అతి పెద్ద గ్రహమైన శని సూర్యుడి నుంచి సుమారు 887 కోట్ల మైళ్ల దూరంలో ఉంది. ఇది సూర్యుడి చుట్టూ ఒక పరిభ్రమణం పూర్తిచేయడానికి 291/2 సంవత్సరాల సమయం తీసుకుంటుంది. ఈ గ్రహపు వ్యాసం74,000 మైళ్లు. అది మన భూమి వ్యాసంకన్నా 9 రెట్లు ఎక్కువ. 95 భూగోళాల ద్రవ్యరాశితో ఉండే ఈ మహా గ్రహానికి సైజుకి తగినట్లుగానే 60కి పైగా ఉపగ్రహాలు కూడా ఉన్నాయి. శని గ్రహం చుట్టూ ఈ ఉపగ్రహాలేగాక ... ఓ చిన్న గులకరాయి సైజు మొదలుకొని ఓ పెద్ద ఇల్లంత సైజు దాకా ఉండే లక్షలాది శకలాలు కూడా పరిభ్రమిస్తూ ఉన్నాయి. గిరగిరా తిరుగుతూ ఉండే ఈ శకలాలన్నీ కలసి మనకు అందమైన వలయాల్లాగా కనిపిస్తుంటాయి. శని గ్రహం చుట్టూ కనిపించే ఈ వలయాల్లోని ఖగోళ శకలాలు అడ్డంగా 1,70,500 మైళ్లదాకా వ్యాపించి ఉంటే, నిలువుగా కేవలం 10 మైళ్ల మందంతో మాత్రమే ఉన్నాయి. గతంలో ఎన్నడో శని గ్రహానికి చెందిన ఉపగ్రహాల్లో రెండు గాని, లేదాఅంతకన్నా ఎక్కువగాని పరస్పరం ఢీ కొట్టుకోవడం వల్ల ఈ శకలాలు రూపొంది ఉండవచ్చని శాస్త్రజ్ఞులు భావిస్తున్నారు.



ఇక్కడ వస్తున్న వ్యక్తి పౌండ్ నుండి బయటకు వచ్చే దారి చూపండి.

కింద ఇచ్చిన బొమ్మను రెండవ భాగం పూరించండి.



మీకు తెలుసా?



ఢాకా నగరంలో చదరపు కిలోమీటర్‌కు 44,500 జనసాంద్రత ఉంటుంది. ఈ భూమిపై అత్యంత రద్దీగా ఉండే నగరం ఢాకా



ఈజిప్టుకన్నా సూడాన్‌లో ఎక్కువ పిరమిడ్‌లు ఉన్నాయి



ఆస్తిని కాపాడుకోవడంకోసం ఎవరినైనా చంపడానికి టెక్సాస్‌లో చట్టం అనుమతిస్తుంది

గుర్తించండి

కింద ఇచ్చిన బొమ్మల పేర్లు పక్కన ఇచ్చిన గళ్లలో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి.


root	k	r	l	i	z	a	r	d	z
hike	r	n	e	k	c	i	h	c	g
nail	e	d	q	a	h	i	z	z	n
lizard	k	a	x	e	s	z	k	d	o
donkey	c	x	m	e	c	t	n	o	y
crayon	a	s	s	k	a	o	a	n	a
chicken	r	r	u	i	n	o	i	k	r
cracker	c	e	w	h	w	r	l	e	c
	k	f	o	r	x	q	u	y	d

దారి చూపండి

క్యారట్ లోపలి నుంచి గేటు బయటికి రావడానికి అక్కడ ఉన్న మూడు దారుల్లో నుండి ఏ దారిలో రావాలో దారి చూపండి.



అంకెలు కలపండి.. రంగులు వేయండి



భద్రాద్రి కొత్తగూడెం । శనివారం । ఆగస్టు । 19 । 2017 సాక్షి

సమస్యల పరిష్కారమే అజెండా



మాట్లాడుతున్న దేవి ప్రసాద్



హాజరైన సంఘ సభ్యులు, ఉద్యోగులు

- రాష్ట్రమంతటా ఒకటే హెచ్‌ఆర్‌ఏకు ప్రయత్నం
- త్వరలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీకి ఎన్నికలు
- టీఎస్ బేవరేజస్ రాష్ట్ర చైర్మన్ దేవి ప్రసాద్

కొత్తగూడెం: ఉద్యోగుల సమస్యల పరిష్కారమే అజెండాగా తెలంగాణ ఎన్జీఓ సంఘం పనిచేస్తుందని తెలంగాణ బేవరేజస్ రాష్ట్ర చైర్మన్ దేవి ప్రసాద్ అన్నారు. శుక్రవారం సాయంత్రం కొత్తగూడెంలోని అంబేడ్కర్ భవన్‌లో జరిగిన ఖమ్మ, భద్రాద్రి కొత్తగూడెం ఎన్జీఓస్ నాయకుల ఆత్మీయ సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.

తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉద్యోగులదే కీలక పాత్ర అని, అదేవిధంగా జిల్లాల పునర్విభజనలో సైతం ఎన్నో కష్టనష్టాలు పడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి చేదోడు వాదోడుగా నిలుస్తామని అన్నారు. రాష్ట్రం ఏర్పడిన తరువాత చేసిన పదో పీఆర్సీలో 43 శాతంను ప్రభుత్వం నుంచి ఇప్పించటంలో సంఘం ప్రతిపాదన ఉందని అన్నారు. అదేవిధంగా 2018 జూలైలో అమలు కాబోయే 11వ పీఆర్సీని తయారు చేయటానికి, సమయానికి అమలు అయ్యే విధంగా కృషి చేస్తామని తెలిపారు. అదేవిధంగా ప్రస్తుతం రాష్ట్రంలో ఒకో జిల్లాలో ఒకే విధంగా హెచ్‌ఆర్‌ఏ అమలవుతుందని, అలా కాకుండా అన్ని జిల్లాల్లో ఒకే విధమైన హెచ్‌ఆర్‌ఏను అమలు చేయాలని సీఎం కేసీఆర్ ఎదుట ప్రతిపాదనలను ఉంచామని అన్నారు. దేశవ్యాప్తంగా ఎదుర్కొంటున్న సీపీఎస్ రద్దుకు పార్లమెంట్‌లో చట్టం పెట్టేలా, దానికి టీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులు ఓటింగ్ వేసేలా ఒత్తిడి తీసుకొస్తామని తెలిపారు. దీనిపై ఈ నెల 23వ తేదీన హైదరాబాద్‌లో సీపీఎస్ రద్దుపై సమావేశమై కార్యచరణను రూపొందిస్తున్నట్లు తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఏడు యూనిట్లకు ఏకగ్రీవంగా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులను ఎన్నుకున్నట్లు తెలిపారు. అదేవిధంగా సెప్టెంబర్ 1 లోపు నియమనిబంధనల మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన కమిటీకు ఎన్నికలను నిర్వహించనున్నట్లు తెలిపారు

ఈ కార్యక్రమంలో టీఎన్జీఓస్ కేంద్ర సంఘం అధ్యక్షుడు కారం రవీందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి మామిళ్ల రాజేందర్‌రెడ్డి, నాయకులు పి.రామయ్య, వి.విజేత, సంగం వెంకటపుల్లయ్య, నాల్గో తరగతి జిల్లా అధ్యక్షుడు కోడి లింగయ్య, 7 యూనిట్ల నూతన అధ్యక్ష, కార్యదర్శులు, ఇతర కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పామాయిల్ తోటలను పరిశీలించిన ఆయిల్‌ఫెడ్ ఎండీ

అశ్వారావుపేట: తెలంగాణ ఆయిల్‌ఫెడ్ ఎండీ వీరబ్రహ్మయ్య అశ్వారావుపేట, దమ్మపేట మండలాల్లో శుక్రవారం పర్యటించారు. గోమూత్రం, జీవామృతంతో సాగు చేస్తున్న పామాయిల్ తోటలను పరిశీలించారు. సాగుకు అయ్యే వ్యయాన్ని రైతులను అడిగి తెలుసుకున్నారు. ఆయిల్ పాం గెలల దిగుబడికి సేంద్రియ సేద్యం ఏమేర పనిచేస్తోందో అధ్యాయనం చేశారు. ముందుగా దమ్మపేట మండలంలోని అప్పారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీని సందర్శించి అనంతరం అశ్వారావుపేట మండలం అచ్యుతాపురం సమీపంలోని ఆయిల్‌ఫాం తోటలను పరిశీలించారు. కాసాని వెంకటేశ్వరరావు తోటలో ఏర్పాటు చేసిన జీవామృతం యూనిట్‌ను సందర్శించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ దేశంలోనే అశ్వారావుపేట, దమ్మపేట మండలాల్లో అత్యధికంగా ఆయిల్ ఫాం సాగు అవుతుందని అన్నారు. ప్రస్తుతం 35వేల ఎకరాల్లో ఉన్న ఆయిల్‌ఫాం తోటలను ఏటా 10వేల ఎకరాలు చొప్పున నాలుగేళ్లపాటు మరో 10 వేల ఎకరాల్లో విస్తరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. అంతర్జాతీయ మార్కెట్‌తో సంబంధం లేకుండా రైతులకు టన్ను గెలలకు రూ.9500 మద్దతు ధర ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. ఆయన వెంట సీనియర్ మేనేజర్ సుధాకర్ రెడ్డి, డీఓ రాజశేఖర్‌రెడ్డి ఉన్నారు.



ఆయిల్‌పాం గెలను పరిశీలిస్తున్న ఎండీ వీరబ్రహ్మయ్య

రెన్యూవల్ ముగిసిన ఎంప్లాయ్‌మెంట్ కార్డుల పునరుద్ధరణ

ఖమ్మంస్పోర్ట్స్: జిల్లా ఉపాధి కల్పన శాఖ ఆధ్వర్యంలో రెన్యూవల్ ముగిసిన ఎంప్లాయ్‌మెంట్ కార్డులను తిరిగి పొందవచ్చని జిల్లా ఉపాధి కల్పన అధికారి వి.విజేత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 01–01–2001 నుంచి జూలై 2017 వరకు తేదీలు ముగిసిన కార్డులను తిరిగి రెన్యూవల్ చేస్తామని, ఈ కార్డులను జిల్లా ఉపాధి కల్పన కార్యాలయంలో రెన్యూవల్ చేసుకోవచ్చని పేర్కొన్నారు. కాగా, రెన్యూవల్ చేయించుకునేందుకు నిరుద్యోగులకు 31–12–2017 తేదీ వరకు అవకాశం ఉందని వివరించారు.

‘ఫారెస్ట్’ పరీక్షకు ఉచిత శిక్షణ

ఖమ్మంమయూరిసెంటర్: టీఎస్‌పీఎస్సీ విడుదల చేసిన ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించిన ఫారెస్ట్ బీట్ సెక్షన్, రేంజ్ ఆఫీసర్స్ పరీక్ష కోసం టీఎస్ బీసీ స్టడీ సర్కిల్లో ఉచిత శిక్షణ ఇస్తున్నామని డైరెక్టర్ శ్రీలత ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల అభ్యర్థులకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈ నెల 21వ తేదీ నుంచి 31వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని, సెప్టెంబర్ 4వ తేదీ నుంచి శిక్షణ తరగతులు ప్రారంభమవుతాయని వివరించారు. పూర్తి వివరాల కోసం 95738 59598 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

భద్రాద్రి రెండో బ్రిడ్జిపై ఆర్వీ కన్సల్టెన్సీ పర్యవేక్షణ

- జాతీయ రహదారుల ఈఈ పద్మనాభరావు

బూర్గంపాడు: గోదావరి నదిపై నిర్మిస్తున్న రెండో వారధి నిర్మాణపనుల పర్యవేక్షణకు ప్రత్యేక కన్సల్టెన్సీని నియమించినట్లు జాతీయ రహదారుల ఈఈ పద్మనాభరావు అన్నారు. శుక్రవారం ఆయన సాక్షితో మాట్లాడుతూ నిర్మాణ పనుల సాంకేతిక పర్యవేక్షణకు ఆర్వీ కన్సల్టెన్సీకి బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. ప్రస్తుతం పనులు నిర్వహిస్తున్న కాంట్రాక్ట్ సంస్థకు కొత్త సెంట్రింగ్ విధానం అమర్చే సాంకేతిక నైపుణ్య కలిగిన కార్మికులు లేరన్నారు. దీనివలనే ఫిల్లర్ ప్లంబ్‌కు రాలేదన్నారు. పనులు ఆలస్యమవుతున్న నేపథ్యంలో స్లిప్‌ఫామ్ అనే సెంట్రింగ్ విధానంతో పనులను వేగవంతం చేస్తున్నామన్నారు. ఈ విధానం అమలు చేసేందుకు కాంట్రాక్ట్ సంస్థ మెథాడాలజీ కోసం దరఖాస్తు చేసుకోగా ఆర్వీ కన్సల్టెన్సీ ముందుకు వచ్చిందన్నారు. ఆర్‌వీ కన్సల్టెన్సీ సూచన లమేరకు పీ 2 ఫిల్లర్‌ను 9 మీటర్ల ఎత్తువరకు తొలగించామన్నారు. వంతెన నిర్మాణ విషయంలో ఎక్కడా రాజీపడే ప్రసక్తే లేదన్నా రు. ఇక నుంచి కచ్చితమైన సాంకేతిక ప్రమాణాలతో వంతెన నిర్మాణ పనులను వేగవంతం చేస్తామన్నారు. ఇందులో ఎలాంటి అలసత్వం వహించినకాంట్రాక్ట్ సంస్థపై, కన్సల్టెన్సీపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

సెప్టెంబర్ 15 వరకు ఇన్‌స్పైర్ గడువు పెంపు

కొత్తగూడెంరూరల్: ఇన్‌స్పైర్ మానాక్ నామినేషన్స్ గడువు సెప్టెంబర్ 15 తేదీ వరకు పెంచినట్లు జిల్లా విద్యాశాఖధికారి ఎన్ సీహెచ్ హయగ్రీవాచార్య తెలిపారు. ఇప్పటి వరకు ఇన్‌స్పైర్ నామినేషన్స్ చేయమని పాఠశాలలు తక్షణమే పూర్తి చేయాలని, ఇది చివరి అవకాశమని తెలిపారు. సెప్టెంబర్ రెండోవారంలో జిల్లా స్థాయి సౌత్ ఇండియా సైన్స్ డ్రామా ఫెస్టివల్స్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మెయిన్ థీమ్ సైన్స్ అండ్ సొసైటీ అనే అంశంపై ఉంటుందని, సైన్స్ డ్రామా తప్పనిసరిగా గ్రీన్ ఎనర్జీ, డిజిటల్ ఇండియా, స్వచ్ఛభారత్, క్లీనింగ్ ఆఫ్ రివర్స్ అనే అంశాలపై ఉంటుందన్నారు.

పాఠశాల విద్యార్థులు తప్పనిసరిగా ఒక డ్రామా ప్రదర్శించాలని, డ్రామాలో 8 మంది కంటే తక్కువ మంది పాల్గొలన్నారు. డ్రామా 30 నిమిషాలు మాత్రమేనని, సైన్సుకు సంబంధించిన డ్రామా వివరాలు 9247296012 నంబర్‌లకు ఫోన్ చేయాలని తెలిపారు.



మాట్లాడుతున్న జిల్లా విద్యాశాఖధికారి హయగ్రీవాచార్య

మొదటి రోజు 47,643 మంది పిల్లలకు వ్యాక్సిన్

కొత్తగూడెంఅర్బన్: జిల్లాలో 17 నుంచి మీజిల్స్, రుబెల్లా వ్యాక్సిన్ ప్రారంభమైంది. తొలి రోజున జిల్లాలో వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో 47, 643 మంది పిల్లలకు వ్యాక్సిన్ ఇచ్చి, వారికి ధ్రువీకరణ పత్రాలను అందజేసినట్లు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి కె.దయానందస్వామి తెలిపారు. నెల రోజుల పాటు జరిగే కార్యక్రమంలో వివిధ కారణలతో వ్యాక్సిన్ వేయించుకోలేని పిల్లలుంటే వారి తల్లిదండ్రులు తప్పకుండా వ్యాక్సిన్‌ను వేయించాలన్నారు.

పర్మనెంట్ చేయాలని కేటీపీఎస్ కార్మికుల ధర్నా



ధర్నా చేస్తున్న దృశ్యం

పాల్వంచ: కేటీపీఎస్ నిర్మాణ కార్మికులను పర్మనెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ బీఎంఎస్ అనుబంధ తెలంగాణ రాష్ట్ర పవర్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం 5వ దశ కర్మాగారం గేటు ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు దాసరి వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి కట్టా మల్లిఖార్జున్ రావు మాట్లాడుతూ గతంలో కేటీపీఎస్ 5, 6 దశల నిర్మాణంలో పనిచేసిన వారికి నేటికీ యాజమాన్యం ఉద్యోగ, ఉపాధి అవకాశాలు చూపించక పోవడం దారుణమన్నారు. 7వ దశ నిర్మాణంలో పనిచేస్తున్న కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు. కార్యక్రమంలో జెన్‌కో ప్రెసిడెంట్ భూక్యా వెంకటేశ్వరరావు, కాంట్రాక్ట్ కార్మిక విభాగం అధ్యక్షుడు కొండపాక శ్రీనివాసరావు, యాసిన్, జయరాజ్, సీతారాములు, అన్నారపు వెంకటేశ్వర్లు, రాంబాబు, పి.శ్రీనివాసరావు, ప్రభాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.





వినాయకపురం గ్రామంలోని జల్లిపల్లి వారి బజారులో విద్యుత్ స్తంభాలు విరిగి ఊచలు బయటపడ్డాయి. తీగలు వేళాడుతూ ప్రమాదకరంగా ఉన్నాయి. ఏక్షణాన స్తంభాలు విరిగిపడతాయో నని ప్రజలు భయ పడుతున్నారు.
– అశ్వారావుపేట

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్: 9848264234

రోడ్లు.. తూట్లు



- అస్తవ్యస్తంగా గ్రామీణ రోడ్లు
- ఆందోళనలో ప్రజలు



మైబూబ్‌నగర్ - పాతబూర్గుడెం రోడ్డు

ఆనవాళ్లు కోల్పోయిన మైబూబ్‌నగర్‌లోని బీటీరోడ్డు

అన్నపురెడ్డిపల్లి:

మండలంలోని పెద్దిరెడ్డిగూడెం పంచాయతీ మైబూబ్‌నగర్ గ్రామంలో అంతర్గత రోడ్లు అధ్వానంగా తయారయ్యాయి. గోతులు, గతుకుల మయంగా మారిన అంతర్గత రోడ్లతో గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు. బూర్గుడెం, పాతబూర్గుడెం, మైబూబ్‌నగర్ ఈ మూడు గ్రామాలు కలిసి ఉంటాయి. ఈ మూడు గ్రామాల్లో సుమారు 300 కటుంబాలున్నాయి. అంతర్గత రోడ్లతోపాటు, గ్రామాలకు అనుబంధంగా ఉన్న రోడ్లు శిథిలావస్థకు చేరాయి. వాటితోపాటు జాతీయ రహదారి నుంచి మైబూబ్‌నగర్ గ్రామానికి వెళ్లే బీటీరోడ్డు ఆనవాళ్లు కోల్పోయింది. అధ్వానంగా ఉన్న రోడ్లతో రైతులు, కూలీలు, వ్యాపారులు, ఉద్యోగులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షాకాలంలో పరిస్థితి దారుణంగా ఉందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

బెండాలపాడులో: చండ్రుగొండ మండలంలోని బెండాలపాడు గ్రామంలో అంతర్గత రోడ్లు అధ్వానంగా ఉన్నాయి. బురదమయంగా మారిన రోడ్లపై కాలు పెట్టాలంటేనే జనం భయపడుతున్నారు. గోతుల్లో వర్షపునీళ్లు చేరి దుర్గంధం వెదజల్లుతున్నాయి. పంచాయతీ పాలకవర్గం సత్వర చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.




బెండాలపాడులోని అంతర్గత రోడ్డు పరిస్థితి

అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలి



అధికారులు, ప్రజాప్రతినిధులు సత్వర చర్యలు తీసుకుని మా గ్రామంలోని రోడ్లకు మరమ్మతులు చేయించాలి. రోడ్లు అధ్వానంగా ఉండడంతో మూడు గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.
– ఎస్కే హమీద్, మైబూబ్‌నగర్

పాలకవర్గం స్పందించాలి



పంచాయతీ పాలకవర్గం అధ్వానంగా ఉన్న అంతర్గత రోడ్ల దుస్థితిపై సత్వరమే స్పందించాలి. గ్రామంలో వ్యాధులు ప్రబలి జనం అనారోగ్యం పాలైతే పాలకవర్గమే బాధ్యత వహించాల్సి ఉంటుంది.
– మల్లం కృష్ణయ్య, బెండాలపాడు.



పాతబూర్గుడెంలోని అంతర్గత రోడ్డు దుస్థితి

న్యూస్‌బాక్స్

భక్తిశ్రద్ధలతో శ్రావణ పూజలు



అశ్వారావుపేటరూరల్: శ్రావణ శుక్రవారం సందర్భంగా భక్తులు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. మండల పరిధిలోని వినాయకపురం ముత్యాలమ్మ ఆలయం, కాశీ స్వర స్వామి ఆలయం, నారాయణపురం కట్టమైసమ్మ ఆలయాల్లో పూజలు చేశారు. అలాగే మహిళలు ఇళ్ల వద్ద సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించారు.

చండ్రుగొండ/అన్నపురెడ్డిపల్లి: శ్రావణమాసం పూజలు చండ్రుగొండ, అన్నపురెడ్డిపల్లి మండలాల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. శ్రావణమాసం చివరి శుక్రవారం కావడంతో ఆలయాల్లో పూజలు చేశారు.

కొనసాగిన తపాలా ఉద్యోగుల సమ్మె

అశ్వారావుపేటరూరల్: తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ తపాల ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారం కూడా కొనసాగింది. స్థానిక పోస్ట్ ఆఫీస్‌కు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఉత్తరాలను పంపిణీ చేయకుండా నిలిపివేసి తమ నిరసనను కొనసాగించారు. కార్యక్రమంలో ఏఐజీడీఎస్‌యూ(ఆలిండియా గ్రామీణ డాక్ సేవర్స్ యూనియన్) కొత్తగూడెం బ్రాంచ్ అధ్యక్షుడు సుబ్రహ్మణేశ్వరరావు, దుర్వాసరావు, ఫైజుద్దీన్, లాల్ అహ్మద్, పాశం రామారావు, యాకుబ్‌అలీ ఉన్నారు.

'ట్యాంకు ఏర్పాటు చేస్తా'

చండ్రుగొండ: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో తాగునీటి ట్యాంకు ఏర్పాటుకు యూఎన్ ఎన్ఆర్ఐ, ప్రముఖ వ్యాపారవేత్త సీహెచ్ బిందులత సుముఖత వ్యక్తం చేశారు. పాఠశాలల్లో అవసరాలను గుర్తించి సహకారం అందిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ క్రమంలోనే చండ్రుగొండలోని పాఠశాలను శుక్రవారం ఆమె సందర్శించి, ట్యాంకు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

ఎన్నికల హామీలు విస్మరించారు..

ఎస్సీ సెల్ అధ్యక్షుడు గిన్నెరపు నాగేంద్ర



మాట్లాడుతున్న నాగేంద్ర

అశ్వారావుపేటరూరల్: టీఆర్ఎస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరించిందని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు గిన్నెరపు నాగేంద్ర ఆరోపించారు. వినాయకపురంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేయాలని కోరారు. సమావేశంలో రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సున్నం నాగమణి, బొడ్డు నాగభూషణం, మొగళ్లపు చెన్నకేశవరావు, తుమ్మా రాంబాబు, బండారు శ్రీను, జ్యేష్ట సత్యనారాయణ చౌదరి, ఎస్‌కే బాజీ, సంగా ప్రసాదరావు, పూనెం వెంకటస్వామి, వీర్లాల మహేశ్వరరావుతోపాటు పలువురు పాల్గొన్నారు.

ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు వీరే: కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులుగా ఎన్నికైన వారికి శుక్రవారం నియామక పత్రాలు అందించారు. అశ్వారావుపేట అధ్యక్షుడిగా వేల్పుల నాగమహేశ్వరావు, దమ్మపేట అధ్యక్షుడిగా చీకటి వెంకయ్య, ములకలపల్లి అధ్యక్షుడిగా పిడియాల వెంకటేశ్వర్లు, అన్నపురెడ్డిపల్లి అధ్యక్షుడిగా ఇనుపనూరి జమలయ్య, చండ్రుగొండ అధ్యక్షుడిగా బుద్దాల పుల్లయ్య ఎన్నికయ్యారు.

లోకల్ వాయిస్

చప్టా సమస్య పరిష్కరించాలి



ములకలపల్లి మండలంలో చాల గ్రామాల్లోకు వెళ్లే రహదారుల మధ్యలో చప్టాలు ఉన్నాయి. భారీ వర్షాల కారణంగా చప్టాలపై సుమారు రెండు, మూడు అడుగుల ఎత్తున నీరు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. దీంతో ఆ మార్గాలగుండా ప్రయాణించే వాహనదారులు, పాఠశాలకు వెళ్లే ఉపాధ్యాయులు, విద్యార్థులు సైతం అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. శుక్రవారం కురిసిన వర్షం కారణంగా మండల పరిధిలోని చౌటిగూడెం చప్టాపై నీరు ప్రవహించడంతో విద్యార్థులు అవస్థలు పడ్డారు. వెంటనే అధికారులు ఈ సమస్యను పరిష్కరించాలి.
– నరాటి రమేష్, ములకలపల్లి

12
మన అశ్వారావుపేట
సాక్షి భద్రాద్రి కొత్తగూడెం
శనివారం | ఆగస్టు | 19 | 2017



వెండితెర



తెలుగు

జయజానకినాయక: వెంకటదుర్గ (అశ్వారావుపేట) 11.15, 2.30, 6.30, 9.30; బాలాజీ (దమ్మపేట) 11.30, 2.30, 6.30, 9.30; **ఫిదా:** శ్రీబాలాజీ (సత్తుపల్లి), 11.30, 2.30, 6.30, 9.30. **వాసుకి:** శ్రీనివాస (సత్తుపల్లి) 11.15, 2.30, 6.30, 9.30. **నేనేరాజు నేనేమంత్రి:** సాయిసుమన్ (అశ్వారావుపేట) 11.15, 2.30, 6.30, 9.30, **గౌతంనంద:** శ్రీసాయి బాలాజీ (సత్తుపల్లి), 11.30, 2.30, 6.30, 9.30, **వైశాఖం:** కృష్ణా(సత్తుపల్లి) 11.15, 2.30, 6.30, 9.30,



ఢీ అంటే.. ఢీ

వానొచ్చినా.. సాయంకాలం చినుకులు పడ్డా.. కోడె దూడలు, దున్న కుర్రల్లో రంకెలేసే ఉత్తేజం వస్తుంది.. ఇలా ఢీ అంటే ఢీ అంటూ రెండు దున్న కుర్రలు తలపడ్డాయి.. ఈ దృశ్యాన్ని అశ్వారావుపేట మండలం పేరాయిగూడెంలోని బండి సుబ్రహ్మణ్యం నగర్‌లో 'సాక్షి' తన కెమెరాలో బంధించింది. -అశ్వారావుపేట

వ్యాధుల నివారణకు టీకాలు

డీఎంఅండ్‌హెచ్‌ఓ దయానందస్వామి



పరిశీలిస్తున్న డీఎంఅండ్ హెచ్‌ఓ దయానంద స్వామి

ములకలపల్లి: మండలంలో మిజిల్స్, రూబెల్లా టీకాల నిర్వహణను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి దయానందస్వామి, అదనపు పరిశీలకులు సింగరాజు శుక్రవారం పరిశీలించారు. మండల పరిధిలోని కమలాపురం ఆశ్రమ పాఠశాల, ములకలపల్లిలోని కస్తూర్బా, సాంఘిక సంక్షమ బాలికల గురుకుల పాఠశాలను వారు తనిఖీ చేశారు. అనంతరం మాట్లాడుతూ.. పిల్లలకు టీకాలు వేయడం వల్ల కొన్ని ప్రాణాంతక వ్యాధులను నివారించ వచ్చని అన్నారు. చిన్నారులు, గర్భిణులకు రూబెల్లా వైరస్ సోకకుండా ఈ టీకాలు ఉపయోగపడతాయన్నారు. వారి వెంట స్థానిక వైద్యాధికారిని స్వాతశ్రీ, ప్రియత, హెచ్‌ఈఓ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

వ్యాక్సిన్లతో చిన్నారులకు ఆరోగ్యం

అశ్వారావుపేటరూరల్: వైద్యశాఖ ఆధ్వర్యంలో చిన్నారులకు వేస్తున్న మీజిల్స్, రుబేల్లా వ్యాక్సిన్లతో వ్యాధులు దూరమవుతాయని పీహీచ్‌సీ వైద్యులు బి.ప్రసాద్, హరిష్ అన్నారు. మండల పరిధిలోని గుమ్మడవల్లి పీహెచ్‌సీ పరిధిలోని నారాయణపురం, నారాయణపురం కాలనీ, వినాయకపురం పీహెచ్‌సీ పరిధిలోని అశ్వారావుపేట, స్థానిక ప్రైవేటు పాఠశాలల్లోని చిన్నారులకు మీజిల్స్, రుబెల్లా టీకాలు వేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ చిన్నంశెట్టి పల్లవి, దిశ కమిటీ సభ్యులు జక్కుల రాంబాబు, ఆకుల శ్రీను, సిబ్బంది పాల్గొన్నారు.

క్లుప్తంగా..

దరఖాస్తు చేసుకోండి

అశ్వారావుపేట: ట్రెకార్ ద్వారా సబ్సిడీపై రుణాలు పొందేందుకు గిరిజనులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీఓ దివి శ్రీలలిత శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మండలానికి రూ.1.47కోట్లు మంజూరయినట్లు తెలిపారు. రూ. 50వేల నుంచి రూ.10 లక్షల వరకు వివిధ రకాల యూనిట్లు ఉన్నట్లు తెలిపారు.

ఘనంగా పాపన్న జయంతి

అన్నపురెడ్డిపల్లి: సర్దార్ సార్వాయి పాపన్నగౌడ్ జయంతి వేడుకలను అన్నపురెడ్డిపల్లిలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సంఘం మండల అధ్యక్షుడు పర్సా వెంకట్ ఆధ్వర్యం పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు బొల్లంకొండ సత్యనారాయణ, పర్సా శ్రీనివాసరావు, పోతురాజు ఆదినారాయణ, రాంబాబు, పూర్ణచందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరి బైండోవర్

దమ్మపేట: సారా తయారీ, విక్రయం కేసులో దమ్మపేట మండలం వడ్లగూడెం గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులను దమ్మపేట తహసీల్దార్ భద్రకాళీ ఎదుట అశ్వారావుపేట ఎక్సైజ్ సిబ్బంది శుక్రవారం బైండోవర్ చేశారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన

దమ్మపేట: అగ్ని ప్రమాదాలు వాటి నివారణపట్ల దమ్మపేటలోని పెట్రోలు బంకుల నిర్వాహకులకు అశ్వారావుపేట ఫైర్ ఆఫీసర్ శ్రీనివాస్ శుక్రవారం అవగాహన కల్పించారు.

ఆశ్రమ పాఠశాలలో తనిఖీ

దమ్మపేట: అంకంపాలెం బాలికల ఆశ్రమ పాఠశాలను దమ్మపేట ఏటీడబ్ల్యూఓ లక్ష్మణ్‌బాబు శుక్రవారం తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు, ఆహారం పరిశీలించారు.

అంతర్గత రోడ్లకు మహర్దశ

దమ్మపేట: అపరిశుభ్రత.. అసౌకర్యాలతో కొట్టుమిట్టాడుతున్న గ్రామాల అభివృద్ధికి ఎట్టకేలకు నిధులు మంజూరయ్యాయి. ఎప్పుడెప్పుడని ఎదురు చూస్తున్న 14వ ఆర్థిక సంఘం నిధులు పంచాయతీల వారీగా ఖాతాల్లో జమయ్యాయి. దీంతో అనేక పనులకు మోక్షం లభించనుంది.

పనులు ముమ్మరం: గ్రామాల్లోని అంతర్గత రోడ్లకు మహర్దశ పట్టింది. మండలంలోని 18 గ్రామపంచాయతీలకు 14 ఆర్థిక సంఘం నిధులు రూ 1.21 కోట్లు మంజూరయ్యాయి. దమ్మపేట పంచాయతీకి మంజూరైన నిధులతో ముందుగా స్థానిక అర్బన్ కాలనీలో అంతర్గత రోడ్లకు మరమ్మతులు చేపట్టారు. వర్షాకాలంలో నడవటానికి వీల్లేకుండా ఉన్న రోడ్లన్నింటిని ఈ నిధులతో బాగుచేయిస్తున్నారు. స్థానిక అర్బన్ కాలనీలో సర్పంచ్ ఆంగోత్ బాలాజీ నాయక్, ఉపసర్పంచ్ మల్లికార్జునరావు, కార్యదర్శి వేణుగోపాల్ పనులను పర్యవేక్షిస్తున్నారు.



పనులను పర్యవేక్షిస్తున్న సర్పంచ్, ఉపసర్పంచ్‌లు

కలుసుకున్నారు.. అరుసుకున్నారు..!

మళ్లీ వీధిన పడ్డ కాంగ్రెస్ వర్గపోరు

అశ్వారావుపేట: అశ్వారావుపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులల్లో వర్గపోరు మళ్లీ బహిర్గతమైంది. ఇప్పటి వరకు వేర్వేరుగా కార్యక్రమాలు, సమావేశాలు నిర్వహించే రెండు గ్రూపుల నాయకులు ఈసారి ఒకే వేదిక గుండా పార్టీ పరువును వీధిన పడేశారని కార్యకర్తలు అసహనం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడి సమక్షంలోనే తోపులాటకు పాల్పడిన సంఘటన శుక్రవారం అశ్వారావుపేట మండలం వినాయకపురం శ్రీ చిలకలగండి ముత్యాలమ్మ అమ్మ వారి ఆలయం వద్ద జరిగింది. ఎస్సీ సెల్ మండల అధ్యక్షులకు నియామక పత్రాలు ఇచ్చేందుకు పార్టీ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సున్నం నాగమణి సమావేశం ఏర్పాటు చేశారు. ఎప్పుడు రాని మండల అధ్యక్షుడు మొగళ్లపు చెన్నకేశరావు, ఆయన అనుచరులు వచ్చి చెన్నకేశవరావు మాట్లాడుతుండగా అడ్డు తగిలారు. నాగమహేశ్వరరావుకు మండల ఎస్సీ సెల్ అధ్యక్ష పదవిని ఎలా కట్టబెట్టారని నిలదీశారు. తనకు తెలియదని చెన్నకేశవరావు సమాధానం ఇచ్చారు. అధ్యక్షుడికి తెలియకుండా పదవులు ఎలా ఇచ్చారని జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు గిన్నెరపు నాగేంద్రను ప్రశ్నించారు. సుమారు గంటపాటు జరిగిన ఈ వాగ్వాదం జరిగింది. ఒక దశలో తోపులాట జరిగింది. అనంతరం అక్కడి నుంచి వెళ్లిపోయారు.



ఘర్షణకు దిగుతున కాంగ్రెస్ కార్యకర్తలు

ఇంటర్వ్యూ

అంశం : ప్రజా ఆరోగ్యం

సీహెచ్.నిర్మలజ్యోతి
సీడీపీఓ, చంద్రుగొండ



ప్రశ్న: ప్రాజెక్ట్ పరిధిలో ఎన్ని మండలాలున్నాయి ?

జవాబు: చంద్రుగొండ, జూలూరుపాడు, అన్నపురెడ్డిపల్లి మండలాలున్నాయి.

ప్రశ్న: అంగన్‌వాడీ కేంద్రాలు ఎన్ని ఉన్నాయి ?

జవాబు: మొత్తం 160 అందులో మేయిన్ 94, మినికేంద్రాలు 66 ఉన్నాయి. ప్రాజెక్ట్ పరిధిలో గర్భిణులు – 881, చిన్నపిల్లల తల్లులు– 822, బడిఈడు పిల్లలు– 2,635 ఉన్నారు.

ప్రశ్న: ప్రభుత్వం పేదలకు అందిస్తున్న పౌష్టికాహారం పక్కదారి పడ్తుందనే ఆరోపణలున్నాయి కదా ?

జవాబు: ఆరోపణల మాట అవాస్తవం. ఎప్పటికప్పుడు కేంద్రాలను పర్యవేక్షిస్తున్నాం. అన్నం, పప్పు, పాలు, గుడ్లు, ఆకుకూరలు అందేలా చర్యలు తీసుకుంటున్నాం.

ప్రశ్న: మీ లక్ష్యం ఏమిటి ?

జవాబు: ప్రాజెక్ట్ పరిధిలో అందరు ఆరోగ్యవంతంగా ఉండాలన్నదే లక్ష్యం. ఈ దిశగా అన్ని చర్యలు తీసుకుంటున్నాం. –చంద్రుగొండ

హలో సాక్షి..

భద్రాచలం 99080 81167
భద్రాచలం టౌన్ 84668 48560
భద్రాచలం అర్బన్ 73969 49216
దుమ్ముగూడెం 81794 25970
పర్ణశాల 88971 24214
చర్ల 94407 15927

సాక్షి భద్రాద్రి కొత్తగూడెం

మన భద్రాచలం

శనివారం । ఆగస్టు । 19 । 2017





దుమ్ముగూడెం: ములకపాడు నుంచి కాటాయిగూడెం వెళ్లే రహదారిపై వర్షపు నీరు చేరడంతో రహదారిపై రాక పోకలకు నానా ఇబ్బందులు పడుతున్నాం. వర్షం పడినప్పుడల్లా కాల్వ లేకపోవడంతో ఆ నీరు ప్రధాన రహదారిపై చేరుతుంది. దీంతో వాహనాలు, పాదచారులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే నీరు నిల్వ ఉండకుండా ఏర్పాటు చేయాలి.

పంపిన వారు: కిరణ్, ములకపాడు

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్: 99080 81167

క్షేత్రస్థాయి పరిశీలన అవసరం

తూ.గోదావరి డీఎంఅండ్‌హెచ్‌ఓ చంద్రయ్య

పర్ణశాల: ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఏ మేరకు సద్వినియోగం అవుతున్నాయనే దానిపై క్షేత్ర స్థాయి పరిశీలన ద్వారానే తెలుస్తుందని ఏపీలోని తూర్పుగోదావరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ చంద్రయ్య అన్నారు. శుక్రవారం దుమ్ముగూడెం మండలంలోని పర్ణశాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. తెలంగాణలో వైద్య ఆరోగ్యశాఖ పరంగా అమలు చేస్తున్న పథకాలను ఇక్కడి వైద్యులు, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. జననీ సుఖీభవ పథకం అమలు ఎలా ఉంది, ఆస్పత్రుల్లో ప్రసవాల సేవలు ఏ తీరుగా ఉన్నాయనే దానిపై ఆయన పీహెచ్‌సీలో పరిశీలించారు. లేబర్ వార్డు, ప్రసవాల గది, వ్యాక్సినేషన్ గదులను చూశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీలో విలీనమైన మండలాల్లో వైద్య సేవలను పెంపొందించే క్రమంలో సమీపానే ఉన్న తెలంగాణలో పీహెచ్‌సీలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నట్లుగా చెప్పారు. విలీన మండలాల నుంచి అత్యవసర వైద్య సేవల కోసమని భద్రాచలం ఏరియా వైద్యశాలకు కూడా రోగులు వస్తున్నందున ఇందుకు ప్రత్యామ్నాయంగా ఏ మేరకు చర్యలు చేపట్టాలనే దానిపై ఆలోచన చేస్తున్నట్లుగా తెలిపారు. పర్ణశాల పీహెచ్‌సీ పరిశీలనలో భాగంగా తాను చూసిన అంశాలపై అక్కడ గల విజిటర్ రిజిస్టర్ నమోదు చేశారు. ఆయన వెంట చింతూరు డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ పుల్లయ్య, నెల్లిపాక సీనియర్ వైద్యులు శేషిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



నివేదికను రాస్తున్న డీఎంహెచ్‌ఓ చంద్రయ్య

వీఆర్వోల పనితీరు మెరుగు పరచుకోవాలి

జాయింట్ కలెక్టర్ రాంకిషన్

భద్రాచలం: వీఆర్వోలు తమ పనితీరు మెరుగుపర్చుకోవాలని జాయింట్ కలెక్టర్ రాంకిషన్ అన్నారు. భద్రాచలం సబ్ కలెక్టరేట్‌లో శుక్రవారం డివిజన్‌లోని భద్రాచలం, చర్ల, దుమ్ముగూడెం మండలాలకు చెందిన తహసీల్దార్లు, రెవెన్యూ సిబ్బందితో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జేసీ రాంకిషన్ మాట్లాడుతూ భూముల రికార్డులను పక్కాగా నిర్వహించటంతో వీఆర్వోల పాత్ర కీలకమన్నారు. రెవెన్యూ రికార్డులు సవ్యంగా ఉంటేనే రైతులకు న్యాయం జరుగుతుందని తెలిపారు. రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, దీనికి అనుగుణంగా రెవెన్యూ అధికారులు, సిబ్బంది తగిన రీతిలో పనిచేయాలన్నారు. భూముల వివరాలను పూర్తి స్థాయిలో కంప్యూటరీకరించాలని, గ్రామసభలు పెట్టి చనిపోయిన వ్యక్తుల భూములకు సంబంధించిన వారసులను గుర్తించాలన్నారు. వారసత్వ పట్టాలో వారసుల వివరాలు పొందుపరచాలన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఆర్డీఓ బీ శివ నారాయణరెడ్డి, భద్రాచలం, దుమ్ముగూడెం, చర్ల, మణుగూరు తహసీల్దార్లు, భద్రాచలం డివిజన్‌లోని వీఆర్వోలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జేసీ రాంకిషన్

పేద విద్యార్థినికి ఆర్థిక సాయం

భద్రాచలంటౌన్: త్రివేణి కళాశాలలో చదువుకున్న విద్యార్థినికి త్రివేణి కళాశాలలో ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులు ఆర్థిక సహాయం అందించారు. వివరాలిలా ఉన్నాయి.. భద్రాచలం పట్టణంలోని త్రివేణి కళాశాల విద్యార్థిని యాసాని జయశ్రీ మార్చి 2017లో జరిగిన ఇంటర్ పరీక్షల్లో బైపీసీ విభాగంలో 969 మార్కులు సాధించి డివిజన్‌లో మొదటి స్థానం సాధించింది. ఏపీ ఎంసెట్ రాసి కన్వీనర్ కోటాలో డాక్టర్ ఆఫ్ ఫార్మసీ సీటు సంపాదించింది. కానీ ఈ విద్యార్థినికి ఆ కోర్సును చదివే ఆర్థిక స్థోమత లేకపోవడంతో మిన్నకుండిపోయింది. ఈ విషయాన్ని తెలుసుకున్న త్రివేణి కళాశాల విద్యార్థులు తాము దాచుకున్న సొమ్ము రూ. 10 వేలు ఎమ్మెల్యే సున్నం రాజయ్య ఆ విద్యార్థినికి అందించారు. ఎవరైనా దాతలు ముందుకు వచ్చి ఆ విద్యార్థినిని ఆదుకోవాలని వారు కోరారు.

ఎంఆర్ వ్యాక్సిన్‌పై శ్రద్ధ తీసుకోవాలి

డీఎంఅండ్‌హెచ్‌ఓ దయానందస్వామి

భద్రాచలం: మీజిల్, రుబెల్లా వ్యాక్సిన్ కార్యక్రమం విజయవంతం చేసేందుకు వైద్యులు, సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని డీఎంఅండ్‌హెచ్‌ఓ దయానందస్వామి అన్నారు. శుక్రవారం భద్రాచలం పట్టణంలోని నన్నపనేని పాఠశాలలో నిర్వహిస్తున్న ఎంఆర్ వ్యాక్సిన్ శిబిరాన్ని ఆయన పరిశీలించారు. పాఠశాలలో పిల్లలకు ఎంతమందికి టీకాలు వేశారనే దానిపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూ నిర్దేశించిన లక్ష్యం మేరకు పిల్లలందరికీ టీకాలను తప్పనిసరిగా వేయాలని ఆదేశించారు. నూరుశాతం వ్యాక్సిన్ వేసేందుకు సిబ్బంది కృషి చేయాలన్నారు. వ్యాక్సిన్ వేసేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆయన వెంట హెచ్ఈఓ కృష్ణయ్య ఉన్నారు.

చర్ల: తట్టు, రుబెల్లా వ్యాధులను నియంత్రించేందుకు చేపట్టిన ఎంఆర్ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని డీఐఓ డాక్టర్ భాస్కర్ నాయక్ శుక్రవారం పరిశీలించారు. మండలంలో జరుగుతున్న ఎంఆర్ వ్యాక్సినేషన్‌ను పరిశీలించేందుకు వచ్చిన ఆయన స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో వ్యాక్సిన్‌ను పరిశీలించారు. ఈయన వెంట చర్ల ప్రభుత్వ వైద్యశాల వైద్యాధికారి డాక్టర్ జానకిరాం, వైద్య సిబ్బంది ఉన్నారు.

పర్ణశాల: దుమ్ముగూడెం మండలంలో కొనసాగుతున్న ఎమ్మార్ వ్యాక్సినేషన్‌ను శుక్రవారం జిల్లా డీఎంఅండ్‌హెచ్‌ఓ దయానందస్వామి పరిశీలించారు. పర్ణశాల ప్రభుత్వ వైద్యశాల పరిధిలోని చిననల్లబల్లిలో అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహిస్తున్న వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని పరిశీలించారు.



శిబిరాన్ని పరిశీలిస్తున్న డీఐఓ భాస్కర్ నాయక్

న్యూస్‌బాక్స్

జీఓను రద్దు చేయాలని సీఎంకు లేఖ

భద్రాచలంటౌన్: జీఓ నంబర్ 54ను రద్దు చేయాలని ముఖ్యమంత్రి కేసీఆర్‌కు లేఖ రాసినట్లు గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర కన్వీనర్ సోంది వీరయ్య తెలిపారు. శుక్రవారం భద్రాచలం పట్టణంలో సోడి శ్రీను అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గిరిజనుల పోరాటాల ఫలితంగా, బీడీ శర్మ విశ్రాంత ఐఏఎస్ లాంటి మహానుభావుల కృషితో 1996లో 'పెసా' చట్టం వచ్చిందని, రాష్ట్ర ప్రభుత్వం పెసా చట్టం అమలు బాధ్యతను గిరిజన సంక్షేమ శాఖకు అప్పగించిందని, వారు పెసా చట్టానికి విరుద్ధంగా జీఓ నంబర్ 54ను తయారు చేశారని వాపోయారు. ఇది రాజ్యాంగ విరుద్ధమని దీనికి నిరసనగా ఈ నెల 21నుంచి భద్రాచలం ఐటీడీఏ ఎదుట దీక్షలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సోడి చలపతి, గడ్డం వెంకన్న బాబు, గుగ్గిల నవీన్, సడియం శివ, కొర్సా నాగరాజు పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన ఆర్‌ఐ గణేష్

భద్రాచలంటౌన్: భద్రాచలం తహసీల్దార్ కార్యాలయంలో ఆర్ఐగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న మోహన్‌రావు బదిలీపై కొత్తగూడెం ఆర్డీఓ కార్యాలయానికి వెళ్లారు. ఆయన స్థానంలో దుమ్ముగూడెం ఆర్ఐ పనిచేస్తున్న గణేష్‌ను నియమించారు. కాగా గణేష్ ఆర్ఐగా భద్రాచలం తహసీల్దార్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధుల పట్ల అంకితభావంతో పనిచేస్తానని, ప్రజలు తమకు కావాల్సిన సర్టిఫికెట్ల కోసం దళారులను ఆశ్రయించవద్దని తెలిపారు.

మంత్రి సమక్షంలో టీఆర్‌ఎస్‌లో చేరిన ఎస్ఎంసీ చైర్మన్

దుమ్ముగూడెం: మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమక్షంలో మండలంలోని నర్సాపురం జెడ్పీ ఉన్నత పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్ బత్తుల శోభన్ హైదరాబాద్‌లో టీఆర్ఎస్‌లో శుక్రవారం చేరారు. మండలంలోని గంగోలుకు చెందిన శోభన్ కొన్నేళ్లుగా సీపీఎంలో పలు సంఘాలలో పనిచేస్తూ కీలక నాయకునిగా పేరు పొందాడు.అనంతరం ఎస్ఎంసీ చైర్మన్‌గా ఎన్నికయ్యారు. ఆయనతో పాటు గంగోలుకు చెందిన పలువురు టీఆర్ఎస్‌లో చేరారు. వారి వెంట మండల టీఆర్ఎస్ అధ్యక్షుడు తోటమళ్ల సుధాకర్, సర్పంచులు కణితి రాముడు, కణితి సమ్మయ్య ఉన్నారు.

లోకల్ వాయిస్

మరుగుదొడ్ల బిల్లులు చెల్లించాలి



చర్ల: స్వచ్ఛ భారత్ మిషన్ పథకంలో భాగంగా మరుగుదొడ్డి నిర్మాణం చేసుకొని మూడు నెలలుగా బిల్లు కోసం తిరుగుతున్నా. మరుగుదొడ్డి నిర్మించుకోకుంటే రేషన్ కార్డును రద్దు చేస్తామంటూ అధికారులు బెదిరించడంతో ఇంటి నిర్మాణం కూడా ఆపేసి రేషన్‌కార్డు ఎక్కడ రద్దవుతుందోనని రూ.14 వేలు అప్పు చేసి మరీ మరుగుదొడ్డి నిర్మించుకున్నా. నిర్మాణం పూర్తి చేసి మూడు నెలలుగా బిల్లు కోసం పంచాయతీ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా. మరుగుదొడ్డి బిల్లు ఇప్పిస్తే చేసిన అప్పు తీర్చుకుంటా. వెంటనే అధికారులు మరుగుదొడ్డి బిల్లు ఇప్పించాలి

–కొర్సా వెంకటేశ్వర్లు, సత్యనారాయణపురం

బస్సు సర్వీసును ఏర్పాటు చేయాలి



చర్ల నుంచి రాజమండ్రి సర్వీస్‌ను దుమ్ముగూడెం మీదుగా నడపాలి. దుమ్ముగూడెం నుంచి రాజమండ్రి వెళ్లే ప్రయాణికులు అధికంగా ఉన్నారు. గతంలో ఉదయం , సాయంత్రం దుమ్ముగూడెం నుంచి రాజమండ్రి బస్ సర్వీసులు నడిచేవి, కొంత కాలంగా ఈ సర్వీసులను ఆర్టీసీ అధికారులు నిలిపివేశారు. ప్రస్తుతం చర్ల –రాజమండ్రి సర్వీసును ఏర్పాటు చేశారు. ఆ సర్వీసుకు దుమ్ముగూడెం స్టేజి ఏర్పాటు చేస్తే ఇక్కడి ప్రయాణికులు కూడా నేరుగా రాజమండ్రి వెళ్లే అవకాశం ఉంటుంది.

–శ్రీనివాస్, దుమ్ముగూడెం

వెండితెర



ఫిదా
ఏషియన్ ఉదయభాస్కర్
11.00, 2.30, 6.00, 9.00.

నేనే రాజు.. నేనే మంత్రి
విజయభాస్కర్
11.00, 2.00, 6.00, 9.00.

లై
గోపాలకృష్ణ
11.00, 2.00, 6.00, 9.00.

రహదారా.. తటాకమా..!



మండల కేంద్రంలో ప్రధాన రహదారి వర్షపు నీటి ప్రవాహంతో వాగును తలపిస్తోంది. చర్లలోని తహసీల్దార్ కార్యాలయం సెంటర్ నుంచి గాంధీబొమ్మ సెంటర్ వరకు ఉన్న రహదారి అసలే గుంతలమయమమై ఉండగా శుక్రవారం కురిసిన వర్షానికి తటాకంగా మారింది.

–చర్ల

ఆబ్కారీ అధికారుల దాడులు

భద్రాచలంటౌన్: భద్రాచలం పట్టణంలో ప్రొహిబీషన్, ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సారా స్థావరాలపై దాడులు నిర్వహించినట్లు ఎక్సైజ్ సీఐ ఎల్ జయశ్రీ ఓ ప్రకటనలో శుక్రవారం తెలిపారు. పట్టణంలోని ఆదర్శ నగర్, అశోక్ నగర్, రెవెన్యూ కాలనీ, జగదీష్ కాలనీ, చప్టా దిగువ, శిల్పి నగర్, కొర్రాజుల గుట్ట, రాజుపేట, ఏఎంసీ కాలనీ, మార్కెట్ ఏరియాల్లో దాడులు చేసి నాటు సారా అమ్ముతున్న ఆరుగురిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి 26 లీటర్ల సారాను స్వాధీనం చేసుకుని వారి కోర్టుకు రిమాండ్ చేసినట్లు తెలిపారు.

సమస్యలపై ఎమ్మెల్సీ బాలసానికి వినతి

చర్ల: మండల కేంద్రంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరుతూ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీ నారాయణకు స్థానిక టీఆర్ఎస్ నాయకులు వినతిపత్రాన్ని అందజేశారు. వాజేడులో శుక్రవారం జరిగిన మండల సమీక్ష సమావేశానికి హాజరైన ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీ నారాయణను కలిసిన స్థానిక టీఆర్ఎస్ నేతలు పున్నం రామకృష్ణ, బండి వేణు, రంగు నర్సింహారావు చర్లలోని తహసీలాదర్ కార్యాలయం సెంటర్ నుంచి గాంధీబొమ్మ సెంటర్ వరకూ అధ్వానంగా ఉన్న రహదారి అభివృద్ధికి, శ్మశాన వాటిక రహదారి అభివృద్ధికి, చర్లలో మురుగు కాల్వల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలంటూ కోరుతూ వినతి పత్రం అందజేశారు.

కనకదుర్గమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

దుమ్ముగూడెం: శ్రావణ మాసపు ఆఖరి శుక్రవారం సందర్భంగా కనకదుర్గమ్మ ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మండలంలో లక్ష్మీ నగరం అభయాంజనేయ స్వామి ఆలయంలో ఉన్న కనక దుర్గమ్మ ఆలయంలో, నడికుడి కనకదుర్గమ్మ ఆలయం, బండిరేవు తదితర గ్రామాలలోని వివిధ ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు అభిషేకాలు, కుంకుమార్చనలు, సాముహిక అర్చనలు, గోత్రనామార్చనలు తదితర పూజా కార్యక్రమాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ వేడుకలో వాక్‌చర్ల లక్ష్మీ, పిలకా శ్యామలాదేవి, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ముమ్మరంగా సాగిన వరదనీటి మళ్లింపు పనులు

చర్ల: మండల కేంద్రమైన చర్లలో వరదనీటి మళ్లింపుకు కాల్వలు తీసే పనులు శుక్రవారం వేగంతం చేశారు. ఉదయం నుంచి ఎడతెరిపి లేకుండా బారీ వర్షం కురుస్తుండగా రోడ్లు, ఇళ్ల మధ్యలో వరదనీరు నిలుస్తుండడంతో పంచాయితీ సిబ్బంది వాటిని దిగువ ప్రాంతాలకు మళ్లించేందుకు పెద్ద ఎత్తున కాలువలు తీశారు. పనులను పంచాయతీ ఈఓ ఆధిత్య పర్యవేక్షించారు.

ఎంపీడీఓపై ప్రజాప్రతినిధుల ఆగ్రహం

మండల పరిషత్‌లో తేలని లెక్క
జెడ్పీకి చేరిన భద్రాద్రి పంచాయితీ
విచారణ జరిపించాలంటూ సీఈఓకు వినతి



ఫిర్యాదు చేసిన ప్రజాప్రతినిధులు

భద్రాచలం: భద్రాచలం మండల పరిషత్‌లో నిధుల ఖర్చుల లెక్క చెప్పకపోవటంపై ఎంపీటీసీ సభ్యులు తీవ్రంగా మండిపడుతున్నారు. ఎంపీడీఓ వైఖరిపై ఆగ్రహంతో ఉన్న ఎంపీటీసీ సభ్యుల్లోని కొంతమంది నిధుల వ్యయంపై సమగ్ర విచారణ జరిపించాలని కోరుతూ జెడ్పీ సీఈఓకు శుక్రవారం వినతి పత్రాన్ని అందజేశారు. భద్రాచలం మండల పరిషత్‌లో ఎంపీడీఓ, ఎంపీటీసీ సభ్యుల మధ్య కొన్ని రోజులుగా సాగుతున్న పంచాయితీ తాజా పరిణామాలతో మరింత రాజుకున్నట్లయింతో మండల పరిషత్ పాలక మండలి ఏర్పాటు నాటి నుంచి ఇప్పటి వరకూ చేసిన పనులకు ఎంత మేర నిధులు ఖర్చు చేశారనే దానిపై లెక్క చెప్పాలంటూ ఇటీవల జరిగిన సర్వసభ్య సమావేశంలో ఎంపీటీసీ సభ్యులంతా ఎంపీడీఓను నిలదీశారు. ఈ నెల 5 నాటికి నిధుల ఖర్చు లెక్క చెబుతానని ఎంపీడీఓ రమాదేవి సర్వసభ్య సమావేశంలో హామీ ఇచ్చినప్పటికీ, నేటి వరకూ ఎటువంటి స్పష్టత ఇవ్వకపోవటంపై ఎంపీటీసీ సభ్యులంతా ఆగ్రహంతో రగిలిపోతున్నారు. ఎంపీడీఓ తీరుపై ఎంపీపీతో పాటు, మెజారిటీ ఎంపీటీసీ సభ్యులంతా అసంతృప్తితోనే ఉన్నారు. ఈ నేపథ్యంలోనే ఎంపీటీసీలు బాణోత్ రాముడు, అనూరాధ, చుక్కమ్మ, కమల జెడ్పీ సీఈఓను కలిసి ఇక్కడ జరుగుతున్న వ్యవహారాలపై వివరించారు. మండల పరిషత్ బడ్జెట్‌లో జరుగుతున్న అవకతవకలపై సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. నిధుల వ్యయం వంటి అంశాలపై ఎంపీడీఓకు ఎన్ని సార్లు అడిగినప్పటికీ ప్రజా ప్రతినిధులమైన మమ్మల్ని ఏమాత్రం పట్టించుకోవటం లేదని ఆ వినతి పత్రంలో పేర్కొన్నారు. సభ్యుల తీర్మాణం లేకుండానే ఎంపీడీఓ, ఎంపీపీలు కలసి నిధులు దుర్వినియోగం చేస్తున్నారని, దీనిపై తమకు ఉన్న అనుమానాలను నివృత్తి చేసేందుకు తక్షణమే సమగ్ర విచారణ జరిపించాలని కోరారు.

సాయి మందిరంలో ప్రత్యేక పూజలు



చంద్రరావు కుటుంబ సభ్యులను సత్కరిస్తున్న సూర్యం

భద్రాచలం: పట్టణంలోని కాలేజీ సెంటర్‌లోని శ్రీ షిర్డీ సాయి బాబా వారి ఆలయంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. బాబా వారికి భక్తులచే సాముహిక పూజలు చేయించారు. ఉదయం బాబాకు వివిధ రకాల, పుష్పాలు, సుగంధ ద్రవ్యాలతో అభిషేకం జరిపించారు. సాయి బాబా వారిని దర్శించుకున్న పలువురు భక్తులు పూజలు నిర్వహించి, మొక్కులను సమర్పించుకున్నారు. చెక్కా సుభాష్ చంద్రబోష్, వనం ముత్యాలు, బొల్లు నాగభూషణం, భూక్యా రంగాతో పాటు పలువురు భక్తులు రూ.65 వేల విరాళాలను ఆలయ కమిటీ అధ్యక్షులు మాగంటి సూర్యంకు అందజేశారు. ఈ సందర్భంగా వారికి బాబా వారి ప్రసాదాలను అందజేశారు. అదే విధంగా బాబా వారి ఆలయాభివృద్ధికి సహకరిస్తున్న పట్టణానికి చెందిన బొడ్డు చంద్రరావు కుటుంబ సభ్యులు ఆలయాన్ని దర్శించుకున్న నేపథ్యంలో వారికి ఆలయ కమిటీ చైర్మన్ మాగంటి సూర్యం శాలువతో ఘనంగా సత్కరించారు.

‘సమస్యల పరిష్కారినికి ఐక్య ఉద్యమాలు చేయాలి’

భద్రాచలం: సామాజిక సమస్యల పరిష్కారం ప్రజా సంఘాలన్నీ ఏకమై ఐక్య ఉద్యమాలను చేయాలని సామాజిక, ప్రజా సంఘాల ఐక్యవేదిక జిల్లా నాయకులు మచ్చా వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం భద్రాచలంలోని శుభం పంక్షన్ హాల్లో జరిగిన టీ మాస్ సన్నాహక సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సదస్సులో వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

అల్లూరి సీతారామరాజు విగ్రహావిష్కరణ



విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

చర్ల: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో శ్రీ సీతారామా ఆయిల్ ట్రేడర్స్ మరియు భారత్ పెట్రోలియం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అల్లూరి సీతారామ రాజు విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శ్రీ సీతారామా ఆయిల్ ట్రేడర్స్ మేనేజింగ్ డైరెక్టర్ ఏరుకొండ హరికిషన్‌రావు, సర్పంచ్ పున్నం జ్యోతిర్మయి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీవీకే రావు, కృష్ణారావు, ఆంజనేయులు, బీవీఎస్ఎల్ నర్సింహారావు పాల్గొన్నారు

సంక్షిప్తం

నేడు కనకదుర్గ ఆలయంలో వేలం

భద్రాచలంటౌన్: పట్టణంలోని ఆర్టీసీ ఇన్‌గేట్ వద్ద వేంచేసి ఉన్న శ్రీ కనకదుర్గ ఆలయంలో శనివారం అమ్మవారికి భక్తులు సమర్పించిన వస్తువులు బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు ఆలయ కార్యానిర్వహణాధికారి తిరుపతిరావు ఓ ప్రకటనలో శుక్రవారం తెలిపారు. ఉదయం 10 గంటలకు బహిరంగ వేలం నిర్వహిస్తామని, ఆసక్తి కలిగిన వారు ఈ వేలంలో పాల్గొనాల్సిందిగా ఆయన కోరారు.

వర్షంతో వెలవెలబోయిన సంత

పర్ణశాల: శుక్రవారం ఉదయం నుంచి కురుస్తున్న భారీ వర్షంతో చిననల్లబల్లిలో నిర్వహించిన వారపు సంత జనం లేక వెలవెలబోయిం ది. అయితే శుక్రవారం ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం సంతకు వచ్చే వారికి అడ్డంకిగా మారడంతో జనం లేక ఇక్కడి సంత వెలవెలబోయింది.

సంక్షేమ పథకాల అమలులో ప్రభుత్వం విఫలం

దుమ్ముగూడెం: అర్హులకు అందించాల్సిన సంక్షేమ ఫలాలు అందించడంలో రాష్ట్ర పభుత్వం అమలులో విఫలమైందని సీపీఎం మండల కార్యదర్శి సరియం కోటేశ్వరరావు ఆరోపించారు. మండలంలో ములకపాడు సీపీఎం కార్యాలయంలో శుక్రవారం ఆ పార్టీ ముఖ్య కార్యకరల్త సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో నాయకుల కొర్సా చిలకమ్మ ,మర్మం నాగరాజు, కంగాల రాంబాబు, మర్మం సుజాత,కొమరం చంటి తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

హేమంతిని



అంశం : సంఘాల ఆవశ్యకత

ఐకేపీ ఏపీఎం, దుమ్ముగూడెం

ప్రశ్న: మండలంలో మండల మహిళా సమాఖ్య పనితీరు ఏవిధంగా ఉంది?

జవాబు: మండల మంహిళా సమాఖ్య సభ్యులు సమన్వయంగా పనిచేస్తున్నారు. మహిళలకు ఆర్థికాభివృద్ధిపై చైతన్య వంతులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నారు. వారి పనితీరు బావుంది.

ప్రశ్న: స్వయం సహాయక సంఘాల బలోపేతానికి ఏ విధమైన చర్యలు తీసుకుంటున్నారు?

జవాబు: ఆగిపోయిన స్వయం సహాయక సంఘాలను గుర్తించి, సమాఖ్య ఆవశ్యకతపై మహిళలకు అవగాహన కల్పించి డిపాల్టు గ్రూపులు తిరగి నడిచే విదంగా సబ్బంది ద్వారా మహిళలను చైతన్యం చేస్తున్నాం.

ప్రశ్న: సెల్ప్ హెల్ప్ గ్రూపుల ద్వారా మహిళా సాధికారత సాధిస్తున్నారా ?

జవాబు: తప్పకుండా ఇప్పటికే మహిళలో ఆర్థికాభివృద్ధిపై అవగాహన ఏర్పడింది. దీంతో మహిళా సాధికారిత సాధిస్తున్నారు.

ప్రశ్న: సిబ్బంది పనితీరు ఏ విధంగా ఉంది?

జవాబు: సిబ్బంది పనితీరు బావుంది. కార్యాలయంలో సిబ్బంది కొరత ఉన్నప్పటికీ ఉన్న సిబ్బంది అంతా కలసికట్టుగా ఒక కమిటీగా ఏర్పడి స్వయం సహాయక సంఘాల పనితీరు మెరుగు పరచడంలో చక్కటి సేవలందిస్తున్నారు.

– దుమ్ముగూడెం



శిథిలావస్థలో చింతిర్యాల ప్రాథమిక పాఠశాల

అశ్వాపురం: చింతిర్యాల, చింతిర్యాలగూడెం ప్రాథమిక పాఠశాలల భవనాలు శిథిలావస్థకు చేరుకున్నాయి. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, భయాందోళన చెందుతున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులకు విన్నవించినా పట్టించుకోవడం లేదు. ఉన్నతాధికారులు స్పందించి పాఠశాలలకు నూతన భవనాలు మంజూరు చేయాలి.

పంపినవారు...
ఎన్నా అశోక్‌కుమార్, చింతిర్యాల

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్: 9492959511

ప్రతిఒక్కరూ బాధ్యతగా
మొక్కలు నాటాలి

అశ్వాపురం: ప్రతిఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని భారజల బోర్డు చైర్మన్ అండ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఏఎన్.వర్మ అన్నారు. మండల కేంద్రంలోని గౌతమీనగర్ కాలనీలో శుక్రవారం ఆయన హరితహారం కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. జీఎం జితేంద్ర శ్రీవాత్సవ, అధికారులతో కలిసి కాలనీలోని అతిథిగృహం, లక్ష్మీగణపతి ఆలయం ఎదుట ఆయన మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వర్మ మాట్లాడారు. మొక్కలు పర్యావరణ పరిరక్షణకు, ఆరోగ్యకరమైన వాతావరణానికి దోహదం చేస్తాయన్నారు.

కార్యక్రమంలో భారజల బోర్డు అడిషినల్ చైర్మన్ అండ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ సి.శేషసాయి, కర్మాగారం డీజీఎంలు అరుణ్‌బోస్, సంజీవ్‌గౌర్, సీఏఓ అంజనీకుమార్, ఏడీఎంఓ నవీన్‌కుమార్ ఇతర అధికారులు పాల్గొన్నారు. అదేవిధంగా గౌతమీనగర్ కాలనీలోని అతిథి గృహంలోని భారతీయ అణు భౌతిక శాస్త్రవేత్త హోమీ జహంగీర్ బాబా విగ్రహానికి వర్మ, సి.శేషసాయి, జీఎం, అధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అణుశక్తి రంగానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు.



మొక్క నాటుతున్న వర్మ

రెవెన్యూ సేవలను వేగవంతం చేయాలి

జిల్లా జాయింట్ కలెక్టర్ రాంకిషన్

బూర్గంపాడు: రెవెన్యూపరంగా ప్రజలకు విస్తృతమైన సేవలను అందించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ రాంకిషన్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. స్థానిక తహసీల్‌లో శుక్రవారం గ్రామ, మండల, డివిజనల్ రెవెన్యూ అధికారులతో సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ... గ్రామసభల్లో వారసత్వ హక్కుల కోసం వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. భద్రాచలం ఆర్డీఓ శివ నారాయణరెడ్డి, తహసీల్దార్ కేవీ శ్రీనివాసరావు, డిప్యూటీ తహసీల్దార్ భరణీబాబు,ఆర్ఐ రాంబాబు, వీఆర్ఓలు పాల్గొన్నారు.

పాఠశాలలో ఎంఆర్ వ్యాక్సిన్ పంపిణీ

మణుగూరురూరల్: రామానుజవరం పంచాయతీలోని కొండాయిగూడెం ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం ఎంఆర్ వ్యాక్సిన్‌ను పంపిణీ చేశారు. విద్యార్థులకు ప్రాణాంతక వ్యాధులు రాకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఎంఆర్ వ్యాక్సిన్‌ను అందించడం జరిగిందని హెచ్‌ఎం రామారావు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వరలక్ష్మి, దేవీలాల్, హెల్త్ అసిస్టెంట్లు శ్రావణి, నర్సింహులు పాల్గొన్నారు.

వ్యాక్సిన్‌తో వ్యాధులు దూరం



మినీగురుకులంలో వ్యాక్సిన్లు వేస్తున్న వైద్యాధికారులు

పినపాక: తట్టు, రుబెల్లా వ్యాధులను వ్యాక్సిన్‌లు వేయించడం ద్వారా దూరం చేయవచ్చని పినపాక వైద్యాధికారులు సుధీర్‌నాయక్, శ్రీధర్ అన్నారు. శుక్రవారం ఐలాపురంలోని మినీగురుకులంలో, సీతంపేట ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్లు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అంటువ్యాధులను వ్యాక్సిన్ల ద్వారా అరికట్టవచ్చని తెలిపారు. కార్యక్రమంలో మినీగురుకులం హెచ్‌ఎంలు కె.సుబ్బలక్ష్మి, సంతోష్‌కుమార్, వైద్యసిబ్బంది ధనలక్ష్మి, వెంకట్, వీరవస్వామి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

కరకగూడెంలో.. తట్టు రుబెల్లా వ్యాధుల నివారణకు శుక్రవారం కరకగూడెంలో వైద్యశాఖ ఆధ్వర్యంలో వ్యాక్సిన్‌లు వేశారు. కార్యక్రమంలో వైద్యశాఖ ఇన్‌చార్జ్ గొంది వెంకటేశ్వర్లు, ఎస్: రాజ్‌కుమార్‌లు పాల్గొన్నారు.

పిల్లలకు ఎంఆర్ వాక్సిన్ వేయించండి

గుండాల: 9 నెలల నుంచి 15 సంవవత్సరాలలోపు పిల్లలకు రుబెల్లా వ్యాక్సిన్ వేయించాలని పీఓడీటీటీ చిన్ని కృష్ణ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం వాక్సిన్ కార్యక్రమాన్ని ఆయన సందర్శించారు. ఆయన మాట్లాడుతూ... ఈ వాక్సిన్ కార్యక్రమం ఈనెల 25 వరకు ఉంటుందన్నారు. ఇప్పటి వరకు గుండాల పీహెచ్‌సీ పరిధిలో 1423 మందికి, ఆళ్లపల్లి పీహెచ్‌సీ పరిధిలో1480 మంది పిల్లలకు వ్యాక్సిన్లు వేసినట్లు చెప్పారు. గుండాల, ఆళ్లపల్లి మండలాల్లో హైస్కూళ్లతో పాటు, అంగన్‌వాడీ, ప్రాథమిక పాఠశాలల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యాధికారులు సుకుమార్, నాగశశి, నాగమణి, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

న్యూస్‌బాక్స్

పీవీకాలనీ రోడ్డు పరిశీలన

మణుగూరుటౌన్: పూర్తిగా ధ్వంసమైన పీవీకాలనీ బీటీరోడ్డును శుక్రవారం స్థానిక టీఆర్ఎస్ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా మండల, పట్టణ అధ్యక్షులు ముత్యం బాబు, వలసాల వెంకటరమారావులు మాట్లాడుతూ.. రోడ్డు మరమ్మతులకు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రత్యేక నిధులతో రూ.15లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు. వర్షాలు తగ్గిన వెంటనే పనులు ప్రారంభించడం జరుగుతుందన్నారు.

పిల్లలకు వ్యాక్సినేషన్ తప్పనిసరి



వ్యాక్సినేషన్ చేయిస్తున్న ప్రిన్సిపాల్

బూర్గంపాడు: 15ఏళ్ల లోపు పిల్లలందరికీ మీజిల్స్ రుబెల్లా వ్యాక్సినేషన్ తప్పనిసరి అని మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపాల్ రహమ్మద్ బేగం అన్నారు. పాఠశాలలోని 86మంది పిల్లలకు శుక్రవారం వ్యాక్సినేషన్ చేయించారు. కార్యక్రమంలో ఏఎన్ఎమ్ రాజేశ్వరి, ఆశవర్కర్లు తోకల రత్నకుమారి, నాగమణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తపాలా ఉద్యోగుల నిరవధిక సమ్మె

అశ్వాపురం: మండలంలోని గ్రామీణ తపాలా ఉద్యోగులు తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం నుంచి నిరవధిక సమ్మె చేపట్టారు. మండల కేంద్రంలోని గౌతమీనగర్‌కాలనీ, నెల్లిపాక బంజరలోని పోస్టాఫీస్‌ల్లో పని చేస్తున్న ఉద్యోగులు ఆయా పోస్టాఫీస్‌ల ఎదుట ధర్నా చేపట్టి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ.. తపాలా ఉద్యోగులకు వేతనాలు పెంచి పర్మినెంట్ చేయాలన్నారు. కార్యక్రమంలో ఉద్యోగులు ఐ.ఆనంద్, జగన్నాథం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

టీఆర్ఎస్ బలోపేతానికి కృషి చేయాలి

మణుగూరు: టీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కార్యకర్తలందరూ సైనికుల్లా పనిచేయాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకులు సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజా సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సూరపాక విజయనిర్మల, డైరెక్టర్లు వట్టం రాంబాబు, సొసైటీ ఉపాధ్యక్షుడు కుర్రి నాగేశ్వరరావు, మండల, పట్టణ అధ్యక్షులు ముత్యం బాబు, వలసాల వెంకటరామారావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే పాయం

లోకల్ వాయిస్

కరెంటు సమస్య తీవ్రంగా ఉంది...



ఆళ్లపల్లి: మా గ్రామంలో నిత్యం కరెంటు పోతోంది. ముఖ్యంగా రాత్రివేళల్లో అస్సలు కరెంటు ఉండడం లేదు. అంతర్గత రోడ్లు అధ్వానంగా ఉండడంతో బయటకు రాలేకపోతున్నాం. విషపురుగులు వస్తున్నాయి. దోమలబెడద కూడా ఎక్కువైంది. అధికారులు చర్యలు తీసుకోవాలి.

–ఇర్ప సాంబారావు ,రాయిగూడెం

మంచినీటి సమస్యను పరిష్కరించాలి...




మా గ్రామంలో మంచినీటి సమస్య తీవ్రంగా ఉంది. చేతి పంపులు పనిచేయడం లేదు. నల్లాలు ఏర్పాటు చేసినా నీళ్లు రావడం లేదు. వర్షాకాలంలో కలుషిత నీళ్లు తాగుతున్నాం. గ్రామంలో మౌలిక వసతులు కల్పించాలి.

– వజ్జ పెద్దిరాజు, తీగలంచ

మన పినపాక
సాక్షి భద్రాద్రి కొత్తగూడెం
శనివారం | ఆగస్టు | 19 | 2017

వెండితెర



జయ జానకి నాయక : శ్రీసత్యభాస్కర పిక్చర్ ప్యాలెస్ (బండారుగూడెం), లై: శివం (సారపాక) బూర్గంపాడు, ఫిదా: సీతారామ థియేటర్

కాంట్రాక్ట్ కార్మికుల హర్షం

మణుగూరు: సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు జీఓ ప్రకారం రోజుకు రూ.359 పెంపు పట్ల జేఏసీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం పీవీకాలనీ రామాలయంలో జరిగిన అడ్డా సమావేశంలో జేఏసీ నాయకులు ఎస్డీ నాజర్‌పాషా(ఇఫ్టూ) బండి రాజేష్(సీఐటీయూ)లు మాట్లాడారు. జనవరి నుంచి పాత బకాయిలు కూడా ఇప్పించాలని కోరారు. కార్మికులు చంద్రమౌళి, మంగయ్య, లక్ష్మణ్, నర్సయ్య, భద్రయ్య, శ్రీను, పార్వతమ్మ, మునెమ్మ, ఇమామ్, ఉపేంద్ర పాల్గొన్నారు.



ఆంజనేయ మందిరంలో వ్రతంలో పాల్గొన్న మహిళలు

సామూహిక వరలక్ష్మీ వ్రతం

బూర్గంపాడు: సారపాకలోని సాకేతపురి ఆంజనేయస్వామి మందిరం వద్ద శ్రావణ శుక్రవారం సందర్భంగా సామూహిక వరలక్ష్మీ వ్రతాలను నిర్వహించారు. వందలాదిమంది మహిళలు ఈ సామూహిక వరలక్ష్మీ వ్రతాల్లో పాల్గొన్నారు. అనంతరం ఆంజనేయస్వామి మందిరంలో ప్రత్యేకపూజలు చేశారు. భక్తులందరికీ ఆలయకమిటి సమారాధన కార్యక్రమం నిర్వహించారు.

Zone Guide

ట్రైకార్ రుణాలకు దరఖాస్తుల ఆహ్వానం

అశ్వాపురం: మండలంలో అర్హులైన గిరిజనుల నుంచి ట్రైకార్ రుణాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎంపీడీఓ జీ.శ్రీదేవి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలానికి 2017-18 సంవత్సరానికి గాను 64 యూనిట్లు మంజూరయ్యాయన్నారు. ఆదాయ ధ్రువీకరణ పత్రంతో ఆన్‌లైన్‌లో ఓబీఎంఎంఎస్ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

20న సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు

అశ్వాపురం: ఈ నెల 20న మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయ తృతీయ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వాహకుడు కొర్రపాటి వీరసింహా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఎస్‌ఎల్‌పీ ప్రమోషన్ పత్రాల విడుదల

మణుగూరు: ఎస్‌ఎల్‌పీ ప్రమోషన్ పత్రాలను ఏరియా జీఎం సీహెచ్ నర్సింహారావు శుక్రవారం కార్మికులకు అందజేశారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ.. జేబీసీసీఐలో జరిగిన ఒప్పందం ప్రకారం ఈ సంవత్సరం సర్వీస్ లింక్డ్ ప్రమోషన్స్ మణుగూరు ఏరియాలోని అన్ని గనులు, డిపార్టుమెంట్లలో 300మంది కార్మికులకు జారీ చేయడం జరిగిందన్నారు. ఏరియా ఎస్వోటూ జీఎం నారాయణ, వెల్ఫేర్ ఆఫీసర్ శ్రీనివాసరావు, ఎతారాం, కార్మిక నాయకులు పాల్గొన్నారు.



ప్రకృతి బంధీ..

నేడు ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం



గోదావరి, పరిసర ప్రాంతాల్లో ప్రకృతికి సజీవ సాక్ష్యాలు







మణగూరు:

క్షణం బంగురం.. గడిచికాలం మళ్లీ రాదు. కానీ దాన్ని ఒడిసి పట్టాలంటే.. ఒకే ఒక సాధనం కెమెరా. మరపురాని జ్ఞాపకాలను మదిలో దాచుకోవాలంటే ఫొటో తీయాల్సిందే. నేడు ప్రపంచ ఫొటో గ్రఫీ దినోత్సవం సందర్భంగా మణుగూరు పట్టణంలోని సిరివెన్నెల ఫొటో స్టూడియో వారు తమ నైపుణ్యంతో ప్రకృతి బంధించారు. ఆ ఫొటోలను రాష్ట్ర, జాతీయ స్థాయి ఫొటోగ్రఫీ పోటీలకు పంపడం జరిగింది. అందులో కొన్ని 'సాక్షి' పాఠకుల కోసం..

తొలి ఫొటో గ్రాఫర్ పూర్ణచందర్‌రావు

మణుగూరురూరల్: పట్టణంలో తొలిసారి ఫొటో స్టూడియోను ఏర్పాటు చేసిన గాజుల పూర్ణచందర్‌రావు 35సంవత్సరాలుగా ఫొటోగ్రఫీనే నమ్ముకొని జీవిస్తున్నారు. పలు సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. ప్రకృతి ప్రేమికుడు అయిన ఈయన పలు చిత్రాలు తన కెమెరాకు మాత్రమే దాసోహం అనిపించాడు.

ఘనంగా సర్వాయి పాపన్న జయంతి

కరకగూడెం: మండలంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జన్మదిన వేడుకలను శుక్రవారం ముంజల వసంతకుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఏజెన్సీ గౌడ్‌లను 2014ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం రాజ్యాంగంలోని 342/1ఆర్టికల్ ప్రకారం ఎస్టీలుగా గుర్తించాలన్నారు. కార్యక్రమంలో రావుల సోమయ్య, వీరగాని సమ్మయ్య, సారా సాంబయ్య, కమలాకర్, పోగు రాము పాల్గొన్నారు.

అశ్వాపురం: గౌడ సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో సర్ధార్ సర్వాయి పాపన్న 367వ జయంతి శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మొండికుంటలో గౌడ సంఘం నాయకులు పాపన్న చిత్రపటానికి నివాళులు అర్పించి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. కార్యక్రమంలో గౌడ సంఘం మండల అధ్యక్షుడు గంధసిరి ఉప్పలయ్య, ఉపాధ్యక్షుడు అండెం గంగరాజు, గోపగాని శ్రీను, చల్లమల్ల వెంకన్న, పాడిశెట్టి రాములు పాల్గొన్నారు.

తహసీల్దార్ బదిలీ యత్నాలు నిలిపివేయాలి

మణుగూరుటౌన్: మణుగూరు తహసీల్దార్‌ను ఉన్నత స్థాయి అధికారులు బదిలీ చేసే ప్రయత్నాలు విరమించుకోవాలని తుడుందెబ్బ జిల్లా కార్యదర్శి పిట్టల లక్ష్మినారాయణ, డివిజన్ అధ్యక్షులు అలెం కోటిలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్, ఐటీడీఏ ఇన్‌చార్జ్ పీజోలకు వినతిపత్రం సమర్పించారు.

కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలి

తహసీల్ ఎదుట బేడబుడగ జంగాల ధర్నా



తహసీల్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్న బేడబుడిగజంగాలు

మణుగూరురూరల్: సమితిసింగారం పంచాయతీ పరిధిలో నివాసం ఉంటున్న బేడ బుడిగజంగాల వారికి ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలని కోరుతూ శుక్రవారం మణుగూరు తహసీల్ ఎదుట కేవీపీఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం(కేవీపీఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి మేరుగు ముత్తయ్య మాట్లాడుతూ.. ప్రభుత్వం ఎస్సీ ఉపకులాల్లో క్రమసంఖ్య 19లో బేడబుడిగజంగాలను ఎస్సీలుగా చూపించినప్పటికీ రెవెన్యూ అధికారులు కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వడంలేదన్నారు. బుడగ జంగాల వాడలు అభివృద్ధికి ఆమడదూరంలో ఉన్నట్లు చెప్పారు.అనంతరం తహసీల్దార్ నాగప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కోడిశాల రాములు, నైనారపు నాగేశ్వరరావు, కాటిబోయిన నాగేశ్వరరావు, బండి రాజేష్, మిరియాల బంగారి కొండపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

'మిషన్'లో దిగబడిన బస్సు



దిగబడిన ఆర్టీసీ బస్సు

మణుగూరురూరల్: సమితిసింగారం పంచాయతీలోని ప్రధాన రహదారిలో శుక్రవారం ఆర్టీసీ బస్సు రోడ్డు పక్కన దిగబడింది. ఈరోడ్డు ఇప్పటికే ఇటీవల వర్షాలకు గుంతలమయంగా మారింది. దీనికి తోడు ఇటీవల మిషన్ భగీరథ పైపులైన్ కోసం రోడ్డు పక్కనే తీసిన గోతులు సాధారణంగా పూడ్చివేశారు. వర్షంతో మట్టి కూరుకుపోయి ఆగుంటల్లో నీరు నిలిచి ఉండటంతో వాహనదారులు గమనించక అందులోకి వెళ్లి ఇరుక్కుపోతున్నారు. అధికారులు స్పందించి పైపులైన్ కాల్వలను సక్రమంగా పూడ్చి ప్రమాదాలు జరుగకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

రోడ్డుకు మరమ్మతులు చేయాలి

మణుగూరు: పీవీ కాలనీ రోడ్డుకు సింగరేణి సంస్థ మరమ్మతులు చేపట్టాలని సిమితిసింగారం సర్పంచ్ బచ్చల భారతి ఆధ్వర్యంలో శుక్రవారం సింగరేణి మణుగూరు ఏరియా జీఎం సీహెచ్.నర్సింహారావుకు వినతిపత్రం అందజేశారు. జీఎం చాబర్‌లో ఆయనను కలుసుకొని స్థానికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను విన్నవించారు.

ఇంటర్వ్యూ

అంశం: ప్రజలకు ఆర్టీసీ సేవలు

బీఎల్.స్వామి,
ఆర్టీసీ డిపో మేనేజర్, మణుగూరురూరల్



ప్రశ్న: డిపోలో మొత్తం ఎన్ని బస్సులు ఉన్నాయి?

జవాబు:మణుగూరు డిపోలో మొత్తం 83 బస్సులు ఉన్నాయి.

ప్రశ్న: ఏ ఏబస్సులు ఎన్ని ఉన్నాయి. వాటిలో అద్దె బస్సులు ఎన్ని?

జవాబు:సూపర్ లగ్జరీ-7, డీలక్స్-18, సూపర్ ఎక్స్‌ప్రెస్-26, ఆర్డీనరీ(పల్లెవెలుగులు)-12 ఉన్నాయి. వీటిలో అద్దెబస్సులు 21, ఆర్టీసీ 62 ఉన్నాయి.

ప్రశ్న: మణుగూరు డిపో నుంచి పల్లెవెలుగులు అన్ని గ్రామాలకు వెళుతున్నాయా?

జవాబు:మణుగూరు డిపో నుంచి నియోజకవర్గంలో రోడ్డుమార్గం ఉన్న అన్ని గ్రామీణ ప్రాంతాలకు వెళుతున్నాయి. రోడ్డు మార్గంలేని గ్రామాలకు మాత్రం వెళ్లడం లేదు.

ప్రశ్న: పారిశ్రామిక ప్రాంతమైన మణుగూరు పట్టణంలో లోకల్ సర్వీస్‌లు ఎందుకు నడపడం లేదు ?

జవాబు:లోకల్ సర్వీస్‌లు గతంలో నడిపారు. అనుకున్న స్థాయిలో కలెక్షన్ రాలేదు. రద్దు చే శారు. ప్రస్తుతం ప్రైవేటు వాహనాలు పెరగడంతో ఆర్టీసీ బస్సుల కోసం వేచి ఉండేవారు తగ్గిపోయారు. అందుకే లోకల్ సర్వీస్‌లు నడిపే పరిస్థితి లేదు. **- మణుగూరురూరల్**





ఇల్లెందు ఏరియాలోని 24 కాలనీ ప్రధాన రహదారి వెంబడి ఓ చెట్టు ఎండిపోయింది. ఇది ఎప్పుడు కూలి పడుతుందో.. ఎవరికి ఏమవుతుందోనని వాహన చోదకులు, పాదచారులు భయపడుతున్నారు. దీనిని తొలగిస్తే అందరికీ మంచిది.

- శ్రీనివాస్, 24 కాలనీ, ఇల్లెందు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్: 9705348031

న్యూస్‌బాక్స్

మరుగుదొడ్ల నిర్మాణంలో భాగస్వాములు కావాలి



విద్యార్థులతో మాట్లాడుతున్న ఎంపీడీఓ కనకదుర్గ

ఇల్లెందురూరల్: తమ గ్రామాలను ఆరుబయట మల విసర్జనరహిత గ్రామాలుగా తీర్చిదిద్దటంలో భాగంగా మరుగుదొడ్ల నిర్మాణంలో విద్యార్థులు కూడా భాగస్వాములు కావాలని ఎంపీడీఓ కనకదుర్గ కోరారు. సుభాష్‌నగర్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఏర్పాటైన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఆరుబయట మల విసర్జనతో కలిగే నష్టాలను వివరించారు. పిల్లలు తమ ఇళ్లల్లో మరుగుదొడ్డి నిర్మించేలా తల్లిదండ్రులను చైతన్యపరచాలని కోరారు. ప్రధానోపాధ్యాయుడు కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్‌ఆర్‌సీపీ రాష్ట్ర అధ్యక్షుడి జన్మదిన వేడుక



కేక్ కట్ చేస్తున్న విద్యార్థినులు

ఇల్లెందురూరల్: వైఎస్‌ఆర్‌సీపీ రాష్ట్ర అధ్యక్షుడు గట్టూ శ్రీకాంత్ రెడ్డి జన్మదిన వేడుకను ఆ పార్టీ నాయకులు శుక్రవారం సాయంత్రం జగదంబా సెంటర్‌లోని పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. విద్యార్థినులతో కేక్ కట్ చేయించారు. స్వీట్లు పంచారు. జిల్లా నాయకులు నగారపు రాములు, రాంజీ, రమేష్ నాయక్, విద్యార్థినులు ఉదయ్‌శ్రీ, సంధ్య, రాగిణి, సంజూప్రియ తదితరులు పాల్గొన్నారు.

వర్షం.. వరద

ఇల్లెందుఅర్బన్: పట్టణంలో శుక్రవారం కురిసిన జడివానదతో ప్రధాన రహదారుల్లో వరద పారింది. పాత బస్టాండ్ సెంటర్, కొత్త బస్టాండ్ ఏరియా, బుగ్గ వాగు బ్రిడ్జి సెంటర్‌లో రోడ్లు నీట మునిగాయి. తెలవారుజాము నుంచి ఎడతెరిపి లేకుండా వర్షం పడడంతో ప్రజలు ఇళ్లల్లోనే ఉన్నారు. రోడ్లు నిర్మానుష్యంగా మారాయి.

టేకులపల్లి: మండలంలో శుక్రవారం భారీ వర్షం కురిసింది. ఉదయం నుంచి రాత్రి వరకు ఎడతెరిపి లేకుండా వర్షం పడడంతో రోడ్లన్నీ జలమయమయ్యాయి. విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. అంతర్గత రోడ్లు బురదమయంగా మారాయి. బీసీ బాలికల గురుకులం, ప్రభుత్వ జూనియర్ కాలేజీ, ప్రభుత్వ పాఠశాలల ఆవరణలో వరద నీరు నిలిచింది. పుణ్యపువాగు, మద్దిరాలవాగు, ముత్యాలంవాగు, ముర్రేడు వాగు, ఇనుపవాగు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. లచ్చగూడెం, మురుట్ల చెరువులు అలుగులు పడ్డాయి. తహసీల్దార్ కార్యాలయం సమీపంలో ఈ విద్యాసంవత్సరమే ప్రారంభించిన బీసీ బాలికల గురుకులానికి వరద కష్టాలు మొదలయ్యాయి. ఆవరణలో సరైన లెవలింగ్, కాల్వలు లేకపోవడంతో వర్షపు నీరంతా ఆవరణలో నిలిచిపోయింది. శుక్రవారం కురిసిన వర్షానికి ఆవరణలో వరద నీరు.. చిన్నపాటి చెరువును తలపించింది.



ఇల్లెందులో వర్షం





టేకులపల్లిలోని బీసీ బాలికల పాఠశాలలో..



కిష్టారంలో..



లచ్చగూడెంలోని ఓ ఇంటి ముందు..



పడమటి గుంపులో...



కుప్పస్వామి నగర్‌లో..



టేకులపల్లిలోని టవర్ వద్ద..



వెండితెర



తెలుగు

నేనే రాజు నేనే మంత్రి : శ్రీ సీతారామ 70 ఎం. ఎం. ఏ/సి (ఇల్లెందు 90596 02828), 11.00, 2.00, 6.00, 9.00.

లై : కళాంజలి 70ఎం.ఎం. ఏ/సి (ఇల్లెందు 98850 61620) 11.00, 2.00, 6.00, 9.00.

జయ జానిక నాయక: లలిత్ కళామందిర్ 70 ఎంఎం. (ఇల్లెందు) 11.00, 2.00, 6.00. 9.00.



ఆంధ్రప్రదేశ్‌వి కాదు.. తెలంగాణావే..!

ఇల్లెందుఅర్బన్: ఈ 105 అంబులెన్సులు ఏపీ నుంచి వచ్చినవి కావు.. మన తెలంగాణావే! కాకపోతే, వాటిపై 'ఆంధ్రప్రదేశ్' పేరును మార్చలేదంతే. పేరు మార్పించేంత తీరుబడి దొరకలేదేమో..!

Zone Guide

19, 20 తేదీల్లో ఇఫ్టూ రాష్ట్రస్థాయి శిక్షణ తరగతులు

ఇల్లెందుఅర్బన్: ఈ నెల 19, 20 తేదీల్లో ఇఫ్టూ రాష్ట్రస్థాయి శిక్షణ తరగతులు మంచిర్యాలలో జరుగుతాయని జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డి.ప్రసాద్, సీతారామయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణ తరగతులకు అధిక సంఖ్యలో కార్యకర్తలు, నాయకులు పాల్గొనాలని కోరారు.

22న టేకులపల్లి మండల సర్వసభ్య సమావేశం

టేకులపల్లి: ఈ నెల 22న టేకులపల్లి మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ఉంటుందని ఎంపీడీఓ గంటా వరప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం మధ్యాహ్నం 2.00 గంటలకు ప్రారంభమయ్యే ఈ సమావేశానికి మండలంలోని జెడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, అన్ని శాఖల అధికారులు సకాలంలో హాజరు కావాలని కోరారు. ఏప్రిల్ 24న జరిగిన సర్వసభ్య సమావేశంలో సమీక్షించి చర్చించిన అంశాలను ఆయా శాఖల అధికారులు తమ ప్రగతి నివేదికలో తప్పనిసరిగా పొందుపర్చాలని కోరారు. మండల స్థాయి అధికారులు మాత్రమే సమావేశానికి హాజరు కావాలని పేర్కొన్నారు. ఈ సమావేశానికి హాజరు కాని, ప్రగతి నివేదికలు ఇవ్వని అధికారులపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్టు ఎంపీడీఓ హెచ్చరించారు.

యువకుడి ఆత్మహత్య

ఇల్లెందురూరల్: పట్టణంలోని మున్సిపల్ వాటర్ ట్యాంక్‌కు ఓ యువకుడు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. పట్టణంలోని 14వ నెంబర్ బస్తీకి చెందిన మోచి అర్జున్(27), మున్సిపాల్టీలో వాటర్ ట్యాంకర్‌కు వాల్ ఆపరేటర్(కాంట్రాక్ట్)గా పనిచేస్తున్నాడు. శుక్రవారం రాత్రి పట్టణంలోని జగదాంబ సెంటర్‌లోగల మున్సిపల్ వాటర్ ట్యాంకర్‌కు తాడుతో ఉరి వేసుకున్నాడు. భోజనానికి వెళ్లి తిరిగొచ్చిన వాచ్‌మెన్, అక్కడి దృశ్యాన్ని చూసి అతడి కుటుంబీకులకు సమాచారమిచ్చాడు. అర్జున్ భార్య ఊర్మిళ గత ఆదివారం మధ్యప్రదేశ్‌లోని పుట్టింటికి వెళ్లింది. ఈ దంపతుల కుమారుడు నెల రోజుల కిందటనే చనిపోయాడు. ఆత్మహత్యకు కారణాలు తెలియలేదు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అరుదైన గుడ్లగూబ

ఇల్లెందు: అరుదైన గుడ్లగూబ అనారోగ్యం పాలైంది. జవసత్వాలు కోల్పోయింది. లేవలేక నేలకే పరిమితమైంది. దానిని ఓ బాటసారి చేరదీశాడు. అటవీశాఖ కలప డిపోలో అప్పగించాడు. ఇల్లెందు-ముకుందాపురం మధ్య అటవీ ప్రాంతంలో రోడ్డుకు సమీపంలో అరుదైన గుబ్లగూబ పడిపోయింది. దానిని గమనించిన న్యూడెమోక్రసీ ముకుందాపురం ఏరియా ఆర్గనైజర్ భాస్కర్ పరీక్షించారు. అది పైకి లేవలేక కింద పడిపోతోంది. అలాగే వదిలేస్తే కుక్కలు దాడి చేస్తాయేమోననుకుని, ఇల్లెందులోని అటవీశాఖ కలప డిపోలో అప్పగించాడు. అక్కడి సిబ్బంది గుడ్లగూబకు ఆహారం అందించారు. ప్రథమ చికిత్స చేస్తున్నారు.



ఎంఆర్ వ్యాక్సిన్ సకాలంలో పూర్తిచేయాలి



టేకులపల్లి: వ్యాక్సిన్ రికార్డులను పరిశీలిస్తున్న డాక్టర్ శ్రీకృష్ణ



కస్తూర్బా బాలికల పాఠశాలలో ఎంఆర్ టీకా వేస్తున్న దృశ్యం

టేకులపల్లి: ప్రమాదకరమైన తట్టు, రుబెల్లా వ్యాధుల నివారణ టీకా కార్యక్రమాన్ని సకాలంలో పూర్తిచేయాలని ఎంఆర్ వ్యాక్సిన్ రాష్ట్ర పరిశీలకుడు డాక్టర్ శ్రీకృష్ణ కోరారు. సులానగర్ పీహెచ్‌సీని శుక్రవారం సందర్శించారు. మండలంలో రెండు రోజులపాటు వేసిన టీకా రికార్డులన పరిశీలించారు. మండలంలో టీకా కార్యక్రమం సంపూర్ణంగా పూర్తయ్యేంత వరకు వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ చిన్ని కృష్ణ, వైద్యాధికారి డాక్టర్ శ్రీను, సీహెచ్ఓ ఆశాలత, హెచ్ఈఓ హరికృష్ణ, హెచ్‌వీ రమణ, రమేష్, హెచ్ఎస్ రాజు, ఎల్‌టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.
మండలంలోని 12 గ్రామ పంచాయతీల్లో టీకా కార్యక్రమం ముమ్మరంగా సాగుతోంది. మండలంలోని మొత్తం12600 మంది చిన్నారులకుగాను గురువారం 2594 మందికి, శుక్రవారం దాదాపుగా 3000 మందికి టీకా వేశారు. వైద్యాధికారి డాక్టర్ శ్రీను, సీహెచ్‌వో ఆశాలత, ఏఎన్ఎంలు పరంగిణి, నాగలక్ష్మి, లక్ష్మీబాయి పాల్గొన్నారు.

ఇల్లెందురూరల్: సుదిమళ్ల గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల, సుభాష్‌నగర్ జిల్లా ఉన్నత పాఠశాల, బొజ్జాయిగూడెం గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు వ్యాక్సిన్‌ను శుక్రవారం రొంపేడు పీహెచ్‌సీ వైద్య సిబ్బంది వేశారు. దీనిని జిల్లా ప్రోగ్రామింగ్ ఆఫీసర్ డాక్టర్ చిన్ని కృష్ణ ప్రారంభించారు. పీహెచ్‌సీ డాక్టర్ సంధ్య, హెచ్ఎంలు పద్మిని, కృష్ణారావు, వైద్య సిబ్బంది అరుణ, భద్రు, దయామణి. ఎన్ఎమ్‌లు వెంకటరమణ, వెంకటమ్మ పాల్గొన్నారు.



ఇల్లెందు గురుకుల పాఠశాలలో టీకా వేస్తున్న డాక్టర్ చిన్నికృష్ణ

మలేరియా నివారణకు అంకితభావంతో పనిచేయాలి

టేకులపల్లి:

ఏజెన్సీ గ్రామాల్లో మలేరియా నివారణకు వైద్యులు, సిబ్బంది సమన్వయం, అంకితభావంతో పనిచేయాలని జిల్లా అసిస్టెంట్ మలేరియా అధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు కోరారు. శుక్రవారం మండలంలోని సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన సందర్శించారు. మండలంలో మలేరియా కేసుల వివరాలు తెలుసుకున్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని మలేరియా ప్రభావిత ప్రాంతాల్లో పనిచేస్తున్న 106 మంది ఆశా కార్యకర్తలకు మలేరియా కిట్లను అందజేశారు. ఈ కిట్ల ద్వారా త్వరగా మలేరియా నిర్ధారణ చేసి చికిత్స చేసేందుకు అవకాశం ఉంటుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఎన్‌బీబీడీసీపీ కన్సల్టెంట్ తిరుపతి, ఎల్‌టీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



రికార్డులను పరిశీలిస్తున్న డాక్టర్ వెంకటేశ్వర్లు

ఇంటర్వ్యూ

డాక్టర్ ఉపేందర్ రావు

అంశం: గొర్రెలు-వ్యాధులు

పశు వైద్యాధికారి, చల్లసముద్రం



ప్రశ్న: సాధారణంగా ఈ సీజన్‌లో గొర్రెల మృతి కారణాలేమిటి..?

జవాబు: ప్రస్తుతం వైరల్ (పారుడు రోగం) జబ్బులు వచ్చేందుకు ఆస్కారముంది.

ప్రశ్న: మండలంలో పంపిణీ చేసిన యూనిట్లు ఎన్ని?

జవాబు: 123 యూనిట్లు(2500 గొర్రెలు) చేశాం.

ప్రశ్న: వైద్యం అందుబాటులో లేదని లబ్ధిదారులు అంటున్నారు...?!

జవాబు: గొర్రెల యూనిట్లు ఎంపిక కోసం నేను ఆంధ్రాకు వెళ్లాను. అందుకే సకాలంలో వైద్యం అందలేదు.

ప్రశ్న: గొర్రెల మృతికి కారణాలు...!

జవాబు: మున్సిపాలిటీ పరిధిలో గొర్రెలకు మేత దొరకట్లేదు. బొగ్గు పడిన గడ్డి తినడంతో రోగాలొస్తున్నాయి.

ప్రశ్న: రోగ నివారణ మందులు ఉన్నాయా?

జవాబు: యూనిట్లు మంజూరుతో గొర్రెలు, మేకల సంఖ్య పెరిగింది. దీంతో మందుల కొరత ఏర్పడింది. మందులకు అదనపు బడ్జెట్ అవసరమవుతోంది.

ప్రశ్న: టీకాల సమయం ఎప్పుడెప్పుడు వస్తుంది?

జవాబు: కొత్త, పాత నీరు వచ్చే తరుణమిది. ఈ నీరు, గ్రాసం ద్వారా గాలి కుంటు, ఊపిరితిత్తులు, పారుడు తదితర రోగాలు వస్తాయి. దీని నివారణకుగాను మండలవ్యాప్తంగాగల 28వేల జీవాలకు టీకాలు వేశాం.

ప్రశ్న: నట్టల నివారణకు ఏయే చర్యలు తీసుకోవాలి?

జవాబు: ప్రతి మూడు నెలలకోసారి నట్టల నివారణ మందు తాగించాలి. నట్టల మందు తాగించిన తర్వాత లివర్ టానిక్ తాగించాలి. నట్టల నివారణ, లివర్ టానిక్ తాగించకపోతే తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదముంది.

- ఇల్లెందు